తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 12 వెల: 6.50




మంగళవారం కడప మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు

# ఎపిలో చోటులేదు

>> రాష్ట్రంలో నేరస్తులకు చోటు ఉండదని, అవినీతిపై పోరాడిన పార్టీ తమదేనన్నారు. తమ పోరాట ఫలితంగానే ఓబులాపురం మైనింగ్‌లో అవినీతికి పాల్పడిన వారికి జైలుశిక్ష పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, శిక్ష ఆలస్యం కావచ్చు కాని అక్రమార్కులు తప్పించుకోలేరని సిఎం స్పష్టం చేశారు. తమ పార్టీ బిసిలకు ఎప్పటినుంచో వెన్నుదన్నుగా ఉందని వారు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి తాము తీసుకొచ్చామన్నారు. అందువల్లనే అనేక పార్టీలు బిసిలను గుర్తించడం ప్రారంభించాయని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే అనేక కీలక నిర్ణయాలలో తెలుగుదేశం పాత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆలోచించే విధానాలు దేశం రేపు ఆలోచిస్తుందనేది అనేక మార్లు రుజువైందని చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగించామని, అందువల్లనే పెట్టుబడులు భారీగా వస్తాయని సిఎం చెప్పారు.

కార్యకర్తల పోరాటం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కేశారని, అంతేకాక అక్రమ కేసులు పెట్టి హింసించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుజాతి అభివృద్ధి కోసమే టిడిపి పనిచేస్తుందని, కార్యకర్తల కష్టానికి గౌరవం గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామని బాబు భరోసా ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ చేంజర్‌గా సిఎం అభివర్ణించారు. వచ్చే ఆగస్టు 15నుండి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఉండాలని దీనికి మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని సాధించే వరకు రాష్ట్రాన్ని తెలుగు జాతిని నెంబర్ 1గా చేస్తామని అన్నారు. సంక్షోభం తెలుగుదేశానికి కొత్తకాదని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఎన్నికల్లో కడపలో 10కి 7 సీట్లు గెలిచామని వచ్చే ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేయాలని నేతలను దిశానిర్దేశం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కార్యకర్తలు అధికారులు న్యాయం చేయక పోతే వారికి శాఖాపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్దనోట్ల అవసరంలేదని వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సిఎం చంద్రబాబుపేర్కొన్నారు. మంత్రులు లోకేష్, హోంమంత్రి అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్థసారధి, సబిత, బిసి జనార్ధన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి తదితరులతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన



తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పౌరవిమానయాన శాఖ**

మహానాడు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహానాడులో తొలిసారి డిజిటల్ ఫార్మేట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబాలకు సంబంధించిన విషయాలను తెలియజేసే విధంగా పొటోలను ప్రదర్శించారు. అదేవిధంగా యువగళం పాదయాత్ర విషయాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర విశేషాలు పుస్తకాలతోపాటు ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనలను పుస్తకాలను కూడా ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి అభినందించారు.

**కార్యకర్తలక అండగా ఉంటాం : మంత్రి అచ్చెనాయుడు**

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికలో మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేస్తోందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకే తెలుగు దండు కదం తొక్కిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ తమ పార్టీ భవిష్యత్తు అని ఆకాంక్షించారు.

**అలుపెరగని శ్రామికుడు సిఎం చంద్రబాబు : పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

ముఖ్యమంత్రి అలుపెరగని శ్రామికుడని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. మహానాడులో మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలబడి ధైర్యంగా పోరాడారని కితాబునిచ్చారు. కార్యకర్తలు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యుగవళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

**కడప గడపలో పసుపు తోరణం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

గత 43 ఏళ్లుగా కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి పార్టీకి అండగా ఉన్నారని, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అభిప్రాయపడ్డారు. కడప మహానాడులో ఆయన మాట్లాడుతూ 2022 ఒంగోలులో జరిగిన మహానాడు కార్యకర్తలకు ధైర్యం ఇచ్చిందని గుర్తు చేశారు. 2023 రాజమండ్రిలో జరిగిన మహానాడు యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తల నినాదాలతో మారుమోగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు కష్టపడి ప్రజలతో మమేకమై దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైకరేట్‌తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. కడప నగరం అంతా పసుపు తోరణంగా మారిందని తెలిపారు.

# తీరు మారాలి

>> జనం ఎలా ఉంటుందన్నారు.

**ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?**

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై**

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం తదితర అంశాలు ఈ కార్యక్రమంలో చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలోకూడా విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్లు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులనుకావచ్చు... బెదిరింపు ధోరణిలోదారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఎపి ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



# రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీ రామారావు అవార్డు లభించింది. మొగల్ రాజపురంలోని ..సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఈనెల 31 సాయంత్రం అవార్డు బహుకరించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి, బోడి ఆంజనేయ రాజు ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తిచేసిన, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి ఉత్సవంలో భాగంగా ఈఅవార్డు బహుకరణ జరుగుతుంది. తెలుగుచలన చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా దక్షిణ భారతంలో రాజేంద్రప్రసాద్ ప్రసిద్దుడు. 1977లో బాపు-రమణ స్నేహం చిత్రంతో చలన చిత్రంతో గుర్తింపు పొందారు. ఎన్టీఆర్‌కు అత్యంత ఆత్మీయంగా ఉన్న రాజేంద్రప్రసాద్ ఈ ఏడాది ఎన్టీఆర్‌ఎక్స్ రే స్మారకపురస్కారం లభించింది.

# కాలు దువ్వితే బుద్ధిచెబుతాం

>> ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఒప్పందం కుదర్చుకున్నట్లు ఆరోపించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్థానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను 1947లోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ తమ ఆర్మీతో వెనక్కి తీసుకోవాలని భావించారన్నారు. 2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. మన శరీరం ధారుఢ్యంగా ఉన్నా ఒక చిన్న ముల్లు గుచ్చుకున్నా దాని వల్ల నొప్పి ఉంటుందని, మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేస్తామని ప్రధాని మరోసారి స్పష్టంచేసారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

>> అందుకున్నవారిలో సినీనటిశోభన పద్మభూషణ్ పురస్కారం అందుకోగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిక పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కెఎల్ కృష్ణలు పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంతనాగ్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్, కిశన్‌రెడ్డి, ధర్మేంద్రప్రధాన్, ప్రహ్లాద్‌జోషి పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిల బదలీ

>> హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వి. కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

# నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

>> మాట అనలేదు. నా తల్లి ఎంత ఆవేదన చెందారో కళ్లారా చూశానని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు. సమాజంలో ఆడవాళ్లను చులకనగా మాట్లాడారు. అవమానించిన వారి పరిస్థితి ఎమైంది. అర్థమైందా రాజా అంటూ లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాదు, ప్రతిపక్షం కొత్తకాదు. తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ అన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తాం. 2029లో ప్రజలే తీర్పిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ తరఫున ఆరు శాసనాలను విడుదల చేశారు. వీటిపై చర్చించి మహానాడు చివరి రోజు ఆమోదించబోతుందన్నారు. వీటిలో కొన్ని కీలక అంశాలున్నాయన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరు శాసనాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, రెండవది యువగళం, మూడోది స్త్రీశక్తి, నాలుగవది పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, ఐదవది అన్నదాతకు అండగా, ఆరవది కార్యకర్తలే అధినేత, ఈ ఆరు శాసనాలపై ఇవాళ, రేపు చర్చిస్తారని అనంతరం వీటిని ఆమోదిస్తూ చివర్లో తీర్మానిస్తారని తెలిపారు. జాతి కోసం పుట్టిన ఏకైకపార్టీ తెలుగుదేశం మంత్రి లోకేష్ అన్నారు. తమకు అధికారం కొత్తకాదని, ప్రతిపక్షం కొత్తకాదని కార్యకర్తలకు తెలిపారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా మారాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మెగా డిఎస్సీ ద్వారా 16347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలిపారు. రాజకీయ నేతలు భాష మార్చుకోవాలని లోకేష్ నేతలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పాడుపడుతుందన్నారు. 2029లో జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో, ఎవరిని ఓడించాలో వారే నిర్ణయిస్తారన్నారు. రెడ్‌బుక్ పేరు చెబితే చాలా మంది హడల్ పోతున్నా న్నారు. కొందరు అడవుల్లోకి వెళితే కొందరు బాత్‌రూంలో, మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. విఆర్‌ఎస్‌ఎ కంపెనీకి ఎకరం 99 పైసలకు ఇచ్చామని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ తీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను తరిమేస్తే టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చేదానికి తీవ్ర కృషి చేస్తుందన్నారు.

కడపలో స్టీల్ ఫ్యాక్టరీకి జిందాల్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లో స్టీల్ పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేసన్ విడుదల చేశామన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందని, అనంతరం రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం బలం గొప్పదని లోకేష్ అన్నారు. పసుపుజెండా దించకుండా పోరాడే కార్యకర్తలే నాకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రి పదవికి అంత తొందర లేదని, చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ అని ఆయన ఇంకా యువనాయకులే అన్నారు. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరని, సేవ చేసేందుకు పదవులకు సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాము కాబట్టి అంతా బాగుందనడం సరికాదు, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళితేనే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ రా. 1.57
మృగశిర రా. 12.32
వర్జ్యం ఉ. 8.18-9.46
దు.ఉ. 11.39-12.31
శుభసమయం : ఉ.5.10-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం** : పాతమిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు.

**వృషభం** : నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావన వుంటుంది. వస్తుసేకరణ.

**మిథునం**: ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం**:ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**సింహం**: భూవివాదాలలో తొందర పాటు వద్దు. ధనవ్యయం. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య** :మిత్రులే శత్రువులుగా మారి సమస్యలు సృష్టిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వ్యయ ప్రయాసలు.

**తుల** : శ్రమ పెరుగుతుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం పెరుగుతుంది.

**వృశ్చికం**: మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వస్తు సేకరణ.

**ధనుస్సు**: కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం**: అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం**: ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవ దర్శనాలు. సోదరుల కలయిక.

**మీనం** : పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

>> ఇవ్వకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని స్పష్టంచేసింది. సాక్ష్యం ఇచ్చేందుకు ప్రత్యేక కోర్టు మరోసారి అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడింది. దళితుల హత్య కేసుతోపాటు మరో కేసునూ కలిపి విచారించాలన్న హైకోర్టు ఆదేశాలకు ప్రత్యేక కోర్టు న్యాయాధికారి కట్టుబడి వ్యవహరించలేదని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో లక్ష్మీపేటలోని ప్రత్యేక కోర్టులో విచారణను జూన్ 16 వరకు నిలుపుదల చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. భూమి సాగు విషయమై 2012 జూన్ 12న తలెత్తిన ఘర్షణలో ఓ సామాజిక వర్గానికి చెందిన వారు చేసిన దాడిలో శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేటకు చెందిన ఐదుగురు దళితులు మృతిచెందగా మరికొందరు క్షతగాత్రులయ్యారు. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అక్కడ సాక్షుల విచారణ జరుగుతోంది. ఈ దశలో దళిత బాధితుల సీహెచ్ గంగయ్య మరో ఐదుగురు హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ సాక్ష్యాలను మూసివేస్తూ మే 19న ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి. సాక్ష్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

## కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ

### మరో 4 టిఎంసి నీటిని కేటాయించాలని విజ్ఞప్తి

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి మరో 4 టీఎంసీల నీటిని కేటాయించాలని కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి మళ్లీ లేఖ రాశారు. సాగర్ కుడి కాలువకు 10 టీఎంసీలు కావాలని కోరగా 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్ల సరిపోవని మరో 4 టీఎంసీలు మాత్రమే బోర్డు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆ నీళ్ల సరిపోవని మరో 4 టీఎంసీలు కావాలని ఇప్పటికే లేఖరాశారు. శ్రీశైలం జలాశయంలో ప్రవాహాలు పెరుగుతున్నందున తాజా లెక్కల ప్రకారం బోర్డు కేటాయింపులు పోనూ రెండు ఉమ్మడి జలాశయాల్లో 9.846 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయని వాటి నుంచి ఏపీ అవసరాలు తీర్చాలని లేఖలో ఆయన కోరారు. సాగర్ కుడి కాలువలో చివరి వరకు నీళ్ల వెళ్లాలంటే ఎలాంటిఆటంకం లేకుండా పంపవలసి ఉంటుందని, అందువల్ల మరో4 టీఎంసీలు అవసరమ వుతాయని వివరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయకట్టు రైతాంగం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ హక్కుకు అనుగుణంగా నీటినివ్వాలని కోరారు.

## పరీక్షలను ఎదుర్కొన్న ప్రతిసారి టిడిపి విజేతగానే నిలిచింది -సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం మహాపండుగ మహానాడు సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పార్టీ అధినేత"ఎక్స్" వేదికగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతమన్నారు.. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగు దేశం పవిత్ర కర్తవ్యం. ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం. తెలుగుదేశం పరీక్షల్ని ఎదర్కొన్న ప్రతిసారి విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూపం సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న తొలి మహానాడును కడపలో నిర్వహిస్తున్నాం. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకితమవుతూ యువగళంకు ప్రాధాన్యతనివ్వాలని అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. స్త్రీ శక్తికి పెద్దపీట వేయాలని పేదలో సేవలో నిరంతరం శ్రమించాలని తెలుగు జాతి విశ్వఖ్యాతి లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. కార్యకర్తే అధినేతగా మారాలనే నూతన మార్గదర్శకాలతో ఇనుమడించిన ఉత్సాహంతో మనం ముందుకు సాగాలి. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది . కార్యకర్తలే పార్టీకి బలం, బలగం, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలు నాకు నిత్య స్ఫూర్తి. నేటినుంచి ప్రారంభం అవుతున్న పసుపు పండగ మహానాడుకు అందరికీ ఘన స్వాగతం పలుకుతున్నానంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# వైఎస్ జగన్ నేటి పొదిలి పర్యటన వాయిదా!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీసీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటన వాయిదా పడింది. బుదవారం పొదిలిలో జగన్ పర్యటించాల్సి ఉండగా వాయిదా పడిందని వైకాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో పొదిలి పర్యటన వాయిదా పడినట్లు పేర్కొంది. వాతావరణం అనుకూలించిన తర్వాత వైఎస్ జగన్ ప్రకాశం జిల్లా పర్యటన తేదీలను వైసీపీ ఖరారు చేయనుంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం పోరుబాట కార్యక్రమాన్ని వైసీపీ తలపెట్టింది.

కూటమి పాలనలో మద్దతు ధర లేక రైతాంగం కష్టాలు పడుతోంది. ఈ నేపథ్యంలో పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వెళ్లిస్వయంగా సమస్యలు తెలుసుకోవాలని వైఎస్ జగన్ భావిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న పొగాకు రైతులను పరామర్శించేందుకు సిద్ధమయ్యారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వంపై జగన్‌ఒత్తిడి నేనున్నారు. జగన్ పర్యటనకు భారీగా రైతులు, వైసీపీ శ్రేణులు తరలి వచ్చే అవకాశం ఉంది. పొదిలి పర్యటన కోసం ఇవాళ బెంగుళూరు నుంచి తాడేపల్లికి వచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే భారీ వర్షాల నేపథ్యంలో పర్యటన వాయిదా పడింది.

## జూన్ 2న కవిత కొత్తపార్టీ?: ఎంపి రఘునందనరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆయన కుమార్తె కవితల మధ్య మధ్యవర్తులెందుకు? అని ఎంపి రఘునందన్‌రావు ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ పెట్టబోతుందని జోస్యంచెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తుందన్నారు.

# రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

>> నాలు ప్రవేశించాయి. సోమవారం అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు,కర్ణాటకలో బెంగుళూరు, మహారాష్ట్రలో ముంబై వరకూ,తమిళనాడులో మిగిలిన భాగం,తెలంగాణాలో కొద్ది ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు,ఈశాన్య భారంతో త్రిపుర,నాగాలాండ్,అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో అరేబియా సముద్రం,కర్ణాటకలో మిగిలిన ప్రాంతం, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలు,పశ్చిమ బెంగాల్ వరకూ రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా మే చివరి వారంలో రోహిణి కార్తె ప్రారంభమై జూన్ తొలివారం వరకూ కొనసాగుతోంది.ఆ సమయంలో గాడ్పుల ప్రభావం,వర్షాలు లేకపోవడంతో పంటలపై ప్రభావం చూపిన సందర్భాలున్నాయి. రుతుపవనాలు ఆలస్యమైతే మెట్ట పంటల సాగు,వరి నాడుమడులు పోసుకోవడంలో జాప్యం,మరోవైపు వడగాల్పుల తీవ్రత కొనసాగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు. ఈ ఏడాది అందుకు భిన్నంగా మేలో రాష్ట్రంలో రోజు ఎక్కడో ఒక చోట వర్షం కురుస్తుండటం, చివరి వారం రుతుపవనాలు రావడంతో ఖరీఫ్ పంటలు వేగంగా సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని వాతావరణ నిపుణులు వ్యాఖ్యానించారు. ఇక ఐఎండి సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర, కర్ణాటక పరిసరాల్లో భూ ఉపరి తలంపై ఉన్న అల్పపీడనంగా బలహీనపడి మరట్వాడా పరిసరాల్లో కొనసాగుతోంది. ఇది మరింత బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా మారి తెలంగాణ,కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ బంగాళాఖాతంలో ప్రవేశించనుంది. దీని ప్రభావంతో మంగళ లేదా బుధవారం పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. అది ఒడిశా తీరానికి ఆనుకొని ఉత్తర వాయువ్యంగా తర్వాత ఉత్తరంగా పయనిస్తుందని, ఈ ప్రభావంతో రుతుపవనాలు ఉత్తర కోస్తా,ఒడిశా మీదుగా తూర్పు భారతం వరకూ విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇంకా తూర్పు మధ్య అరేబియా సముద్రం నుంచి కొంకణ్,మరట్వాడా,తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకూ ఉపరితలద్రోణి విస్తరించింది. రుతుపవనాలు,ద్రోణి ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో ఎక్కువ చోట్ల వర్షాలు కురిసాయి. రానున్న మూడు రోజుల్లో కోస్తా,రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ,విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిందని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 12 వెల: 6.50

రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు 2లో
కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ



# నేరస్తులకు ఎపిలో చోటులేదు

మంగళవారం కడపలో జరిగిన టిడిపి మహానాడుకు అసంఖ్యాకంగా హాజరైన అభిమానులు



## నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

### కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి 'జిందాల్' ముందుకొచ్చింది : మంత్రి లోకేష్

**కడప మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నగరం వేదికగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల జరుగు మహానాడు ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం టిడిపి జాతీయ అధ్యక్షుని హోదాలో చంద్రబాబు ఆరంభ ఉపన్యాసం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ కీలక ప్రసంగం చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీసాక్షిగా తల్లులను అవమానించారు. మేము జగన్ కుటుంబాన్ని ఒక్క >>2

**కడప మే 27, ప్రభాతవార్త బ్యూరో:** గత ఏడాది అధికారం చేపట్టాక తెలుగుదేశం పార్టీ మొదటగా కడపలో తలపెట్టిన మహానాడు గురువారం కడప గడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ అతిరథ మహారథులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర నేతలు హాజరు కాగా మొదటి రోజు సభ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందన్న వారి పనిఅయిపోయిందే తప్ప తమపార్టీ జెండా రెపరెపలాడుతూనే ఉందన్నారు. గత ఎన్నికల్లో బిజెపి, జనసేన పార్టీలతో కలిసి ఘన విజయాన్ని అందుకున్నామని చెప్పారు. అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. హంద్రీనావా ఈ ఏడాదిలో పూర్తి చేయడంతోపాటు పోలవరం బనకచర్ల ప్రాజెక్టును పూర్తి చేసి సీమకు సాగునీరు అందించి ఇక్కడి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ప్రతి ఏడాది మూడు విడతల్లో రైతులకు అన్నదాత సుఖీభవ కింద జమ చేస్తామని తెలిపారు. >>2

## అవినీతిపై పోరాడిన పార్టీ టిడిపి

### పెద్దనోట్లను రద్దు చేయడం అవసరం
### పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించాం
### సీమను హార్టీకల్చర్ హబ్‌గా చేస్తాం
### కడప మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు




## అధికార వేడుకగా ఎన్టీఆర్ జయంతి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా ఎన్టీఆర్ జయంతిని ప్రకటించింది. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ 1983లో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. 1982 టిడిపి పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చారు. 1984, 1985 ఏదాడుల్లో ఆయన ఏపీ ముఖ్యమంత్రిగా చేసారు. 1994 నుంచి 1995 వరకు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పనిచేసారు. 400 చిత్రాల్లో ఆయన కథానాయకునిగా నటించారు. ఆయన పౌరాణిక చిత్రాలను హేతువాద ఆలోచన విధానంలో నిర్మించి ప్రసిద్దులయ్యారు. చరణదాసిచిత్రంలో తొలిసారి రామునిగానటించిన రామారావు లవకుశతో ఆయన రాముని పాత్రలో ఉన్న చిత్రాలను పూజించే స్థితికి ఎదిగారు. రామారావు జయంతి రాష్ట్రం ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది.



## రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

### కావలిదాకా విస్తరణ

### రెండు, మూడు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తొలుత అండమాన్‌కు వచ్చిన రుతుపవనాలు కేరళను తాకాయి. అనూహ్యంగా రాయలసీమ ప్రాంతంలోకి 16గంటల ముందుప్రవేశించాయి. వాతావరణ శాఖ అంచనాలకు భిన్నంగా 10 రోజుల ముందే తొలకరి పలకరించడంపైసర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రుతుపవనాలు సీమలో ఎక్కువ ప్రాంతాలు, దక్షిణ కోస్తాలో కావలి వరకూ విస్తరించాయి. సాధారణంగా జూన్ ఐదో తేదీ నాటికి రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉంది. అయితే ఈఏ డాది అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అనుకూల వాతావరణం నెలకొనడంతో పదిరోజుల ముందుగానే వచ్చాయి. గత ఏడాది జూన్ రెండో తేదీన రాయలసీమ, దక్షిణ కోస్తాలోకి రుతుపవ >>2



## ఎపికి ఒకరు తెలంగాణకు ముగ్గురు హైకోర్టు జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం సిఫారసు

**న్యూఢిల్లీ, మే27:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదలీకి సుప్రీంకోర్టు కొలీ జియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదలీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం మంగళవారం ప్రతిపాదించింది.

మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఎపి హైకోర్టుకు బదలీ చేసేం దుకు కొలీజియం ప్రతిపాదించింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదలీచేయాలని, తెలంగాణ >>2

## థియేటర్ల తీరు మారాలి

### ప్రేక్షకులకు మెరుగైన సేవలందించాలి
### టికెట్ ధరల పెంపు సంప్రదింపులు ఇక ఛాంబర్‌ద్వారానే
### రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలనే నా తపన
### 'బంద్' వెనుక జనసేన నేతలుంటే వారిపైనా చర్య
### - డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని స్పష్టంచేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరలపెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్, ఇతర అధికారులతో ఆయన సినిమా రంగానికి సంబంధించి వర్చువల్‌గాను. అందుబాటులతో ఉన్న అధికారులతో సమాలోచన చేసారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉపముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమాహాళ్ల నిర్వహణ విషయం కావచ్చు.. ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణనుపకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని... ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు. తానె వ్వరిని బెదిరించను, ఉన్నదున్నట్లుగా చెబుతానన్నారు. ఎపిలో చలనచిత్రపరిశ్రమ బాగుండాలని, ఇక్కడే షూటింగులు జరిగే పరిస్థితులుండాలన్నదే తమ ప్రభుత్వ తపన అన్నారు. తన మాటల్లో ఆవేదన తప్ప బెదిరింపులు, అదిరింపులు ఉండవన్నారు. అలాచేయడంవలన ప్రయో >>2

## మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత ఆళ్ల రామకృష్ణరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లపై సిఐడి పోలీసులు విచారణానంతరం కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం. ఈ దాడి కేసులో ఆళ్ల పేరును 127వ ముద్దాయిగా సిఐడి పోలీసులు చేర్చారు. ఆళ్లతో ఇదే కేసులో మరి కొందరిని అరెస్ట్‌కు సిఐడి రంగం సిద్దం చేసింది.. ఇప్పటికే వైఎస్సార్సీనుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కొందరు కార్పొరేటర్లు, నేతలు కార్యకర్తలను కూడా అరెస్టు చేసేందుకు సిద్ధం చెయ్యాలనీ రాష్ట్ర టిడిపి నేతలు సిఐడి అధికారులనుకోరినట్లు సమాచారం.

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేట గ్రామంలో దళితుల హత్య కేసులో విచారణపై హైకోర్టు జూన్ 16 వరకు స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. సాక్షులకు అవకాశం ఇవ్వకుండా లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టు హడావుడిగా విచారణను మూసివేయడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణిం చింది. సహేతుమైన సమయం >>2

## కాలు దువ్వితే బుద్ధిచెబుతాం

### పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ



### దాయాది కదలికలు అనుమానాస్పదంగానే ఉన్నాయి
### పదేళ్లలో 11 నుంచి 4వ స్థానానికి వచ్చాం

**గాంధీనగర్(గుజరాత్),మే 27:** ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు అని, ఇది యుద్ధ వ్యూహంగా మారిందని, పాకిస్థాన్ మనపై యుద్ధానికి దిగుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ మే 6వ తేదీ తర్వాత జరిగిన ఆపరేషన్‌లో మృతిచెందిన వారికి పాకిస్థాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టిందని, దీన్ని ప్రాక్సీ వార్‌గా గుర్తించలేమని అన్నారు. ఉగ్రవాదుల మృతదేహాలపై పాకిస్థాన్ జాతీయ జెండాలను పరిచిందని, వాళ్లకు పాక్ మిలిటరీ కూడా సెల్యూట్ చేసిందని ఆయన చెప్పారు. దీని ద్వారా ఉగ్రవాద చర్యలను పరోక్ష యుద్ధంగా పరిగణించరాదని, ఇది కావాలని చేస్తున్న యుద్ధ వ్యూహంగా భావించాల్సి వస్తుందని, ఒకవేళ వాళ్లు యుద్ధానికి దిగితే, అప్పుడు మన సమాధానం కూడా ఆస్థాయిలోనే ఉంటుందని ప్రధానిహెచ్చరించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో ప్రధాని మోదీ పాల్గొని మరోసారి పాకిస్తాన్‌వైఖరిపై ధ్వజమెత్తారు. దేశ విభజన సమయంలోనే ముజాహిదీన్‌లు ఏర్పడ్డారని, వాళ్లను అప్పుడే ఖతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు అని ప్రధాని పేర్కొన్నారు. కశ్మీర్‌లోకి ప్రవేశించిన ముజాహిదీన్‌లను 1947లోనే అంతం చేస్తే, ఇప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు. సింధూ నదీ జలాల విషయంలో కుదిరిన ఒప్పందంలో చాలా లోపాలు ఉన్నాయని, సరైన రీతిలో ఆ నదీ జలాల పంపకంపై చర్చలు జరగలేదన్నారు. కశ్మీర్‌లో >>2



కృష్ణమాదిగకు అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

### సినీనటులు అనంతనాగ్, శోభనలకు పద్మభూషణ్

**న్యూఢిల్లీ, మే 27:** పద్మపురస్కారాలు రెండో విడత ప్రధానోత్సవం రాష్ట్రపతిభవన్‌లోఘనంగా జరిగింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ప్రత్యేకకార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విభిన్న రంగాల్లో విశిష్టసేవలందించిన పలువురికి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందచేసారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలనుప్రకటించింది.

వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వరరెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి గతనెల 28వ తేదీ పురస్కారాలు ప్రధానంచేయగా తాజాగా మంగళవారం మరికొందరికి ప్రధానంచేసారు. రెండోవిడత పురస్కారాలు >>2

## గ్రూప్-1 అక్రమాల కేసు

## విచారణకు సహకరించని పిఎస్ఆర్ ఆంజనేయులు!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూపు - 1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎఆస్ ఆర్ ఆంజనేయులు రెండో రోజుల విచారణలో అన్నింటికి బదులివ్వకుండా ముక్తసరిగా వ్యవహరించారని పోలీసు వర్గాల సమాచారం..దాటవేత దోరణి ప్రదర్శించారని ఆయన ఏ ఒక్క ప్రశ్నకు నేరుగా సమాచారం తెలపలేదంటున్నారు. ఎక్కడ తప్పు జరగలేదని నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకు ప్రయత్నించారు.

పీఎస్ఆర్‌కు సోమవారం దాదాపు 25 ప్రశ్నలు సంధించగా పది ప్రశ్నలకు అసలు సమాధానమే ఇవ్వలేదు. ఏ2 మధుసూదన్‌ను సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టారు. మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామని అనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు. ఏ1, ఏ2 మద్యంసంబంధం పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరిని వేర్వేరు గదుల్లో ఉంచి ఇంటరాగేషన్ చేశారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. మధ్యాహ్నం 3 గంటలకు రెండు రోజులకస్టడీ ముగియడంతో ఇద్దరినీ వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయాధికారి ఆదేశాలమేరకు విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. నిందితులను కేసు దర్యాప్తి అధికారి, నందగామ ఏసీపీ తిలక్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ప్రశ్నించింది. మధ్యాలో విజయవాడ నగర పోలీసు కమీషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు కూడా వచ్చి నిందితుల ఇద్దరినీ వేర్వేరుగా దాదాపు 30 నిమిషాల పాటు ఇంటరాగేట్ చేశారు. సీపీ ప్రశ్నలకూ పీఎస్ఆర్ సూటిగా సమాధానాలివ్వలేదని తెలిసింది. హాయలాండ్‌లో ఏర్పాటుచేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్‌సైన్ సంస్థ తీసుకొచ్చింది. వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై మదును గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. వారిని తమ సంస్థలోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని విచారణలో ఆయన వెల్లడించారు. దాంతో పోలీసులు అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

వైఎస్ జగన్ పొదిలి పర్యటన వాయిదా! 2లో

వార్త

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# ప్రాణాలు తీస్తున్న 'నకిలీ'లు

జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని, పాలకులు ఇంతగా చెబుతున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగానే ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపుమేరలో కన్పించడం లేదు. నేటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్బై శాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ప్రధానంగా మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశ వ్యాప్తంగాసుమారు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యత లేని మందులు విచ్చల విడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్నిగుల్లచేస్తున్న ఈనకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడు తున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ముంబాయిలో ఇలాంటి నకిలీ మందులు వాడడంతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయి వరకు ఆరోగ్య, ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ జిస్టస్‌లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టం చేశారు. ఆ నివేదికలు చేసిన ప్రతిపాదనలను పట్టించుకోలేదనేచెప్పొచ్చు. నకిలీమందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థంకాక, వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందు చూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో ఇటీవల కాలంలో విస్తరిస్తున్న విషజ్వరాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మందికిపైగా ఈ వ్యాధిబారినపడుతున్నారని, అందులో నలభైవేల మందికి పైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది ఎక్కువగా విస్తరిస్తున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కూడా అన్ని రాష్ట్రాల్లోనూ విస్తరిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో డెంగూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు.ఫలితంగా అదిముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ముఖ్యంగా డెంగ్యూవ్యాధికి ఇప్పటికీ ఔషధం, టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇంకా ఈవ్యాధితోపాటుస్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు. దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీస వైద్యం కూడా అందుబాటులో ఉండడం లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణిఅవుతూ మందులుఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలోలేరు. మొన్న నల్గొండ జిల్లాలో జరిగిన వైద్య అధికారుల ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏమాత్రం అనుమతులు, అర్హతలు లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నట్లు బయటపడింది. కొన్నిప్రాంతాల్లో కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులుచేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. వర్షాకాలం వస్తుం దంటేనేవారి పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది. అందు బాటులో ఉన్న నాటు వైద్యం, పసర్లు, వేర్లతోనే వైద్యం చేసుకుంటున్నారు. గిరిజనప్రాంతాల్లో డాక్టర్లను,సిబ్బందిని నియమించినా అక్కడికి వారిని పంపడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలువస్తున్నాయి. వీటన్నింటిని మించి మందులు, సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదలచేసిన నివేదికప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా అర్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్న వారిలో 18.8శాతంమంది మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యూనాని, సిద్ధ, యోగా, విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్న వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు శాతం మాత్రమే. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితి ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమయాత్తం కావాలి.

ఏకాగ్రత యుద్ధంలో బలానికి రహస్యం. ఇదే మాట మనుషుల అన్ని వ్యవహారిక పోరాటాలకీ వర్తిస్తుంది.



ఎమర్సన్

ప్రపంచంలోని మేధావులందరికన్నా ఒక మంచి అంతరాత్మ గల వ్యక్తి గొప్పవాడు.



బల్వర్‌లిటన్

## ప్రజావాక్కు



### రైలు ప్రయాణం సులభతరం

**కొవ్వూరు** రాజమండ్రిల మధ్య గోదావరి నదిపై దాదాపు మూడు కిలోమీటర్లు పొడవు కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిని 1974లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌ఆలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసి ఈ నవంబరుకు యాభైఏళ్లు పూర్తి అయింది. దీనివల్లరైళ్ల రాకపోకలుక్రమబద్ధీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్ వారు దాదాపు 150 ఏళ్లక్రితం కొవ్వూరు గోదావరి స్టేషన్ల మధ్య నిర్మించిన హావలాక్ బ్రిడ్జిని మూసివేసిన తరువాత బాణం ఆకారంలో కట్టిన బ్రిడ్జ్‌వల్ల రైలు ప్రయాణం మాత్రమే చేయవలసి వచ్చేది. రైల్‌కమ్ రోడ్డుబ్రిడ్జివల్ల ప్రయాణాలు ఇంకా సులభతరం అయింది. ఇంతకు ముందు రావులపాలెంద్వారా రాజమండ్రి వైపువెళ్లవలసి వచ్చేది. ప్రతీ ఏటా వీటి నిర్వహణ తప్పక చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### తల్లిదండ్రులు ఆలోచించండి

**యూ ట్యూబ్‌లు** ఇంస్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచి కన్నా చెడు ఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇంస్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇంస్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. లేదా త్వరలో పోర్న్ మూవీస్ రావడంలో సందేహం లేదు. దిగజారిపోయేది పిల్లలే. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ధరలను తగ్గించాలి

**ఇవాళ** ప్రతి వస్తువుల ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు. ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడు ఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచడానికి ఏ మార్గాలు లేవా? పాలకులు మేధావులు ఆలోచించాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

**చాలా** ఏళ్ల కిందట ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలివద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టించింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశం వుంది. దీని వల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేట వెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కిందనుంచి నేరుగా వెళ్ళచ్చు. కానీ ఈ బళ్ళని తిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టిగూడ వెపు వెళ్లి మెట్రో స్టేషన్ తరువాత గీ టర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్‌ఎంతో అమూల్యమైన పెట్రోల్ వృధా. ట్రాఫిక్ పోలీసులు దీనిని గమనించి ఫ్లైఓవర్ కింద నుంచి బళ్ళను నేరుగా వెళ్లేందుకు అనుమతించాలి.

- నరసింహా, లాలాపేట

### పాత పద్ధతులే మేలు

**ప్రైవేట్,** కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాల టీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలా పరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్‌మార్క్ కనీసం నలభైశాతం కావాలి. చూసి రాతవిధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడులాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తోపాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వీరగంట భాస్కర్ రావు, హైదరాబాద్

### పింఛను పంపిణీలో మార్పు రావాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఏకారణం చేతనయినా ఒక నెల వితంతు పింఛను స్వయంగా తీసుకొనకపోతే మరుసటి నెలలో బాకీ పడిన దానికి తీసుకునే అర్హతను కోల్పోతారు. రెండు నెలలు ఏకారణం చేతనయినా తీసుకోనట్లయితే మూడవ నెలలో మొత్తం ఇస్తామని సిఎం చెప్పినట్టు గుర్తు. ఏ కారణం చేతనైనా ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చి ఆ నెల పింఛను తీసుకోలేని పరిస్థితులో ఉంటే మరుసటి నెల పింఛను మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పందించాలి.

- ఎన్.నాగరాజు, విజయవాడ

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఫీజుల పెంపుపై నియంత్రణేది?

**విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు.ఫీజుల నియంత్రణ,టీచర్ల నియామకం,డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రోవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యాహక్కు చట్టంలో ఉంది.కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.**

డాక్టర్ మోటె చిరంజీవి

ప్రైవేటు బడి ఫీజు భారమైంది. అక్షరాలు దిద్దించడానికే లక్షలు దాటింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వాత్రా ఇదే పరిస్థితి.ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే సైతం నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమన్యాలు ఇష్టారీతిగా యేటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లింద్రులకు తడిసి మోపెడవుతుంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 44శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలో గత మూడేళ్లలో ఫీజులు 50 నుంచి 80 శాతం పెరిగాయని చెప్పినట్లు సర్వే నివేదిక వెల్లడించింది.దేశ వ్యాప్తంగా ఉన్న 309జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను అవకాశంగా మలుచుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వివిధ పేర్లతో బురిడీ కొట్టిస్తున్నాయి. దీంతో అత్యాశకు పోయి లక్షలు కుమ్మరిస్తూ భారం భరిస్తున్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5 శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈఆర్థికభారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. ఒకప్పుడు గ్రామర్, కాన్సెప్ట్ స్కూళ్లు అంటేనే అదేదో బ్రహ్మ పదార్థంలా చూసేవారు. ఇప్పుడు కాన్సెప్ట్ పోయి టాలెంట్, టెక్నో, ఈటెక్నో, డీజీ, మోడల్ స్కూల్, ఐఐటీ, జేఈఈ, సివిల్స్ ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను ఊహాలోకంలోకి తీసుకెళ్లేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి.ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30 శాతం ఫీజులను యాజమాన్యాలు యథేచ్ఛగా పెంచుతూ వెళ్తున్నాయి.జీవో నెంబర్ 91 ప్రకారం దరఖాస్తు రుసుం రూ.100, అడ్మిషన్ ఫీజు రూ.500 మాత్రమే తీసుకోవాలి.పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టరాదు. సెక్షన్ 8(1) ప్రకారం విద్యాసంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలింపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జీవో 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి.అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క కార్పొరేట్ విద్యాసంస్థల్లో అగ్నిమాపక సామగ్రిని పెట్టడం లేదు.కనీసం నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా చెప్పకుండా పరిమితి లేకుండా ఫీజులను వాళ్లే నిర్ణయించేస్తున్నారు. చాలా పాఠశాలల్లో ఎత్తయిన గోడలు, ఏసీ తరగతి గదులు, ప్రత్యేకమైన టేబుళ్లు, కుర్చీలు,ఏసీ బస్సులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ మెటీరియల్ చూపి,భారీగా ఫీజులు



వసూలు చేస్తున్నారు.సాధారణంగా, టైర్ 1, టైర్ 2 నగరాల్లో,ప్రైవేట్ స్కూళ్ల ట్యూషన్ ఫీజులు ప్రతి నెలా రూ. 2,500 నుండి రూ. 8,000వరకు ఉంటాయి. కొన్ని స్కూళ్లు వార్షిక ఫీజులు కూడా విధిస్తాయి,ఇవి ఒక్కో స్కూల్‌కి ఒక్కో విధంగా ఉంటాయి.ఉదాహరణకు, ముస్సోరీలోని వుడ్‌స్టాక్ స్కూల్ భారతదేశంలో అత్యంత ఖరీదైన పాఠశాలలలో ఒకట.వార్షిక ఫీజులు రూ.18 లక్షలకు చేరుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూల్‌ఫీజులు తల్లిదండ్రులకు ఒక ప్రధాన అంశం. ఫీజులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్చడానికి వెనకడుగు వేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు,నగరాలు ఫీజులను నియంత్రించడానికి చట్టాలు,నిబంధనలు తీసుకువచ్చాయి. కానీ రాష్ట్రంలో విద్యా కమిషన్ వున్న స్కూల్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు.విద్యార్థుల నుండి తీసుకున్నటువంటి ఫీజులో పాఠశాల నిర్వహణ, విద్యుత్, అద్దె ఖర్చులు,15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి.15 శాతం ఫీజును స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్యనిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది.2008 జీవో నెం.90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు,ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. దీనికి కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలి. ఈ కమిటీ పాఠశాలలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితి చూసి ఎంత ఫీజులు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు.ఫీజుల నియంత్రణ,టీచర్ల నియామకం,డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రోవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యా హక్కు చట్టంలో ఉంది.కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు.ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.చట్టాన్ని ఉల్లంఘించే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా విద్యావ్యవస్థను నడిపే దిశగాచర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను,నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవే కాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడంలేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు,తల్లిదండ్రులు, విద్యావేత్తలు చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టినటువంటి బాధ్యత ఉంది. ఈ విధంగా చేసినట్లయితేనే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు. ●

# రైతు కాడివదిలితే దేశ భవిత ప్రశ్నార్థకం!

పులి రాజు

డెబ్బైఏడేళ్ల స్వతంత్ర భారతదేశంలో పండించిన పంటలకు ధరల పైన స్వతంత్రం రాని ఒకే ఒక వ్యక్తి రైతు. ఆదాయ భద్రత లేని ఏకైక రంగం వ్యవసాయ రంగం. వ్యవసాయదారుడు అంటేనే సమాజంలో ఒక చిన్న చూపు. ఆదాయం మాట పక్కన పెడితే కనీసం పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను చూసి నేటి యువతరం వ్యవసాయం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. వ్యవసాయంలో ఉన్న యువతరం వ్యవసాయాన్ని వదిలి వేరే మార్గాన్ని వెతుక్కుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన నాగలి, ఎడ్లు, కొడవలి లాంటివి ఇప్పటి తరానికి తెలవకుండా పోయిన సంగతి తెలిసిందే! భవిష్యత్తులో పై వాటిని, రైతులను మ్యూజియంలో చూసే పరిస్థితి వచ్చేటట్లు ఉంది. భారత వ్యవసాయం సంక్షోభంలో లేదు, కానీ రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడు. మన దేశంలో ప్రతి అర్ధగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రతిరోజు సుమారు 2 నుండి 3 వేల మంది రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. ఇంకా 40 శాతం మంది రైతులు వ్యవసాయం అంటే ఇష్టం లేకున్నా, నష్టాలను మూటగట్టుకుంటున్నా కూడా వ్యవసాయం ఎందుకు చేస్తున్నారంటే భార్య, పిల్లలను, తల్లిదండ్రులను, ఊరును, బంధువులను వదిలిపెట్టలేక వ్యవసాయం చేస్తున్నారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం భారతదేశంలో 1995 నుండి 2022 వరకు 3,97,540 మంది రైతులు, తెలంగాణలో 33,325 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారిక లెక్కలు వివరిస్తున్నాయి. దేశ జనాభాకు సరి పోయే ఆహారాన్ని ఉత్పత్తిచేస్తున్న వ్యవసాయ రంగంబాగానే ఉంది. కానీ ఆ ఉత్పత్తికి మూల కారణమైన వ్యవసాయ దారుడు మాత్రం అప్పుల ఊబిలోకి నెట్టబడి దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న దృశ్యాన్ని మనం



నిత్యం చూస్తూనే ఉన్నాం. భూమి అనేది ఆకలి తీర్చే కన్న తల్లి లాంటిది. ఆ భూమి భవిష్యత్ తరాలకు వారసత్వ సంపద! రైతు అంటే ప్రభుత్వాలు నిర్వచనం ప్రకారం పట్టా పాస్ బుక్ ఉంటే రైతు. ఒకప్పుడు భూమి అంటేపంటలు పండించే ఒక ప్రధాన సాధనం, ఒక బతుకు దెరువు, ఆ కుటుంబానికి వారసత్వ సంపద,ఒక భరోసా! ఆ గ్రామస్తుల ఆస్తి కానీ ఇప్పుడు భూమి అంటే పంటలు పండించే సాధనం కాదు. భూమి అంటే సామాజిక హోదాకు ప్రతిరూపం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న రైతు బీమా, రైతు బంధు/రైతు భరోసా, పన్నుల మినహాయింపు లాంటి పథకాలను ఉపయోగించుకోవడాకి ఐదుగుంటల నుండి వందల ఎకరాలలో కొనుగోలు చేస్తున్నారు. మాకు భూమి ఉంది అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నారు. సాధారణ ఉద్యోగి నుంచి మంత్రుల స్థాయి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వందల ఎకరాలు కొని ఫామ్ హౌస్ కట్టుకొని సెలవు రోజులలో ఎంజాయ్‌చేయడానికి ఉపయోగపడుతున్న పంట పొలాలు. ఇవాళ రైతుల చేతిలో భూమిలేదు. భూమి పట్టా ఉన్నవారు రైతులుకారు. తెలంగాణలో భూమి పట్టాదారుల సంఖ్య2018 -19 లో 50,23,861, 2024-25 లో 70,60,000. పట్టా దారులు పెరుగుతున్నారు కానీ రైతులకు తగ్గుతున్నారు. భూమి ఉండాలి కానీ ఆ కుటుంబం వ్యవసాయం చేయదు.వ్యవసాయం చేసే యువకులకు పిల్లను ఇవ్వడానికి ముందుకు రావడం లేదంటే అతిశయోక్తి కాదు. సిద్ధిపేట జిల్లా,వర్గల్ మండలం, తునికి ఖల్సా గ్రామంలో గ్రామస్తులకు 1133ఎకరాలుంటే ఇతరులకు 1203ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. నేటి యువతరం సెక్యూరిటీ గార్డ్ గానైనా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు కానీ వ్యవసాయం చేయడానికి ఇష్టపడడం లేదు.యువతరాన్ని వ్యవసాయం వైపు మళ్లించాలంటే కొన్నిసూచనలు. మనం వ్యవసాయదారులను గౌరవించాలి. వ్యవసాయం బతుకులపైన భరోసా కల్పించాలి.పెట్టిన పెట్టుబడులను తిరిగి రాబట్టుకునేటట్టు ఉండాలి.పండిన పంటలకు లాభసాటిధరలుండాలి. రుణసౌకర్యం కల్పించాలి. రైతు బీమాతో పాటు పంటల బీమాలు కచ్చితంగా అమలుచేయాలి. రైతుల పిల్లలకు రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి.అభివృద్ధి పేరు మీద రైతుల దగ్గర నుండి బలవంతంగా పంటపొలాలను తీసుకోరాదు. ●

# అంతర్జాతీయ గుర్తింపునకు బలూచిస్తాన్ నిరీక్షణ

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

బలూచిస్థాన్, కఠినమైన పర్వతాలు, విశాలమైన ఎడారులతో కూడిన ఈ భూమి, ఎప్పటికప్పుడు అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడిన ప్రాంతం. స్వంత సంస్కృతి, చరిత్రతో గుర్తింపు పొందిన బలూచి ప్రజలు, పాకిస్థాన్ చేతిలో దశాబ్దాలుగా వ్యవస్థాపిత అణచివేతను, క్రూరత్వాలను ఎదుర్కొంటున్నారు. స్వతంత్ర బలూచిస్థాన్ డిమాండ్ ఒక ఆకస్మిక తిరుగుబాటు కాదు. బ్రిటిష్ వలస పాలన తర్వాత పాకిస్థాన్ రాష్ట్రం చేతిలోని శతాబ్దాల పోరాటం ఫలితం. ఈ ఉద్యమాన్ని అర్థం చేసుకోవడానికి, బలూచిస్థాన్ భౌగోళిక స్థితి, చారిత్రక నేపథ్యం, సామాజిక ఆర్థిక పరిస్థితులు స్వాతంత్ర్య డిమాండ్‌కు కారణమైన దమనవిధానాలను తెలుసుకోవాలి. భౌగోళికంగా, బలూచిస్తాన్ పాకిస్థాన్‌లో అంతర్భాగం. భూభాగం పరంగా అతిపెద్ద విశాలమైన ప్రాంతం. కానీ, జనసాంద్రత చాలా తక్కువ. ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దులు అలాగే అరేబియన్ సముద్ర తీరం ఉండటం వల్ల ఇది భూరాజకీయంగా (జియో పొలిటిక్స్‌కి స్ట్రాటజిక్)ముఖ్యమైన ప్రాంతం. ఇక్కడి ఎడారుల క్రింద సహజవాయు వనరులు, బంగారం, రాగి వంటి ఖనిజాలు ఎన్నో ఉన్నాయి. ఈ వనరులు సంపదను తెచ్చి పెట్టాల్సినవి, కానీ అది శాపంగా మారింది. పాకిస్థాన్ ప్రభుత్వం, విదేశీ పెట్టుబడిదారులతో కలిసి, ఈ వనరులను దోచుకుంటోంది. కానీ బలూచి ప్రజలు బీభత్సమైన పేదరికంలో మగ్గుతున్నారు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సేవలు విస్మరించబడ్డాయి. నిరుద్యోగం అధికం. బలూచిస్తాన్ నుండి సంపద ఇస్లామాబాద్‌కు ఇతర విదేశీ కంపెనీలకు వెళ్తుంది కానీ, స్థానికులకు ఏమీ లభించదు. చారిత్రకంగా, బలూచిస్తాన్ 1948లో పాకిస్థాన్‌తో బలవంతంగా కలిపేముందు స్వతంత్ర రాజ్యంగా ఉండేది. కలాత్ ఖాన్ (స్వతంత్ర పాలకుడు) సైనిక బెదిరింపులతో పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయాన్ని బలూచి ప్రజలు ఎప్పటికీ అంగీకరించలేదు. అప్పటి నుండి, ప్రతి తిరుగుబాటును క్రూరమైన సైన్యదాడులతో అణిచివేసారు. 1970లలో, ఎన్నికైన బలూచిస్థాన్ ప్రభుత్వాన్ని



రద్దు చేసిన తర్వాత పూర్తి స్థాయి తిరుగుబాటు జరిగింది. దానితో సైన్యం హింసాత్మకంగా ప్రతిస్పందించి, వేలాది మందిని చంపింది. ఈ రోజుకూడా ఇదే విధానం కొనసాగుతోంది. బలవంతపు అదృశ్యాలు, న్యాయవిధానం లేని హత్యలు, సామూహిక స్థానభ్రంశం అనేవి రోజువారీ సంఘటనలు. పాకిస్థాన్ సైన్యం ఏ విధమైన శిక్ష లేకుండా కార్యకలాపాలు చేస్తోంది. హక్కులు లేదా స్వయం ప్రభుత్వం గురించి మాట్లాడే కార్యకర్తలు, పత్రికా సంపాదకులు, విద్యార్థులను కూడా అత్యాచారాలు చేస్తోంది. 'కిల్ అండ్ డంప్' విధానం క్రింద యువకులను గుట్టుగా కిడ్నాప్ చేసి, చంపి గోతిలో పాతిపెడతారు. ఆ శవాలు ఎప్పటి కో దొరుకుతాయి. ప్రజల్లో అలాంటి భయాన్ని పాకిస్థాన్ ఆర్మీ పెంచి పోషించింది. కానీ బలూచి ప్రజల ధైర్యాన్ని అణచివేయలేకపోయింది. సామాజికంగా ఆర్థికంగా, బలూచిస్థాన్ ఉద్దేశపూర్వకంగా వెనుకబడిన ప్రాంతంగా ఉంచేశారు. అక్షరాస్యత రేటు పాకిస్థాన్తో పోలిస్తే అత్యంత తక్కువ. ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో లేవు. పాకిస్థాన్ విధానాలు బలూచి గుర్తింపును అణచివేయడానికి నాన్ బలూచి వలసదారులను ఇక్కడికి తెచ్చి జనాభా నిర్మాణాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోంది.ప్రజల సాంస్కృతిక జీవనాన్ని కూడా అణచివేస్తుంది. బలూచి భాషను అణచివేస్తున్నారు, బలవంతంగా ఉర్దూ భాషను వారిపై రుద్దుతున్నారు. వారి సంప్రదాయాలను 'వెనుకబడినవి' అని తిరస్కరిస్తున్నారు. మీడియాపై నియంత్రణ విధించారు. అంతర్జాతీయ ప్రేక్షకులను ఈ అత్యాచారాలను డాక్యుమెంట్ చేయడానికి అనుమతించరు. పాకిస్థాన్ ప్రచారం బలూచి జాతీయవాదులను "తీవ్రవాదులు' గా చిత్రీకరిస్తుంది, కానీ నిజానికి వారి పోరాటం రాష్ట్రస్పాన్సర్ చేయబడిన అణచివేతకు వ్యతిరేకంగా జీవిత పోరాటం చేస్తున్నారు. ఆర్థికంగా, బలూచిస్థాన్ దోపిడీకి గురైన ప్రాంతం. చైనా, పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) వంటి బహుళ బిలియన్ డాలర్ ప్రాజెక్టులు బలూచి భూముల్లోకి ప్రవేశిస్తున్నాయి. కానీ ప్రజలకు ఏమీ లాభంలేదు. బదులుగా, వారి భూములు జప్తు చేయబడుతున్నాయి. పర్యావరణ నాశనం జరుగుతోంది. చైనా పాకిస్థాన్ మిలిటెంట్లు మాత్రం వారిని క్రూరంగా హింసించేవారు. అనేక తిరుగుబాట్లు జరిగాయి. అందుకే ఇప్పుడు పాకిస్థాన్ మిలిటరీ పై తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్య ప్రకటన చేశారు.వారి సరిహద్దులతో కూడిన మ్యాప్ రూపొందించి, జాతీయ జెండాను ఎగురవేశారు నెట్‌లో అదృశ్యాలను పోస్ట్ చేశారు. భారతదేశాన్ని, ఐక్యరాజ్యసమితిని తమ రిపబ్లిక్ బలూచిస్తాన్‌ను గుర్తించమని కోరుతున్నారు. ●

## పొగాకు రైతులను ఆదుకోవాలి - ఎపి రైతు సంఘం డిమాండ్

**ఒంగోలు టౌన్, మే 27, ప్రభాతవార్త**



ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జయంతిబాబు అధ్యక్షతన ఎల్‌బిజి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ పొగాకు కంపెనీలు కొనుగోలు చేయనందున నల్ల బ్యార్లీ పొగాకు రైతులు నలుగురు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్ర మంత్రులు ఆర్భాటం చేయడం తప్ప పొగాకు కొనుగోలుకు సహకరించింది లేదన్నారు. జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ వర్జీనియా పొగాకు తగ్గుతున్నాయని, లోగ్రేడ్ కొనుగోలు చేయడం లేదని, ఇదే కొనసాగితే బ్యారన్‌కు రూ.5 లక్షలు దాకా నష్టం జరుగుతుందని, తక్షణమే ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో ఎస్‌కె బాబు, పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరామ్ బాటలో సాగితేనే

**ఒంగోలు టౌన్, మే 27, ప్రభాతవార్త**




కాన్షీరామ్ బాటలో రాజ్యాధికారం బహుజనుల లక్ష్యం అని ఎఐబిఎస్‌పి నేత తాటిపర్తి వెంకట స్వామి అన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అంబేద్కర్ కలలు నిజం చేసే విధంగా మాన్యశ్రీ కాన్షీరాం బహుజనులను ఏకం చేసి ఉత్తరప్రదేశ్‌లో అధికారం రుచి చూపించారని, దేశం అస్తవ్యస్తం అవుతున్న తరుణంలో కాన్షీరామ్ పోరాటాన్ని గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాన్షీరామ్ పంథాలో బహుజన ఆంధ్ర ఉద్యమాన్ని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ ప్రారంభించిందని, విజయవాడలో జరిగిన రాజ్యాధికార సదస్సులో బహుజన చైతన్యంపై విస్తృత చర్చ జరిగిందన్నారు. కాన్షీరామ్ పోరాటం వృధా కాకూడదని, తెలుగునాట తెచ్చిన చైతన్యం స్ఫూర్తిగా ముందుకు సాగాలని విశ్రాంత ఐపిఎస్ అధికారి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు కర్తవ్య బోధ చేశారని, రాజ్యాధికారం అనుభవించిన క్షణాలను మాజీ ఎమ్మెల్యే లక్కె రాజారావు గుర్తుకు తెచ్చుకున్నారని, క్షేత్రస్థాయికి కాన్షీరామ్ ఆలోచనలు తీసుకెళ్లాల్సిన క్రమాన్ని పరంజ్యోతి వివరించారన్నారు. స్వార్ధ రాజకీయాలతో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసిన పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలను సమాయత్తం చేయాలని సదస్సు నిర్ణయించిందన్నారు.

## ఎస్‌సి యువతకు లెదర్ శిక్షణ

**ఒంగోలు టౌన్, మే 27, ప్రభాతవార్త**

లిడ్‌క్యాప్, సీడాప్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్‌సి యువతకు 45 రోజుల లెదర్ శిక్షణ ఇస్తున్నట్లు ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు 8వ తరగతి, ఆపై చదివిన వారు అర్హులని, కనిగిరిలో శిక్షణా కేంద్రానికి కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాస్‌పోర్టుసైజ్ ఫొటోతో రావాలని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం వుందని, మరిన్ని వివరాలకు 9849905969, 9700663327, 7780326290 సెల్ నంబర్‌లు సంప్రదించాలని తెలిపారు.

## హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించిన జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ

**కొత్తపట్నం, మే 27, ప్రభాతవార్త**




కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో ప్రకాశం జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ యన్. అన్నపూర్ణ హౌసింగ్ లేఔట్ ను సందర్శించడం జరిగింది. ఇల్లు నిర్మాణాలను పూర్తి చేసుకోవడానికి ఏమైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కా రం చేసే విధంగా చర్యలు తీసుకోవా లని అధికారులకు ఆదేశించారు. కాలనీలో ఎక్కువ మంది ఎస్టి లబ్ధి దారులు ఉన్నారనీ అందరికి 75000/ అదనపు ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి చెల్లిస్తుందని వారికి తెలియచేశారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అందరూ త్వరగతిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీకృష్ణ, హౌసింగ్ ఏఈ వలి రాజు,

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

**వార్త**

## వేసవి విజ్ఞాన శిబిరం

**ఒంగోలు టౌన్, మే 27,ప్రభాతవార్త**





జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతుల 25వ రోజున 65 మంది విద్యార్థులు హాజరయ్యారు. అధ్యాపకులు మంచి కంటి వెంకటేశ్వరరెడ్డి విద్యార్థులకు కథలు చెప్పగా యోగా క్లాస్‌లో టి.శ్రీనివాసరావు ఆసనాలు వేయించి ధ్యానం నేర్పారు. స్పేర్ టైం యాక్టివిస్‌ను దాసరి లక్ష్మీ ప్రసాద్ వివరించగా, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లో వెంకయ్య మాస్టార్ వాక్య నిర్మాణం తెలిపారు. డ్రాయింగ్ క్లాస్‌లో సృష్టి రవీంద్ర, శిరీష విదా ్యర్థులచే పండ్లు, పూల చిత్రాలు గీయించారు. శిక్షణా తరగతులను జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పరిశీలించి శిక్షకులను, విద్యార్థులను అభినందించారు.

# కంట్రోల్ చేయకపోతే కష్టమే..

### - ఒంగోలులో కూటమి కథ రివర్స్





**ఒంగోలు, ప్రభాతవార్త**

కూటమి పార్టీలో భాగస్వాములు అయిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఉప్పు నిప్పులా చెటపటలాడుతున్నారు. సందర్భం ఏదైనా దొరికితే చాలు విమర్శలు ప్రతి విమర్శలతో వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. దాంతో ఒక్క సారిగా జిల్లా రాజకీయం వేడెక్కుతుంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపధ్యంలో జనసేన, టీడీపీలో కీలకంగా ఉన్న ఆ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిరినా..? పార్టీ పెద్దలు కలుగచేసుకుని వ్యవహారాన్ని శాంతింప చేస్తారా..? లేకపోతే బాలినేని, దామచర్ల జనార్ధన్ బద్ధశత్రువులాగా వ్యవహారిస్తారా.. అసలు వారి మధ్య గ్యాప్‌పై టీడీపీ, జనసేన శ్రేణుల్లో వినిపిస్తున్న వాదన. ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. సందర్భం ఏదైనా సమయం ఏదైనా అవకాశం దొరికినప్పుడల్లా, లేక అవకాశాన్ని అందిపుచ్చుకోనైనా ఒకరిపై ఒక్కరు నిరంతరం ఘాటు విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. బాలినేని ఒంగోలు నియోజకవర్గంలో ఉప ఎన్నికలు కలిపి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రెండు సార్లు మంత్రిగా పని చేశారు. దామచర్ల జనార్ధన్ నాలుగు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇద్దరు ఒంగోలు నియోజకవర్గంలో తమదైన ముద్ర ఉన్న నేతలే. గడిచిన నాలుగు ఎన్నికల్లో ప్రత్యర్థులుగా పోటీ పడ్డ బాలినేని, దామచర్లలు చెరు రెండు సార్లు విజయం సాధించారు. 2012లో బాలినేని శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్ పెట్టిన వైఎస్సార్‌సీపీలో చేరి 2019లో జరిగిన ఉప ఎన్నికల్లో తొలిసారిగా దామచర్ల జనార్ధన్‌పై బాలినేని పోటీచేసి గెలుపొందారు. ఈ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి వదులుకుని వైసీపీ బాట పట్టిన బాలినేని ఆ ఉప ఎన్నికల్లో విజయం సాధించారు. తరువాత 2014 సార్వత్రిక ఎన్నికల్లో దామచర్ల జనార్ధన్ చేతుల్లో బాలినేని దామచర్ల చేతుల్లో ఓడిపోయారు. దామచర్ల తొలి సారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ ఎన్నికల్లో కూటమి పార్టీలు కలిసి పని చేశాయి. 2019 ఎన్నికల్లో ఆ ఇద్దరు మూడో సారి పోటీ పడినప్పుడు విజయం బాలినేనిని వరించింది. టీడీపీ, జనసేన, బీజేపీ విడివిడిగా పోటీ చేయడం వైసీపీకి కలిసివచ్చింది. 2024 ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని తిరిగి బీజేపీ,జనసేన, టీడీపీలు జతుకట్టాయి. కూటమి అభ్యర్థిగా దామచర్ల జనార్ధన్ భారీ విజయం సాధించారు. అయితే పోటీ ఎలా ఉన్నా ఆ ఇద్దరిది ఎవరి పని వారు చేసుకుని పోయేతత్వం అని అంటున్నారు. అయితే 2020 తరువాత దామచర్లపై బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ విమర్శలు ఎక్కుపెట్టడం మొదలు పెట్టారు. దానికి తగ్గట్టుగానే దామచర్ల కూడా దొరికినప్పుడల్లా రాజకీయ విమర్శలు చేస్తూ వచ్చారు. ఒంగోలు రాజకీయాలను ఇద్దరు నాయకులు వేడెక్కిస్తూ వచ్చారు. బాలినేని విమర్శలకు దామచర్ల జనార్ధన్ సైతం ఘాటుగా రిప్లై ఇచ్చేవారు. అలా ఇద్దరి మధ్య వైర్యం తారా స్థాయికి చేరింది. ఒక రోజు ఒకరు మాట్లాడితే మరుసటి రోజు మరొకరు దానికి కౌంటర్ ఇద్దరు స్టార్ట్ అయింది. అయితే అప్పుడుఇద్దరు వేర్వేరు పార్టీలో ఉండేవారు. ప్రస్తుతం2024ఎన్నికల తరువాత మారిన పరిణామాలతో వైసీపీకి బాలినేని గుడ్‌బై చెప్పి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గతంలో ఘాటైన విమర్శలు చేసుకున్న బాలినేని, దామచర్లలు మిత్రపక్షాల నాయకులు అయ్యారు.బాలినేని జనసేనలో చేరడాన్ని జీర్ణించుకోలేని జనార్ధన్ బహిరంగంగా విమర్శలు గుప్పించారు. దొరికినప్పుడల్లా అటుటీడీపీ అధిష్టానంతో పాటు జనసేన జిల్లా అధ్యక్షుడు ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాన్‌కు కూడా పదేపదే ఫిర్యాదులు చేశారు. అయితే ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికి బాలినేనిని జనసేన పార్టీలో చేరడాన్ని మాత్రం ఆపలేకపోయారు. బాలినేని పార్టీ మారినప్పుడు కూడా దామచర్ల దూకుడు తగ్గించలేదు. బాలినేనిని ఉద్దేశించి చేసిన పాపాలు ఊరుకే పావని, పార్టీ మారిన తండ్రి కొడుకులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. దానికి బాలినేని రియాక్ట్ అయినేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తూ తనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, తప్పుంటే తాను ఏశిక్షకైనా సిద్ధమని బాలినేని ఆ లేఖలో పేర్కొన్నారు. బాలినేని జనసేనలో చేరిన తరువాత ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో రెండు వర్గాల మధ్య వార్ నడిచింది. ఒంగోలు నగరపాలక సంస్థలో పట్టుకోసం వారు పావులు కదిపారు. టీడీపీ పట్టుసాధించి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. అయితే జనసేన కూడా బాలినేని సారధ్యంలో 20మంది కార్పొరేటర్లను తనవైపు తిప్పుకోకలిగింది. అందరూ కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నా ఒంగోలులో బాలినేని, దామచర్ల మధ్య ఆదిపత్య పోరు అలాగే కొనసాగుతుంది. ఆ క్రమంలో ఒంగోలు మినీ మహానాడులో మరో సారి దామచర్ల జనార్ధన్ తనదైన శైలిలో బాలినేనిపై వివర్శలతో విరుచుకుపడ్డారు. దాంతో మళ్లీ ఒంగోలు రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది. దామచర్ల కామెంట్స్‌పై జనసేన పార్టీ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి దామచర్లపై పలు ఆరోపణలు చేశారు. దాంతో చిలికిచిలికి గాలివానలా ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలాగా తయారైంది. 2024 ఎన్నికల తరువాత ఒంగోలుకు దూరంగా ఉంటున్న బాలినేని తన వర్గానికి మాత్రం అందుబాటులో ఉంటున్నారు. ఇదిలా ఉంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపధ్యంలో కూటమి ప్రభుత్వం మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని పట్టు పెంచుకోవాలంటే పార్టీ నేతలు కలిసి పని చేయాలని అయితే ఒంగోలులో ఆ పరిస్థితి లేకుండా పోయిందని కూటమి శ్రేణులు వాపోతున్నారు.కూటమి బలోపేతానికి కలిసిపనిచేయాల్సిన అవసరం ఎంతైనాఉందని అంటున్నారు. మరి టీడీపీ,జనసేన అధినేతలు వారిద్దరిని సమన్వయం చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

### మహిళ శక్తిని కుటుంబ..

# సమాజ చోదక శక్తిగా మార్చేందుకు ప్రభుత్వం దృష్టి




### - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**

మహిళ శక్తిని కుటుంబ, సమాజ చోదక శక్తిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. బ్యాంకర్లు కూడా స్వయం సహాయక సంఘ(ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు ఈ దిశగా రుణాలు ఇచ్చి అండగా నిలవాలని ఆమె కోరారు. ఎస్‌హెచ్‌జీ మహిళలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇచ్చే వార్షిక రుణ, జీవనోపాధి కార్యచరణ




ప్రణాళికపై మంగళవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాల్‌లో డీఆర్‌డీఏ మెప్మా అధికారులతోనూ బ్యాంకర్లతోనూ కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జనాభాలో నాలుగో వంతుగా సుమారు నాలుగున్నర లక్షల మంది స్వయం సహాయక సంఘ మహిళలు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో బలమైన సంఘటిత ఆర్థిక శక్తిగా స్వయం సహాయక మహిళలు ఉన్నందున ప్రస్తుతం వివిధ ఇతి వృత్తాలతో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపధ్యంలో ఎస్‌హెచ్‌జీ మహిళలతో యోగాసన కార్యక్రమాలు ప్రకాశం జిల్లాలో నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్యచరణ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళా వ్యాపారవేత్త తయారు కావాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దృష్ట్యా వ్యక్తిగత అవసరాల కంటే మెరుగైన జీవనోపాధి కోసం రుణాలు మంజూరు చేసేలా డీఆర్‌డీఏ ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. డీఆర్‌డీఏతో బ్యాంకర్లు సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు. బోగస్ గ్రూపులను, రుణాలు తీసుకోవడంలో డూప్లికేషన్‌లను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. మహిళలు పొదుపు చేసుకున్న డబ్బులో 10 శాతం నిల్వ ఉంచి మిగతా నిధులను వారికే రుణాలుగా మజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. లక్ష మంది మహిళా వ్యాపారవేత్తలను తయారు చేసే క్రమంలో జూన్ 5వ తేదీ నాటికి మన జిల్లాలో 1720 యూనిట్లు అందుబాటులోకి రావాలనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యమని ఆమె తెలిపారు. వీరికి సుమారు రూ.23 కోట్ల రుణాలు అవసరమని అధికారులు గుర్తించినందున సత్వరమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.6759.13 కోట్ల రుణ ప్రణాళికను అధికారులు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. రుణాల మంజూరులో ఎలాంటి జాప్యం చేయవద్దని, దరఖాస్తును ఆమోదించడమో తిరస్కరించటమో చేయాలి తప్ప పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. కొత్త యూనిట్లు ఏర్పాటు కోసం మంజూరు అయిన రుణాల చెక్కులను ఈ సందర్భంగా లబ్దిదారులకు కలెక్టర్ అందించారు. 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక పోస్టరును ఈసందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు, బ్యాంకర్లు ఆవిష్కరించారు. ఎల్‌డీఎం రమేష్ మాట్లాడుతూ త్వరగా సబ్సిడీ క్రెడిట్ అయ్యేలా, పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. డీఆర్‌డీఏ పీడీ నారాయణ మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఇచ్చే వ్యక్తిగత రుణాలకు డీఆర్‌డీఏ షూరిటీ ఇస్తుందని చెప్పారు. లబ్దిదారుల రుణాలు తిరిగి చెల్లించే విషయంలో బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. కాగా డీఆర్‌డీఏ అధికారుల మార్గదర్శకత్వం, బ్యాంకర్ల ఆర్థిక సహాయంతో ఆర్థిక స్వావలంబన సాధించిన పలువురు మహిళా వ్యాపారవేత్తలు ఈ సందర్భంగా తమ అనుభావాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీ హరి, డీఆర్‌డీఏ డీపీఎంలు, ఏపీఎంలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ఊరూరా మద్యం.. వీధికో బెల్టు షాపు..

- తాగుడుకు బానిసలవుతున్న ప్రజలు
- ఎక్సైజ్ శాఖలో కోల్డ్‌వార్ - మద్యం దుకాణాల్లో కల్తీల జోరు
- ఖరీదైన మద్యం సీసాలో తక్కువ ధర మద్యం మిక్సింగ్ చేసి ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణపై విమర్శలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఊరూరా మద్యం ఏరులై ప్రవహిస్తుండటంతో పచ్చని సంసారాల్లో చిచ్చురేగుతుంది. మద్యం మత్తుకు బానిసై తాగేందుకు డబ్బు ఇవ్వలేదని కుటుంబ సభ్యులనే హతమారుస్తున్నారు. బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. పచ్చనికుటుంబాల్లో చిచ్చురేపుతున్న మద్యాన్ని ప్రజలకు దూరంగా ఉంచాలని వైసీపీ ప్రభుత్వం ఆలోచించింది. అందుకు తగ్గట్టుగానే జనవాసాలకు దూరంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే వాటిని నిర్వహించింది. నిర్ణీత వేళల్లోనే మద్యం విక్రయాలు సాగించేలా చేయడంతో పాటు గ్రామాల్లో బెల్టు షాపుల ఊసే లేకుండా చేసింది. నాటుసారాపై ఉక్కుపాదం మోగింది. దీంతో మైనర్లలో ఆనందం వెల్లువెరిసింది. జిల్లాలో 145 మద్యం దుకాణాలు ఉంటే 2500 బెల్టు షాపులు ఉన్నట్లు సమాచారం. బెల్టు వ్యాపారం మూడు క్వాటర్‌లు, ఆరు బీర్లు అన్న చందంగా సాగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బెల్టు షాపుల నిర్వహణ నేరం. అయితే మద్యం వ్యాపారం అధికార పార్టీకి చెందిన వారి చేతుల్లోకి వెళ్ళడంతో పట్టణాలు, గ్రామాల్లో బెల్టు షాపులను ఏర్పాటు చేశారు. నేరుగా మద్యం దుకాణాల నుంచి వాటికి మద్యం సరఫరా అవుతుంది. గతంలో మద్యం షాపుల్లో కేవలం కొన్ని రకాలు మాత్రమే అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం అన్ని రకాల బ్రాండ్లు, బీర్లు అందుబాటులో ఉన్నాయి. క్వాటర్, బీరుపై అదనంగా రూ50ల వరకు మందుబాబుల నుంచి వసూళ్లు చేస్తున్నారు. కూటమి సర్కారు మద్యాన్ని మందు బాబుల చెంతకు చేర్చి వారిని మద్యానికి బానిసలుగా మార్చి ఒళ్లు, ఇళ్లు గుళ్ళ చేస్తుంది. మద్యాన్ని ఒక రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా ఉపేక్షించేది లేదు, అలాగే బెల్టు షాపులకు మద్యం విక్రయించే దుకాణాలకు మొదటి తప్పు కింద రూ.5లక్షలు, అదే తప్పు పదే పదే చేస్తూ ఉంటే లైసెన్సు రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. వాటిని అమలు చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ మొక్కుబడి చర్యలకు పరిమితమయ్యారు. అడపాదడపా మాత్రమే దాడులు చేస్తున్నారు. బెల్టు షాపులకు సరఫరా చేసే సీసాలపై లేబుళ్ల లేవని, ఏ మద్యం దుకాణానికి సంబంధించినదో తెలియడం లేదని చెప్తూ అధికారులు బెల్టు నిర్వాహకులపై కేసుల నమోదుతో సరిపెడుతున్నారు. జిల్లాతో పాటు నగరంలోని కొన్ని బార్లు, షాపుల్లో వ్యాపారులు మాయాజలాన్ని ప్రదర్శిస్తున్నారు. ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్ మూతలను తెరిచి కొంత సరుకు తీసి తక్కువ ధర మద్యంతో నింపేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంలో నగరంలోని కొన్ని బార్లు , జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో షాపుల్లో సిండికేట్లుగా చెలామణి అవుతున్న వ్యాపారులకు చెందిన దుకాణాల్లోనే ఈ తరహా మోసం జరుగుతుందని పలువురు మద్యంవ్యాపారులే ఆరోపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కేవలం మద్యం దుకాణాల్లో మాత్రమే వీటి విక్రయాలు జరపాలని, లూజు సేల్స్ లేకుండా సీసాలతోనే విక్రయించాలనే నిబంధనలతో పాటు ఎవరైనా దీనిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో




అధికారులు కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు మాత్రమే మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ పరిణామం భారీగా లాభాలు ఆశించవచ్చని భావించిన మద్య వ్యాపారుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. లైసెన్సు ఫీజుల కోసం అధికంగా పెట్టుబడులు పెట్టడంతో ఎలాగైనా తాము వెచ్చించిన దానికి, తగిన లాభాలు సంపాదించాలని, మద్యం వ్యాపారంలో పెద్ద సిండికేట్లుగా చెలామణి అవుతున్న వారు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే తమకు చెందిన దుకాణాల్లో ఖరీదైన మద్యం సీసాల్లో తక్కువ ఖరీదైన మద్యాన్ని నింపి విక్రయాలు జరుపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇలా చేస్తున్న కల్తీపై ఎవరికి అనుమానం రాని విధంగా సీల్‌తో పాటు సీసా రింగ్, మూతలు కలిపి బయటకు తీస్తున్నారు. ఖరీదైన సీసాలో 25 శాతం మద్యం తీసి తిరిగి ఆ మోతాదులో తక్కువ ధర మద్యంతో నింపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిని ఎవరు గుర్తించడానికి వీలు లేకుండా తిరిగి సీల్‌తోపాటే విడదీయకుండా తీసేసిన రింగ్, మూతను అమర్చుతున్నారు. దీని వల్ల మద్యం సీసాను పట్టుకుని పరిశీలించిన ఎలాంటి అనుమానం రాదనిమద్యం వ్యాపారంలో ఉన్నవారే చెప్తున్నారు. దీనిపై ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందినా తమకు ఉన్న పలుకుబడి కారణంగా వారేమి చేయరన్నది పెద్ద సిండికేట్ల ధీమా అని పేర్కొంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఇలాంటి కల్తీ వ్యవహారాలపై పటిష్ట నిఘా పెట్టి కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయితే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఆ స్థాయిలో నిఘా పెట్టకుండా ఉదాసీనంగా వ్యవహారిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అదే చిన్నపాటి వ్యాపారులు రాజకీయ అండదండలు లేని వారు ఎమ్మార్పీ ఉల్లంఘన చేసిన నానా హడావుడి చేసి భయాందోళనకు గురి చేస్తుంటారని పలువురు ఆరోపిస్తున్నారు. గత టీడీపీ హయాంలో ప్రైవేటు మద్యం షాపులు ఉన్నాయి. 2014 నుంచి 2019 వరకు ప్రైవేటు వారే నిర్వహించే వారు అప్పట్లో జిల్లాలోని కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఒక మండలంలో మద్యం సీసాలోకి వాటర్‌ని పోసే యంత్రాలను కనుగొని సీజ్ చేయడం జరిగింది. వారికి ఆ షాపు యజమానులకు భారీగా జరిమాన కూడా విధించడం కూడా జరిగింది. ఇలాంటి వాటిని అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉంది. జిల్లాలోని ఎక్సైజ్ అధికారుల మధ్య కోల్డ్‌వార్ జరుగుతున్నట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖలో పాలన గాడి తప్పింది. మద్యం దుకాణాలపై పర్యవేక్షణ కొరవడింది. అధికారులు, సిబ్బంది ఎవరికి వారే ఎమున తీరే అన్నట్లు వ్యవహారిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఎక్సైజ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు. మద్యం గొలుసు దుకాణాలు అటు వ్యాపారంలోని సిండికేట్లకు, ఇటు కొందరు అధికారులు సిబ్బందికి ఎంతో కొంత ముట్టచెప్పి వారు విచ్చలవిడిగా వ్యాపారం సాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖలో ఒక ఉన్నతాధికారి ఒకరు జిల్లాలో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖలోని సిబ్బంది ఆయన వ్యవహార శైలిపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటీవల జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న మండలం నుంచి ఒక కానిస్టేబుల్‌ను జిల్లా కేంద్రానికి తీసుకువచ్చారు. ఇటీవల అది ఒక పేపర్లో రావడంతో అతనిని మళ్లీ యధాస్థానానికి పంపినట్లు సమాచారం. జిల్లాలోని పలు స్టేషన్ల పరిధిలోని సీఐలు ఉన్నతాధికారి వేదింపులకు సెలవులు పెట్టి వెళ్తున్నట్లు సమాచారం. ఒక్కొక్క స్టేషన్‌కు టార్గెట్ విధిస్తూ వసూళ్లు చేయడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అతనికి రాజకీయ అండదండలు, ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో అతను చెప్పిందే వేదంగా జిల్లాలో సాగుతుందని పలువురు ఎక్సైజ్ సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. రాత్రి 11గంటలకు మూసేయాల్సిన రెస్టారెంట్లు అర్ధరాత్రి 12గంటల వరకు తెరిచే ఉంటున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని రెస్టారెంట్లు ఉదయం 6గంటలకే తెరుస్తున్నారు. మరికొన్ని చోట్ల ప్రధాన ద్వారాలు మూసేసి ఇతర మార్గాల ద్వారా తెల్లవారుజాము వరకు విక్రయాలు చేపడుతున్నారు. అయినా ఎక్సైజ్ శాఖ పట్టించుకున్న దాఖలాలు లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్టు షాపుల్లో ఎక్కువ రేట్లు అమ్ముతున్న వారిని నిలువరించాల్సిన బాధ్యత ఉందని పలువురు అంటున్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో చిన్నారికి వైద్యం

**అద్దంకి ,మే 27, ప్రభాతవార్త**
మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన గండి ఇషాంత్‌కు అత్యవసర శస్త్రచికిత్స నిమిత్తం విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రు.80వేల రూపాయలను మంజూరు చేశారు. ఆమేరకు సంబంధిత చెక్కులను ఇషాత్ తండ్రికి ఐటిడిపి అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నారు.



## సింగరకొండలో పూజలు నిర్వహించిన కరణం వెంకటేష్ బాబు



**అద్దంకి ,మే 27,ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయాన్ని చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు మంగళవారం సందర్శించి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు, పూజారులు వెంకటేష్‌బాబుచే పూజలు నిర్వహింపచేసి, స్వామివారి తీర్ధ ప్రసాదాలను, శేషవస్త్రాన్ని అందజేసి, ఆశీర్వచనాలను అందజేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వున్నారు.

## మహానాడుకు తరలిన జె.పంగులూరు నేతలు



**జె.పంగులూరు ,మే 27, ప్రభాతవార్త**
కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. ముప్పవరంలోని పార్టీకార్యాలయం వద్దకు చేరుకున్న నేతలు, అక్కడ నుండి అందరూ కలిసి కడపకు తరలివెళ్లారు. కడపకు తరలివెళ్ళిన వారిలో పలు గ్రామాల అధ్యక్షులు, మండల ముఖ్యనాయకులు వెల్పులమరియదాసు, భూమాపెద్దిరెడ్డి, మన్నెవెంకయ్య,బోరెడ్డి ఒబుల్‌రెడ్డి, గరిమిడి జగన్‌మోహన రావు, మురకొండ సుబ్బారావు,నార్నె సుబ్బారావు, ఆశోక్, గొట్టిపాటి కాజాస్వామి, గడ్డం నాగేశ్వరరావు, బ్రహ్మనందస్వామి,జాగర్లమూడి శ్రీనివాసరావు,వెల్దురూ శ్రీనివాసరావు,వున్నంరవికుమార్, శ్రీనివాసరెడ్డి, బత్తుల వెంకటరావు,మాగులూరి ప్రభాకరరావు, ప్రశాంత్‌కుమార్,మద్దినేనిఅనిల్,నందిపాటి సుబ్బారావు, రేణింగవరం గ్రామానికి చెందిన 25మంది కుటుంబ సాధికార సారధులు వున్నారు.

# మహానాడులో ప్రకాశం నేతలు

### - కార్యక్రమాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు





**అద్దంకి ,మే 27,ప్రభాతవార్త**
కడపలో తెలుగుదేశం మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మొదటి రోజున మహానాడు ప్రారంభ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు, పలువురు శాసనసభ్యులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొనే ప్రక్రియలో పాల్గొన్నారు. అక్కడ నుండి ప్రాంగణంలో మంత్రులు, శాసనసభ్యులు ఉత్సాహంగా కార్యకర్తలను పలకరిస్తు మహానాడు వేదికకు చేరుకున్నారు. వేదికపై పార్టీ అగ్రనేతలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి నారా లోకేష్‌తోపాటు, ప్రకాశంజిల్లాకు చెందిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి తదితరులు మహానాడు వేదికలో ఆశీనులయ్యారు.

## వైదనలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం



**బల్లికురవ, మే27, ప్రభాతవార్త**
మండలంలోని వైదన గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో వద్ద మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుసుమ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని, గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకర వ్యాధులు ధరిచేరకుండా నిర్మూలించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ప్రజలంతా తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొంటూ తమ గ్రామాన్ని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మీ, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసిపి ఇన్చార్జ్ నాగార్జున రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన బద్దీటి ప్రవీణ్ కుమార్

**గిద్దలూరు, మే 27, ప్రభాతవార్త**
రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీగా బద్దీటి ప్రవీణ్ కుమార్‌ను నియమించి బాధ్యతలు అప్పగించినందుకు మంగళవారం మార్కాపురం మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గిద్దలూరు నియోజక వర్గ ఇన్చార్జి కుందురు నాగార్జునరెడ్డిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బద్దీటి ప్రవీణ్ కుమార్ వైసిపి ఇన్చార్జి నాగార్జున రెడ్డిని, రాచర్ల మండల వైసిపి అధ్యక్షులు యేలేం మురళి (సీలార్)లను శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుములవీడు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏబీసీకి సాగర్ జలాలు విడుదల



**బల్లికురవ, మే27, ప్రభాతవార్త**
ప్రచండ భానుడి ప్రతాపంతో మంచినీటి ట్యాంకులలో నీటినిల్వలు నిండుకున్నాయి. ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్ చొరవతో అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు సాగర్ జలాలు విడుదలయ్యాయి. 18/0 వద్ద దిగువకు 700 క్యూసెక్కుల నీటి సరఫరా జరుగుతుంది. మంగళవారం ఉదయం 33మైలు వద్దకు సాగర్ జలాలు చేరుకున్నాయి. బ్రాంచ్ కెనాల్ పరిధిలో నీటి వృధాను అరికట్టేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంచినీటి కోసం విడుదల చేసిన జలాలను వృధా కాకుండా చూడాలని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ముక్తేశ్వరం గ్రామంలో డ్రోన్ కెమెరాతో నిఘా

**బల్లికురవ, మే27, ప్రభాతవార్త**
మండలంలోని ముక్తేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామ సమీపంలోని కొండ భూముల వద్ద డ్రోన్ కెమెరాను ఎగురవేసి పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా అనుమానిత ప్రాంతాలలో డ్రోన్ కెమెరా నిఘా కొనసాగుతుందని, చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని ఎస్సై నాగరాజు హెచ్చరించారు.



## కేసుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు...!

**రాచర్ల, మే 27, ప్రభాతవార్త**
కేసుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె రామకోటయ్య అన్నారు. రాచర్ల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి కేసులు వివరాల గురించి స్థానిక ఎస్సై పి.కోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఎన్ని కేసులు పరిష్కారమయ్యాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, పెండింగ్‌లో ఉన్న కేసులు ఎందుకు పరిష్కారం కాలేదు అని ఆరా తీశారు. రికార్డులు పరిశీలించి కేసుల పరిష్కారంలో, రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకపోవడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, ఎప్పటికేసులు అప్పుడే పరిష్కరించాలని, సమస్యల పరిష్కారం కొరకు స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, అగౌరవంగా మాట్లాడటం కానీ ప్రవర్తించడం కానీ చేయొద్దని అన్నారు. పోలీసులపట్ల ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పోలీసులు తమ విధులను నిర్వహించాలని తెలిపారు. విధుల్లో అలసత్వం వహించవద్దని ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన స్టేషన్ మరియు పరిసరాలు పరిశీలించి వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.




## ప్రతిఒక్కరు యోగా సాధనను అలవాటు చేసుకోవాలి

### - ఎంపిడిఓ రమణారెడ్డి

**గిద్దలూరు, మే 27, ప్రభాతవార్త**
ప్రతిఒక్కరు యోగా సాధనను అలవాటుగా చేసుకొని మంచి ఆరోగ్యంను పొందాలని మండల ఎంపిడిఓ రమణారెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.కావున ఈ కార్యక్రమంలో అందరూ తప్పకుండా పాల్గొని యోగా నేర్చుకొని మీ సచివాలయ పరిధిలో అందరికీ నేర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎ సతీష్ బాబు, యోగా శిక్షకురాలు దుర్గమ్మ అనేక ఆసనాలు నేర్పించి చక్కటి ఆరోగ్యంగా ఎలా జీవించాలో నేర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ జేసి చెన్నారావు, కార్యాలయ పర్యవేక్షకురాలు డి.విజయ, సీనియర్ సహాయకులు ఐఎస్ తీర్ధులు, టైపిస్ట్ పి ప్రతాప్, స్వచ్ఛ భారత్ ఎంఆర్‌సి బాబురావు, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, గ్రామీణ ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## స్వర్ణ పంచాయితీల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

### - డిఎల్‌పిఓ భాస్కర్ రెడ్డి

**రాచర్ల, మే 27 ,ప్రభాతవార్త**
కలను సహకారం చేయాలంటే స్వర్ణ పంచాయితీల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని మార్కాపురం డిఎల్‌పిఓ (డివిజనల్ స్థాయి పంచాయితీ అధికారి) భాస్కర్ రెడ్డి అన్నారు. స్వర్ణ పంచాయితీల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఆయన రాచర్ల మండలాన్ని సందర్శించారు. మండల పంచాయితీ కార్యదర్శులతో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడురతూ ఇంటి పన్నులు ఎంతవరకు వసూలు చేశారని, ఇంటి పన్నులకు ఆధార్ లింక్ చేశారా ? లేదా? అని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పన్నులు సకాలంలో వసూలు చేసి పంచాయితీల అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వ సహకారం సంపూరననంగా ఉన్నా, స్వర్ణ పంచాయితీల సాధనకు పన్నులు వసూలు తప్పనిసరి అన్నారు. ఈ ప్రక్రియలో సిబ్బంది ప్రత్యేకంగా తమవంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం ఆయన చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి వాటి వివరాల గురించి కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఐవిఆర్‌ఎస్ కాల్స్‌పై కూడా ఆయన సిబ్బందితో చర్చించి తక్కువగా ఉన్న పంచాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటిని కూడా నూరుశాతం ఫలితాలు దిశగా ముందుకు సాగేలా చూడాలన్నారు. పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక ఉద్యోగి చిత్తశుద్ధితో బాధ్యత వహించి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఐలా వెంకటేష్, పంచాయితీ కార్యదర్శులు వి అనిల్ కుమార్, ఏవి సురేష్, కె శివరామకృష్ణ, జి ప్రతాపరెడ్డి, ఎం శిరీషాదేవి, జి.సరస్వతి, ఎంవినాయక్, వైఎన్‌జి రంగనాయకులు, టి గురునాధరెడ్డి, బి.బాలస్వామి, కె.నారాయణస్వామి, టి.గణేష్, కె.వీరగరుడు, పి, విష్ణువర్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.




## ప్రసన్నాంజనేయస్వామికి అరటిపండ్లు పూజ



**అద్దంకి , మే 27, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి మంగళవారం అరటి పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, పూజారులు, స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, భక్తులకు, తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఘంటసాల శ్రీనివాసరావు, ధర్మపత్ని రాధిక వారి కుమారుడు మణికంఠ ఈ పూజలలో పాల్గొనగా వారికి పూజారులు తీర్ధ ప్రసాదాలను, ఆశీర్వచనాలను అందజేశారు.

## ఈ వేసవిలో రోహిణి కార్తె మరీ లేనట్టేనా..?

**కంభం, మే 27,ప్రభాతవార్త**
రోహిణి కార్తె అనగానే అందరికీ భయపడే పరిస్థితి ఉండేది. తెలుగు పంచాంగం ప్రకారం రోహిణి కార్తె ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ప్రజలు టెన్షన్ పడుతుంటారు. ఈ కార్తె సమయంలో ఉండే ఎండలు మామూలుగా ఉండవు. భానుడు తారెత్తించేలా భగభగమంటూ అధిక ఉష్ణోగ్రతతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాడు. వేసవిలో ఉండే ఎండలు ఒక ఎత్తు, రోహిణి కార్తెలో ఎండలు ఒక ఎత్తు, రోహిణి కార్తెలో ఎండలకు రాళ్లు కూడా పగిలిపోతాయి అనే పెద్దల నానుడి కూడా లేకపోలేదు. అయితే ఈ ఏడాది రోహిణి కార్తె మే 25 ఆదివారం నుంచి జూన్ 8వ తేదీ వరకు దాదాపు 15రోజుల వరకు ఉంటుందని పంచాంగం చెబుతుంది. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులను బట్టి ఈ ఏడాది రోహిణి కార్తె ప్రభావం అంతగా ఉండదని అందరి అభిప్రాయం. మరీ రానున్న రోజుల్లో ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలి.



# ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రన్న పాలన

### - కడప వేదికగా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి నాంది

#### - ప్రజా సంక్షేమ అభివృద్ధికి ఆరు శాసనాలు - ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**మార్టూరు, మే27, ప్రభాతవార్త**
విశ్వ విఖ్యాత నటసార్వ భౌముడు, కారణజన్ముడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నారని దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కడప మహానాడు కమలాపురం ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి నాయకులు కార్యకర్తలతో మహానాడుకు హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల పండుగ మహానాడు అన్నారు. ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం ప్రతి ఏటా నిర్వహించే మహానాడు వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కడపగడ్డ వేదికగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని వెల్లడించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి ఈ వేదిక ద్వారా పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. యువనేత మంత్రి నారా లోకేష్ మహానాడున తెలుగు కుంటుంబం పేరుతో ఆరు శాసనాలను ప్రకటించారని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర స్థితిగతులను మారుస్తుందని ఆయన వెల్లడించారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని,సీఎం చంద్రబాబు తెలుగుజాతి అభ్యున్నతి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పేదలను సంపన్నులుగా చేసేందుకు అన్నదాతలను రారాజుగా నిలిపేందుకు నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నా తెలుగుకుటుంబం పేరుతో యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన తెలుగు జాతి విశ్వఖ్యాతి, పేదలకు సేవలో సోషల్ రీయింజినీరింగ్స్, స్త్రీశక్తి, అన్నదాతకు అండగా,యువగళం, కార్యకర్తే అధినేత శాసనాలు దేశానికే దిక్సూచిగా ఆదర్శంగా మారనున్నాయన్నారు. కడప గడ్డపై మహానాడు ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు.



## లారీని ఢీకొట్టిన కారు .. ఆరుగురికి గాయాలు


**మద్దిపాడు, మే27, ప్రభాతవార్త**
ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టిన ఘటనలో ఆరుగురు గాయపడిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున మద్దిపాడు పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మద్దిపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలంకు చెందిన వారు కుటుంబ సభ్యులతో తీర్ధయాత్రలు ముగించుకుని తిరుగు ప్రయాణంలో దొడ్డవరప్పాడు వద్ద ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. డ్రైవర్ సీట్ ముందున్న బెలూన్ ఓపెన్ అవి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. గాయపడిన వారిని 108లో రిమ్స్ వైద్యశాలకు తరలించారు. మద్దిపాడు ఎస్సై బి.శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో అత్యవసర వైద్యానికి

### ఎల్ఓసీ ద్వారా రూ.6.75 లక్షలు మంజూరు



**మార్టూరు, మే27, ప్రభాతవార్త**
ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యతను ఇస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆపదలో అత్యవసర చికిత్స పొందుతున్న ఇరువురికి ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు ఆరు లక్షల 75 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది.మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాయకులు క్యాంపు కార్యాలయం ప్రతినిధులు బాధితులకు అందజేశారు. మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన సత్తెనపల్లి రవీంద్ర గుండెకు సంబంధించిన సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అందులో భాగంగా మంగళగిరిలో ఎన్ఆర్ఐ మెడికల్ ఆసుపత్రిలో పరీక్షించిన చేయించుకోగా, వైద్యులు గుండె వేగంగా కొట్టుకుంటుందని నిర్ధారించారు. దీని కోసం గుండెపై భాగమున ఫేస్ మేకర్ అమర్చితే ఈ సమస్య తొలగుతుందని వైద్యులు సూచించారు. వీరు ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవారు కావడంతో గుండెకు సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం వైద్య ఖర్చులు పెట్టుకోలేని స్థితిలో ఉన్నాడు.ఈ విషయం తెలుసుకున్న స్తానిక టీడీపీ నాయకులు మిన్నకంటి రవి,ఈ సమస్యను వెంటనే ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళగిరి ఎన్ఆర్ఐ మెడికల్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడటం జరిగింది. పేషెంట్ సమస్య అడిగి తెలుసుకున్నారు. ఇది తీవ్ర సమస్యగా భావించి వెంటనే సీఎం రక్షణ నిధి నుంచి ఎల్ఓసీ ద్వారా 4 లక్షల 50 వేల రూపాయలు చెక్కు రూపంలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయడం జరిగింది. ఆపరేషన్ చేయించుకోలేని స్థితిలో ఉన్న సత్తెనపల్లి రవీంద్రకు తను మంచి జీవితాన్ని గడపడానికి ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎమ్మెల్యే ఏలూరి పేషెంట్ యొక్క ఆర్థిక పరిస్థితిని చూసి,సహాయం చేయాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి సత్తెనపల్లి రవీంద్ర కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించి సీఎం రక్షణ నిధి నుంచి చెక్కు త్వరగా వచ్చేలాగా ఎంతో కృషి చేశారు.కారంచేడు మండలం కొడవలివారిపాలెం గ్రామానికి చెందిన కుమ్మరి శ్రావణ్ కుమార్ లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు.ఈయన ఆర్థికంగా పేద కుటుంబానికి చెందినవాడు. ఆపరేషన్ చేయించుకునే స్థోమత లేదు.పేషెంట్ తరుపు బంధువులు,గ్రామ టీడీపీ నాయకులు కొసరాజు సురేంద్రబాబు ఆదివారం సాయంత్రం ఇసుక దర్శిలోని క్యాంపు కార్యాలయానికి వచ్చి పేషెంట్ పరిస్థితిని వివరించారు.స్పందించిన ఏలూరి సీఎం రక్షణనిధి నుంచి రూ.2లక్షల 25 వేల రూపాయలను మంజూరు చేశారు. బాధితులకు అందించారు.ఇప్పటి వరకు రూ.5కోట్లు పర్చూరు నియోజకవర్గంలో వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలకు ఆర్థికసాయం అందింది. నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇంత భారీ మొత్తంలో ఆర్థిక సాయం రావడానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి ఎంతగానో ఉంది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సీఎంఓ కార్యాలయం వారితో మాట్లాడి త్వరితగతిన బాధితులకు సాయం అందేలాగా చర్యలు తీసుకుంటున్నారు.

## మహానాడులో టీడీపీ శ్రేణుల రక్తదానం



**మద్దిపాడు, మే27, (ప్రభాతవార్త**

కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మండలం లోని పలు గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు పలు వాహనాల్లో బయలు దేరి వెళ్లారు. అదే క్రమంలో ఎన్టీఆర్ ట్రస్టుఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మల్లవరం టీడీపీ కార్యకర్త చెరుకూరి రమేష్‌బాబు రక్తదానం చేసి ఎన్టీఆర్ ట్రస్టువారి ప్రశంసా పత్రం పొందారు. ఈ కార్యక్రమంలో మార్నేని కృష్ణారావు, మన్నం శ్రీనివాస్, మార్నేని శంకర్, బసవయ్య, కారుమూడి చిన్న వెంకటేశ్వర్లు, గంటా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు

**- ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత**



**పొన్నలూరు, మే27, (ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు . దీనిలో భాగంగా ఆమె మాట్లాడుతూ శరీరక మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుండి దీన్ని అభ్యసిస్తూ వస్తున్నారు. అందుకనే ఇది ప్రపంచ దేశాల్లోనూ భాగా ప్రాచుర్యం పొందుతుంది. మరి ఇలాంటి యోగాను రోజువారి వ్యాయామంలో భాగంగా చేసుకోవడం వలన మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, భౌతిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఇందులో రకరకాల యోగాసనాలు అందుబాటులో ఉన్నాయని, యోగ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, దీని వల్ల ఆలాంటి మనం ఎదుటివారిపై కోపం, ద్వేషం లాంటి వాటిని మనసులో నింపుకోకుండా ఉంటామని తెలిపారు. దీనితో మనకు మనమే చాలా ఆరోగ్యంగా ఉంటామని ఆమె తెలిపారు. యోగా శిక్షణ తరగతులు 110 మందికి ఐదు రోజులు పాటు మాస్టర్ ట్రైనర్ శ్రీదేవి చేత 27,28,29,30,31వ తేదీలలో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.పుల్లారావు, ఎంఈఓ రవివర్ధనబాబు, డిప్యూటీ ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఆయుష్ వైద్యురాలు డాక్టర్ పద్మజాకుమారి, ఏవో ఎంపీపీ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారావు, ఏపీవో సుధాకర్, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లు, ఆశాలు, వీఓఏలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక రుగ్మతలు దూరం



**తాళ్లూరు, మే27, (ప్రభాతవార్త**

యోగాతో మానసిక, శారీరక రుగ్మతలు దూరం చేసుకోవచ్చని ఎంపీడీఓ దారా హనుమంతరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో హోమియో వైద్యాధికారిణి శిరీష, యోగా మాస్టర్ రంగారావులు సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో యోగా చేయించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వస్తున్నారని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ స్థాయిలో యోగా సాధన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని యోగా ప్రాముఖ్యత గమనించాలని తెలియజేశారు. ప్రతి రోజు 45 నిమిషాలు పాటు యోగా చేయడం ద్వారా అనేక రకాల శారీరక, మానసిక రుగ్మతలు దూరం అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బస్సులో కడప మహానాడుకు తరలివెళ్లిన టీడీపీ ఎస్సీ సెల్ నేతలు



**సంతనూతలపాడు, మే27, (ప్రభాతవార్త**

కడప జిల్లాలో ఈనెల 27వ తేదీ నుండి మూడు రోజులు పాటు జరిగే రాష్ట్ర స్థాయి మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడులో మంగళవారం నాడు ప్రత్యేక బస్సు ద్వారా మండల టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయకుమార్ నాయకత్వంలో వీరంతా కడప మహానాడుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్, మండల టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వి.కోటేశ్వరరావు, మండల టీడీపీ ఎస్సీసెల్ నాయకులు ఎస్.కొండలరావు,ఏ.ఆశోక్‌బాబు,పాలపర్తి శ్రీనివాసరావు, పి.సింగయ్య, వి.యల్లమంద, ఎం.రాంబాబు, మార్పుడి అంజయ్య, కందుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

**- మండల రేషన్ డీలర్ల సమావేశంలో తహశీల్దార్ ఆదిలక్ష్మీ హెచ్చరిక**



**సంతనూతలపాడు, మే27, (ప్రభాతవార్త**

రేషన్ షాపులకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వస్తే ఎంక్వైరి చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి హెచ్చరించారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఎండీయు ఆపరేటర్ల వ్యవస్థను రద్దు చేసినట్లు తహశీల్దార్ ఆదిలక్ష్మి పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ నుండి సంబంధిత ప్రాంతాల్లో రేషన్ డీలర్లు విధిగా షాపులను ప్రారంభించాలని ఆమె తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం 12గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8గంటల వరకు విధిగా షాపులను తెరిచి సమయపాలనను పాటించాలని తహశీల్దార్ ఆదిలక్ష్మి హెచ్చరించారు. రేషన్‌కు సంబంధించి కార్డు దారుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు కలవన్నారు. ప్రజలకు అందుబాటులో రేషన్ దుకాణాలు ఉండాలన్నారు. తూనికల కొలతలు శాఖచే కాటాలకు సీల్ వేయించాలన్నారు. రేషన్ దుకాణంలో విధిగా ధరలు పట్టిక, స్టాక్‌ను బ్లాక్ బోర్డులో ఉంచాలన్నారు. జూలై నెల నుండి రేషన్ షాపులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ఆదిలక్ష్మి హెచ్చరించారు. జూన్ నెల నుండి రేషన్ షాపులపై ముమ్మర తనిఖీలు కలవని ఎన్‌ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి ఈ సందర్భంగా హెచ్చరించారు. 65 సంవత్స రాలు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి ఇంటి వద్ద రేషన్‌ను ఇవ్వాలని డిప్యూటీ తహశీల్దార్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. రేషన్ దుకాణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ గుణవంశీ, రెవెన్యూ కార్యాలయ సివిల్ సప్లై ప్రతినిధి ఎంవీ రమణ, సంతనూతలపాడు మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కడప మహానాడు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయకుమార్



**సంతనూతలపాడు, మే27, (ప్రభాతవార్త**

కడప జిల్లా పరిసరాలలో ఈనెల 27వ తేదీన జరిగిన మహానాడు వేడుకలలో సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్‌విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్‌తోపాటు ఒంగోలు,గిద్దలూరు,కందుకూరు శాసన సభ్యులు దామచర్లజనార్ధన్‌రావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో యోగా అవగాహన కార్యక్రమం



**యర్రగొండపాలెం,మే27,ప్రభాతవార్త**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని యోగాంధ్ర 2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశ మేరకు యర్రగొండపాలెం మండలపరిషత్ ఆవరణం లోని అంబేద్కర్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన యోగాపై అవగాహన కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాథరెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు, మల్లునాయక్,సచివాలయ సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహానాడులో మద్దిపాడు టీడీపీ నాయకుల సందడి



**మద్దిపాడు, మే27, ప్రభాతవార్త**

కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు పాలూరు మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరై అక్కడ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన పలుసేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమం లో నిర్వహిస్తున్న పార్టీ విధి విధానాలను అడిగి తెలుసుకుని సేవా కార్యక్రమాల్లో పాల్గొని పలు సందర్భాలలో అక్కడ ఏర్పాటు చేసిన టీడీపీ ఎగ్జిబిషన్లో సందడి వాతావరణంగా గడిపారు. కడపలో జరిగే మహానాడుకి హాజరైన వారు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మండవ జయంతిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు, చుండూరి రఘురామ్,క్లస్టర్ ఇన్‌ఛార్జీ దేవభక్తుని ప్రసాద్‌రావు, యూనిట్ ఇన్‌ఛార్జీలుమండవగోపిచంద్, దొప్పా శేషయ్య, రావి ఉమామహేశ్వర రావు, పారా నరసింహారావు, ముతనపల్లి రామలింగయ్య, కాకర్ల విజయ్, పోకూరి శ్రీనివాసరావు, చింతల శ్రీనివాసరావు, చెరుకూరి వాసు,గ్రామపార్టీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవును ఆ గ్రామ సచివాలయం అనాధ

**- ఏల్చూరు -2 సచివాలయంలో ఒక్క ఉద్యోగి కూడా విధులలో లేరు**

**- సంతమాగులూరు మండలంలో ఏకైక ఆధార్ సెంటర్ నడుస్తుందీ అక్కడే**

**- రెండు రోజులుగా సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు**





**సంతమాగులూరు, మే 27,ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలంలో అత్యధిక జనాభా కలిగిన ఏల్చూరు గ్రామంలో మూడు గ్రామ సచివాలయాలు న్నాయి. మూడింటిలో సచివాలయం - 2 అనాదగా మారింది. ఇదేమిటి ఎక్కడైనా తల్లిదండ్రులులేక ఆదుకునే వారు ఎవ్వరూ లేనివవారిని కదా అనాధ అంటారు ఏకంగా గ్రామ సచివాలయాన్నే అనాధ అంటారు ఏమిటి అని ఆచ్చర్యపోతున్నారా కాని ఇది అక్షరాల అక్షర సత్యం. మరీ మరో అడుగు ముందుకేస్తే సంతమాగులూరు మండలంలోని 20 గ్రామ పంచాయితీలు, 20 గ్రామ సచివాల్లో ఆధార్ కేంద్రం గత కొంతకాలంగా నడుస్తున్న ఏకైక సచివాలయం కూడా ఏల్చూరు -2 సచివాలయమే. మరి ఇంత ప్రాముఖ్యత గలిగిన సచివాలయంలో గత రెండు రోజులుగా ఒక్క ఉద్యోగి కూడా లేక ఎవరు ఎప్పుడు వస్తారో కనీస సమాచారం ఇచ్చేవారుకూడా లేక ఆధార్ సవరణల కోసం మండలంలోని 20 గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పడిగాపులు కాస్తున్నారు అంటే ఆ సచివాలయం 'అనాధ' అనేపేరే సముచితమే మరి.

సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో మండలంలో మరే గ్రామంలో లేనంత జన సాంద్రత ఉండటంతో ఇక్కడ మూడు గ్రామ సచివాయాలు ఏర్పాటు చేశారు గత ప్రభుత్వ హయాంలో మూడు సచివాలయాలు భవనాలు నిర్మాణం పూర్తి అయినా రెండు సచివాలయాలలోనే గ్రామస్తులందరూ తమ పని చేయించుకుంటారు.మూడవది గ్రామ పంచాతీ భవనంలో నడుస్తుంది. అందులోనూ ప్రధాన కూడలికి అందుబాటులో ఉన్న సచివాలయం - 2లో ఆధార్ కేంద్రంతో సహ అన్నిరకాలసేవలు ఉండేవి. సాదారణంగా ప్రతి సచివాలయానికి వివిధ శాఖలకు చెందిన 11 మంది సిబ్బంది ఉంటారు. నూతన ప్రభుత్వం ఏర్పాడిన తరువాత సచివాలయ సిబ్బందికి బదిలీ అవకాశం కల్పించడంతో ఏల్చూరు సచివాలయం -2 లో కేవలం 6గురు మాత్రమే ఉండగా మిగిలినవారు బదిలీలపై వెళ్ళి పోయారు. ఉన్న 6గురు కూడా పని వత్తిడి తట్టుకోలేక వివిధ కారణాలు చూపుతూ శలవులు పెట్టడం , ఫీల్డ్ డ్యూటీల పేరుతో సచివాలయానికి ఎగనామం పెడుతుండటంతో గతంలో ఒక వెలుగు వెలిగిన ఏల్చూరు సచివాలయం-2 నేడు అక్కడ కనీసం సమాచారం ఇచ్చేవారుకూడా కరువై అనాదగా మారిపోయింది.

**ఈ సచివాలయం అనాధగా మారిందిలా**

ఏల్చూరు-2 సచివాలయంలో విధులలో ఉన్న 6 గురులో డిజిటల్ అసిస్టెంట్ తను డిప్యూటేషన్ వేయించుకుని బాపట్ల లోని జిల్లా పంచాయితీ కార్యాలయంలో పనిచేస్తున్నారు. అంటే ఈయన గారికి పనిచేసేది బాపట్లలో జీతం తీసుకునేది మాత్రం ఏల్చూరులోనే. మహిళా పోలీస్, సంక్షేమ శాఖ సహాయకులు ఆరోగ్యం సాకుచూపుతూ దీర్ఘ కాలిక శలవులు పెట్టారు.ఇక సచివాలయ సర్వేయర్ రీసర్వే డ్యూటీ అంటూ గురిజేపల్లిలో ఉన్నట్లు తెలుస్తుంది.ఇంజనీరింగ్ సహాయకులు గ్రామంలోని 3సచివాలయాలకు ఉన్నది ఒక్కరే కనుక ఆయన పని వత్తిడి తట్టుకోలేక సచివాలయంకు రాకుండా ఎప్పుడూ ఆన్‌డ్యూటీ పేరుతో ఎక్కడ ఉంటారో తెలియదు. ఈనేపద్యంలో గత రెండు రోజులుగా ఏల్చూరు-2 సచివాలయంలో ఒక్కరంటే ఒక్కరు కూడా విధులకు రాక పోవడంతో ఏకంగా గ్రామంలో మూడవ వంతు జనాబాకు, మండలంలోని 20 గ్రామాల నుండి వచ్చే ఆధార్ సవరణలు ,నూతన నమోదు సేవలకై వచ్చేవారందరూ వారి వెంట బోజనాలు తెచ్చుకునీ మరీ పడిగాపులు కాస్తున్నారు అంటే ఈ సచివాలయం 'అనాధ' అనడంలో ఎటువంటి సపందేహం లేదు. ఈ విషయమై అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నం చేయగా ఎవ్వరూ అందుబాటులో లేరు.

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి - ఎంపీడీఓ జ్యోతిర్మయి

**- సచివాలయ ఉద్యోగులు తమ ఉద్యోగ భాద్యతలపై పనితీరు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు**



**సంతమాగులూరు, మే 27, ప్రభాతవార్త**

జూన్ 21ప విశాఖలో దేశ ప్రధాని నరేంద్రమోడీ పాల్గొననున్న యోగా దినోత్సవాన్ని విజయ వంతం చేయాలి అని సంతమాగులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిర్మయి అన్నారు. యోగా దినోత్సవ సన్నాహక సమావేశం సంతమాగులూరు మండల పరిసత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఎంపీడీఓ జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీఓ గ్రామ సచివాలయ సిబ్బందికి సుతి మెత్తని చురకలు అంటించారు. యోగా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించిన ఎంపీడీఓ జ్యోతిర్మయి గ్రామ సచివాలయ సిబ్బంది నుద్దేసించి మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ సచివాలయాల్లో 112 మంది విధులలో ఉండగా నెలల తరబడి హాజరు పట్టీలో హాజరు నమోదు కూడా చేయనివారు 55మంది ఉన్నాఉరంటే వారి విధులు ఏవిధంగా నిర్వహిస్తున్నారో వారికి వారే ఆత్మ విమర్శచేసుకోవాలన్నారు. ప్రజల సోమ్ముతో తమకు జీతాలు ఇస్తున్నారి ప్రతి ఒక్కరికి రోజువారి కనీస వేతనంగా రు.1000 వెయ్యికి పైగా అందుతాయని అటువంటప్పుడు వేతనానికి తగిన సేవలు ప్రజలకు చేయక పోవడం విధుల ఎగవేతకు చౌక బారు కారణాలు వెతకడం సరైన పద్దతి కాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికి ఎవరు బాస్‌కు కాదని అందరం ప్రజా సేవకులమని అన్నారు. వృత్తిలో క్రమశిక్షణ పాటించని వారు జీవితంలో కూడా తమ కుటుంబాలను క్రశిక్షణగా నడుపుకోలేరని కాస్త సుతి మెత్తని ఘాటైన చురకలు అంటించారు.

## నమస్తే పథకం ద్వారా వేస్ట్ పెక్కర్ల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి

**- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్**

**- చీరాలలో వేస్ట్ పిక్కర్ల నమోదు కార్యక్రమం ప్రారంభం**

**చీరాల, మే27, ప్రభాతవార్త**

చీరాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమం చీరాల పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల సమీపంలో గల రోశయ్య కాలనీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం పథకంలో భాగంగా నేడు వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్ధాలను ఏరుకునేవారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపుకార్డులు,సామాజిక భద్రత,ఆర్థిక అభివృద్ధి,ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉపయోగపడే పీపీఈ కిట్లు ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. చీరాల పురపాలక సంఘం ఏఈ గీతా శ్రీ మాట్లాడుతూ ఆధార్‌లో లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్‌లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం ఈ పథకం యొక్క లక్ష్యం అని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే వేస్ట పిక్కర్ల పిల్లలకు ఈ పథకం ద్వారా ఆ పాఠశాలలో ఫీజులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్ మాట్లాడుతూ చీరాల పురపాల సంఘం పరిధిలో రోశయ్య కాలనీ, విటల్ నగర్ తదితర ప్రాంతాలలో వందలాదిగా చెత్త కాగితాలు ప్లాస్టిక్ వ్యర్థాలు , జుట్టు సేకరించే వారు ఉన్నట్లుగా గుర్తించామని వివరాలు నమోదు చేసి వారిని సామాజిక భద్రత పథకాలలో భాగస్వామ్యం చేయడం కొరకు జరిగిన ఈ శిబిరానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డీబీఆర్సీ రిసోర్స్ ఆర్గనైజేషన్‌గా ఎంపిక ఆరు జిల్లాలో ఈ కృషిలో నిమగ్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 60మందికి పైగా వేస్ట్ పిక్కర్లు హెయిర్ పిక్కర్లు హాజరయ్యారని వారిలో అన్ని ఆధారాలు కలిగి ఉన్న వారిని నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ దాసరి నాగేశ్వరరావు, ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది, ఎం.మోహన్‌రావు, బి.తిరుమలరావు, వీర స్వామి వివిధ సచివాలయ శానిటరీ కార్యదర్శులు, డీబీఆర్సీ ప్రతినిధులు శ్రీలత, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పర్యాటకం పేరుతో కోట్లకు పడగలు

**- జోరుగా పేకాట స్థావరాలు ఏర్పాటులో రోజుకి 2 లకారాలు అందుకుంటున్న కొండ ఎవరు..?**


**- ఇతర రాష్ట్రాల నుండి చీరాల బీచ్‌కి క్యూ కడుతున్న జూదరులు, వేశ్యలు..?**

**- బడా నాయకునికి ఒక్కో రూముకి నెలకు రూ.900**

**- అన్నీ తెలిసిన అధికారుల మౌనం వెనుక మనీ కారం ఎంత..?**

**- ఒత్తిడిలు తట్టుకోలేక దాడులు చేయలేని అధికారులకు భరోసా ఎవరు..?**





**చీరాల రూరల్,మే27, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గం అనగానే నిన్నటి వరకు చీరల ప్రాముఖ్యత గుర్తుకొస్తుంది. కానీ నేడు చీరాల అనగానే పక్క రాష్ట్రాల నుండి వినిపించే మాట జూదం, జల్సా, విందు, పొందు, ప్రాముఖ్యత గాంచిన రిసార్ట్‌లలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు అంతా ఇంతా కాదు అని ప్రజల నుండి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇక్కడి రిస్టార్ట్‌లలో రూము కావాలి అంటే మూడు నెలలు ముందుగానే క్యూలో ఉండాలి లేదా జిల్లా అధికారుల రికమండేషన్ కావాలి. దీనికి కారణం ఏ జిల్లాలో ఏ రాష్ట్రంలో లేని అసాంఘిక కార్యకలాపాలకు పుట్టినిల్లుగా మారింది. నేడు చీరాల నియోజకవర్గ బీచ్. నియోజకవర్గ బడా నాయకునికి ఒక్కో రూముకు నెలకు రూ.900లు చొప్పున కప్పం కట్టాల్సిందే. మొత్తం రిసార్ట్‌లోని రూములు 800 పూనే. వీరితో పాటు అధికారులని ప్రసన్నం చేసుకోవాల్సిన పని మరో వైపు. రెవెన్యూ, పర్యావరణం, మెరైన్ మొదలగు శాఖల అనుమతులు లేకుండానే పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు ఒక వైపు అయితే ఇప్పటికే వెలిసిన రిసార్టులలో ఎన్నో అసాంఠిక కార్యకలాపాలకు నెలవుగా మారింది. నేడు చీరాల బీచ్ బాపట్ల జిల్లాలోని తీర ప్రాంతాలైన పర్యాటక ప్రదేశాలు రామాపురం, చీరాల, సూర్యలంక, మోటుపల్లి ప్రాంతాల సముద్ర తీరంతో పాటు మామిడి తోటలతో ఎంతో ఆహ్లాదకరంగా కనువిందు చేస్తున్న ప్రాంతాలను నేడు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మార్చారు. బకా కేటుగాళ్లు. పక్క రాష్ట్రాల నుండి వస్తున్న వారికి మాదకద్రవ్యాలు సైతం సమకూరుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత ఎనిమిది నెలల క్రితం వరకు నిత్యం సినిమా షూటింగ్‌లతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఈ ప్రాంతానికి సినిమా షూటింగ్‌లు చేసుకోలేక వెనుతిరిగి పోతున్న వైనం. దీని వలన గంగపుత్రులతో పాటు ఎంతో మంది జీవనోపాధికి మట్టి కొట్టాఉ. బడా వేశ్య బాబులు, తీర ప్రాంతంలో ఇంతటి వ్యవస్థ జరుగుతున్న సంబంధిత అధికారులు మిన్న కుండటం పట్ల చుట్టు పక్కల గ్రామస్తులు విస్తుపోతూ వారి వారి వాటా ఎంత ఉందో అని బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా తీర ప్రాంత పేదలు, గంగ పుత్రుల ఘోష గాంధీయుడికి తెలియునా నిన్నటి వరకు మామిడి తోటలలో నడిచిన లోనా బయట బాగోతం నేడు రిసార్టులకు మార్చిన కేటుగాళ్లు, ఎంట్రీ ఫీజు రూ.5000 క్షవరం చేసుకున్న వాడికి తిరిగి 2000 మందు, విందు, పొందు 24/7 యధేచ్ఛగా కోట్లలో జూదం. ఆయనకు మాత్రం రోజుకు రెండు లక్షలు నుండి మూడు లక్షలు పంపకం, ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని పర్యాటక ప్రాంతాన్ని సంఘ విద్రోహ శక్తుల నుండి విముక్తి చేసి చీరాల బీచ్ అభివృద్ధికి తోడ్పడతారని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కొనసాగింపు త్వరలో ..

## సైన్సు లేనిదే సమాజం లేదు

**- డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు - పుస్తక పరిజ్ఞానంతో మూఢనమ్మకాలు దూరం**

**- చీరాలలో జేవీవీ సైన్స్ పుస్తకాల ప్రదర్శన**



**చీరాల, మే27, ప్రభాతవార్త**

సైన్సు లేనిదే సమాజం లేదని ఆదిమానవుడు నేటి సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదిగాడంటే దానికి సైన్స్ మూల కారణమని హైమా హాస్పిటల్ ఎండీ డాక్టర్ గుంటపల్లి సుబ్బారావు అన్నారు. మంగళవారం స్థానిక గడియారస్తంభం సెంటర్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పుస్తకాలు పిలుస్తున్నాయి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు పుస్తకాలు చదవడం మానేశారని, పుస్తకాలు చదవడం వల్ల శాస్త్రీయ విజ్ఞానం అలవడుతుందన్నారు. మూఢ నమ్మకాలను వీడి సైన్స్‌పై పరిజ్ఞానాన్ని పెంచుకుని సమాజంలో మానవుడు మరింతంగా ముందుకు సాగాలని అందుకు ఇలాంటి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉంటే శాస్త్రీయ సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. జేవీవీ ఏర్పాటు చేసిన సైన్స్ పుస్తకాల పఠనం ద్వారా మూఢ్మనమ్మకాలను పారద్రోలవచ్చన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న కందుకూరి స్ఫూర్తితో ఉపాధ్యాయులు మేధావులు పుస్తకాలు చదవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ జ్ఞాన సంపాదనకు పుస్తకాలే సాధనాలన్నారు. నేటి సమాజంలో చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు ఆసక్తి కరంగా సైన్స్‌పై మరింతగా అవగాహన పెంచే పుస్తకాలన్నీ ఈ స్టాల్స్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు, మేధావులు పుస్తకాలు కొనుక్కొని అందులో ఉన్న విషయాలను ప్రజలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు భాస్కరరావు, డివిజన్ నాయకులు బిరుదు పిచ్చయ్య, హేమంత్ కుమార్, యుటీఎఫ్ బాపట్లజిల్లా సహాధ్యక్షులు బండి బిక్షాలు బాబు, మాల్యాద్రి, కుర్ర శ్రీనివాసరావు, లింగం జయరాజు, నారపరెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్‌లను తొలగిస్తాం

**- తహశీల్దార్ పార్వతి**



**వేటపాలెం, మే27, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామం నాయనపల్లి రెవెన్యూ గ్రామ సర్వే నెంబర్‌లో 461/1లో య 1.90 సెంట్లు ఆన్‌లైన్ భూములో వేసిన అక్రమ లేఅవుట్‌ను రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగించారు. లేఅవుట్ చుట్టు పాతిన రాళ్ళు తీసివేసి తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అక్రమ లేఅవుట్‌లను గుర్తించామని, అనుమతులు లేని లేఅవుట్లు తప్పక తొలగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీకాంత్, సర్వేయర్ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్, వీఆర్వో రఫీ, సుబ్బారావులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు

**- పలువురు నాయకులు రక్తదానం**



**తాళ్లూరు, మే27, ప్రభాతవార్త**

టీడీపీ మండల నేతలు కడపలో మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాలలో వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహానాడుకు తరలి వెళ్లారు. కాగా మహానాడు కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, విఠలాపురం నాయకులు సాగర్ రక్తదానం చేశారు. రక్తదాన శిబిరం కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, కమిటీ సభ్యులు దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు ప్రశంస పత్రాలు అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, నాయకులు పెద్ద కాలేషా వలి, రాచకొండ వెంకట్రావు, వెలుగు సుబ్బారావు, పిన్నిక రమేష్, పాశం సూరిబాబు, కైపు రామకోటిరెడ్డి, బొడ్డు హనుమారెడ్డి, కే.నాగార్జునరెడ్డి, కే.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరేశలింగం పంతులు చిరస్మరణీయులు



**తాళ్లూరు, మే27, ప్రభాతవార్త**

సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు తెలుగు వారు గర్వించదగిన మహోన్నత వ్యక్తి అని, తెలుగువారి మదిలో ఆయన చిరస్మరణీయులని ఎంపీడీఓ దారా హనుమంతరావు కొనియాడారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి సానికొమ్మి సత్యం, టీడీపీ నాయకులు శాగం కొండారెడ్డి, వైకాపా నాయకులు ఎం.బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప మహానాడులో గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మే27, ప్రభాతవార్త**





కడపలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన మహానాడు పండుగలో మన దర్శి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రక్తదాన శిబిరం నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, రాష్ట్రపార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అప్పగించిన ఆ బాధ్యత నిర్వహణలో నేను సైతం అంటూ నిమగ్నమై మంగళవారం ఉదయం నుండి ఆమె విధులను నిర్వహిస్తున్నారు. అక్కడ డాక్టర్‌గా సేవలందించడం చూస్తున్న పలువురు నేతలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని అభినందిస్తున్నారు. ఒక డాక్టరే వైద్య శిబిరానికి నిర్వహణ బాధ్యతను చేపట్టడంతో నేవలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో దర్శి నియోజకవర్గం తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, తాళ్లూరు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, టీడీపీ నాయకులు నవ్వులూరి విద్యాసాగర్ రక్తదానం చేశారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు ఉన్నారు.

## మహానాడుకి బయలుదేరిన ముండ్లమూరు మండలం టీడీపీ నాయకులు

**ముండ్లమూరు, మే27, ప్రభాతవార్త**



కడప జిల్లాలో మూడు రోజులు పాటు జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మంగళవారం ముండ్లమూరు మండలం నుంచి టీడీపీ నాయకులు బయలుదేరారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి మహానాడు కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగుతుందని, పేదలను ఆదుకునే పార్టీ టీడీపీ అని వారన్నారు. దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆదేశాల మేరకు ముండ్లమూరు మండలం నుండి మహానటి కార్యక్రమానికి టీడీపీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, డీసీ ప్రెసిడెంట్ కంచుమాటి శ్రీనివాసరావు, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, టీడీపీ నాయకులు జంపని శ్రీనివాసరావు, నవులూరి అంజయ్య, దామ కృష్ణ, ఎరసి వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

**దర్శి, మే27, ప్రభాతవార్త**



తెలుగుదేశం పసుప పండుగా పార్టీ మహానాడు కడప జిల్లాలో మూడు రోజుల పాటు జరుగుతున్న సందర్భంగా ఈ మహానాడుకి దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హాజరయ్యారు. ఈ మహానాడు లో తెలుగుదేశం పార్టీ విధి విధానాలు భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఈ మహానాడులో ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు నాయుడు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా నాయకులు సంగా తిరుపతిరావు, కనిగిరి తెలుగు యువత కార్యదర్శి తడికమల్ల సుబ్బారావు, కనిగిరి మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మానం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దర్శిలో ఆటిజం కేంద్రం మంజూరు

**దర్శి, మే27, ప్రభాతవార్త**



మానసిక ఎదుగుదల లోప కారణం తో జన్మించిన విద్యార్థులలో ఆటిజం అనే సమస్య ఎక్కువగా ఉండటం వలన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ఒక్కొక్క కేంద్రం చొప్పున మొత్తం 127 కేంద్రాలను మంజూరు చేసినట్లు జిల్లా సహిత విద్య సమన్వయకర్త పి.నాగేంద్రనాయక్, మండల విద్యాశాఖాధికారులు బి.రమాదేవి,కే.రఘురామయ్య తెలిపారు. ఆటిజం అనే సమస్యతో బాధపడుతున్న విద్యార్థులలో వారి ప్రవర్తనలో మార్పు తీసుకుని వచ్చుటకు మనకు దగ్గరలో ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ నందు ఆ ఆటిజం కేంద్రమును ప్రభుత్వం మంజూరు చేశారు. ఈ కేంద్రంను శాశ్వత బిల్డింగ్ కట్టుట కొరకు ఒక్కొక్క కేంద్రానికి 27.75 లక్షలు మంజూరు చేసినట్టు వారు తెలిపారు. ప్రస్తుతం మోడల్ స్కూల్ నందు ఒక రూమును పరిశీలించడం జరిగింది. ఈ కేంద్రానికి ఒక స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ నందు ఉపాధ్యాయుడు ఒకరు, ఇద్దరు రిసోర్స్ ఉపాధ్యాయులలో ఒకరు ఎమ్మెస్సీ సైకాలజీ చేసిన వారిని కూడా నియమిస్తారని వారు తెలిపారు. ఈ రోజు రిసోర్స్ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఇద్దరు ఆటిజం పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కేంద్రం యొక్క ఉపయోగం గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు, జి.సుబ్రహ్మణ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జూన్ 1 నుండి రేషన్ షాపు వద్దనే కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ

**గిద్దలూరు, మే 27, ప్రభాతవార్త**



ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి కార్డు దారులకు రేషన్ సరుకులను రేషన్ షాపు వద్దనే డీలర్లు పంపిణీ చేయాలని గిద్దలూరు తహశీల్దార్ ఎం ఆంజనేయరెడ్డి తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్లకు నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ ఆంజనేయరెడ్డి రేషన్ పంపిణీ గురించి డీలర్లను ఆదేశించారు. గిద్దలూరు పట్టణంలోని ప్రజలకు మీ ఏరియా పరిధిలోగల రేషన్ షాపుల వద్దకు వెళ్ళి 1వ తేదీ నుండి 15వ తేదీలోపుగా రేషన్ సరుకులు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ ఎస్ రామనారాయణరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి భాస్కరరావు, వీఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మహానాడుకు భారీగా తరలిన కనిగిరి కొత్తూరు టీడీపీ నాయకులు

**కనిగిరి, మే27, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి కనిగిరి పట్టణంలోని కొత్తూరు చెందిన టీడీపీ నాయకులు మంగళవారం భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి రవి, శ్రీకాంత్, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, రవి కుమార్ కృష్ణారెడ్డి, పిల్లి శ్రీనివాస్, తమ్మినేని నవీన్, అబ్బూల శ్రీను తదితరులు పాల్గొన్నారు. మహానాడులో పాల్గొనడం తమకు గర్వకారణమని నేతలు తెలిపారు. పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధి దిశగా వేదుతున్న చర్చలు, నాయకత్వం నుండి వస్తున్న దిశానిర్దేశం తామూ అనుసరించనున్నట్లు తెలిపారు.



# దర్శిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**దర్శి, మే27, ప్రభాతవార్త**



ఈనెల 28వ తేదీన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా దర్శిలోని స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో నందమూరి అభిమానుల సేవా సంఘం ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పుట్లూరు శివ వారి కుటుంబ సభ్యులను పిలిచి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అభిమాన సంఘ నాయకులు ధరణికోట పిచ్చయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దరణికోట పిచ్చయ్య, షేక్ మునీర్ భాష, అడపాల భూపతి నాయుడు, ఎస్‌డీ మోదిన్, ఆ చంటి, శివ రామకృష్ణ, జేపీ వెంకటరావు, నూకల హరికృష్ణ, ధరణికోట రామయోగి శ్రీను, డి.శ్రీను ఆర్డీ, సీహెచ్‌ఎస్ రత్నం, కారుమంచి బాలకాశిమ్, గంగవరపు కాశయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు తూకం, ధరలలో వ్యత్యాసాలు ఉంటే కఠిన చర్యలు

### - తహశీల్దార్ లక్ష్మీనారాయణ

**ముండ్లమూరు, మే27, ప్రభాతవార్త**



నిత్యవసర సరుకులను లబ్దిదారులకు సక్రమంగా అందజేయకపోతే అలాంటి రేషన్ దుకాణం డీలర్లపై కఠిన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయటం జరుగుతుందని తహశీల్దార్ ఎల్.లక్ష్మి నారాయణ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ ఒకటో తేదీ రేషన్ దుకాణాలను శుభ్రం చేసి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాని గ్రాండ్‌గా ప్రారంభోత్సవం చేయాలని సూచించారు. ఒకటో తేదీ నుండి ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 8 గంటల వరకు లబ్దిదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేయాలని, తూకం, ధరలలో వ్యత్యాసం ఉంటే అలాంటి వారిపై ఫిర్యాదులు వస్తే వారిని కఠినంగా శిక్షించి రేషన్ దుకాణం రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పీవీఎస్ఆర్ మూర్తి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను, డీలర్లు పాల్గొన్నారు.

# ఉరేసుకుని మహిళ మృతి

**దర్శి, మే 27, ప్రభాతవార్త**



దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామానికి చెందిన చెరుగూరి వెంకటరత్నం(30) అను ఆమె తన భర్త బాల సుందరరాజు సోమవారం రాత్రి ఆమెని అన్నం ఎందుకు వండలేదు అని అడిగినందుకు ఆమె మనస్థాపం చెంది క్షణికావేశంలో మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయింది. ఆమె తండ్రి ఇచ్చిన రిపోర్టు మీద దర్శి ఎస్సై మురళీ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమెకి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా అద్భుత ఔషధం

### - ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి

**రాచర్ల, మే 27, ప్రభాతవార్త**





మనిషి మానసిక ప్రశాంతతకు యోగా అద్భుత ఔషధం లాంటిదని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రాచర్ల ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా యోగాను ఆయుధంగా తీసుకోవాలన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతతోపాటు మంచి ఆరోగ్యం, ఉత్సాహం, ఉల్లాసం లభిస్తాయని అన్నారు. వివిధ రకాల సమస్యలతో మనిషి సతమతమవుతుంటాడని ఆ సమస్యలు అదిగమించాలంటే యోగా, వాకింగ్‌లాంటి వాటిని అలవాటుగా చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సెల్‌ఫోన్ వినియోగం ద్వారా ఒత్తిడి ఎక్కువ అవుతుంది తప్ప ప్రశాంతత ఉండదన్నారు. కాబట్టి ప్రతిఒక్కరు ఒత్తిడి కలిగించే సమస్యలన్నింటినీ పక్కనపెట్టి యోగాసనాలు, వాకింగ్‌లు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రతిఒక్కరు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి ఆరోగ్యం పొందేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఓవి ఎస్ కుమార్, రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు, మండలంలోని అన్ని పంచాయితీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలిన మండల తెలుగు తమ్ముళ్లు

**రాచర్ల, మే 27 ,ప్రభాతవార్త**





తెలుగుదేశంపార్టీ కడపలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 43వ మహానాడు కార్యక్రమానికి మండల తెలుగు తమ్ముళ్లు మంగళవారం భారీగా తరలివెళ్ళారు. తెలుగుదేశంపార్టీ అగ్రనాయకత్వం మహానాడు కార్యక్రమాన్ని ప్రతి ఏడాది ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా మహానాడు కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టి కడప జిల్లాలో ఈనెల 27వ తేదీ మంగళవారం నుండి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమవంతు పాత్ర పోషించేందుకు మహానాడు ను విజయవంతం చేసేందుకు మండల తెలుగు తమ్ముళ్లు ఆర్భాటంగా మండలం నుండి బయలుదేరారు. రాచర్ల నుండి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్ ఆధ్వర్యంలో పాలకవీడు గ్రామం నుండి జిల్లా బిసిసెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు మంగళవారం ప్రత్యేక వాహనాల్లో కడపకు బయలుదేరి వెళ్లారు. మహానాడుకు వెళ్లిన వారిలో తెలుగు తమ్ముళ్లు గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, యామా సంజయ్, పటాన్ సనావుల్లా ఖాన్, శిరిగిరి వెంకటపతి, ముత్తుముల రాజశేఖర్ రెడ్డి, దూదేకుల ఖాశిం సాహెబ్, పఠాన్ ఆఫీస్ ఖాన్ మాదిరి మనోహర్, పాలకవీడు నీటి సంఘం అధ్యక్షులు భూపని చిన్న సుబ్బయ్య, బి వినోద్ కుమార్, షేక్ అచ్చుకట్ల ఖాశింవలి, షేక్ మున్నా, చల్లా రామకృష్ణ, వెలకపాటి రవి, చిట్టెం సుబ్బయ్య, కుందేటి ఆశీర్వాదం, మహబూబ్ బాషా, కాశిరెడ్డి, సాయి కాశయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# గంజాయి కేసులో ఐదో నిందితుడు అరెస్టు

### - ఎస్సై కే.కమలాకర్

**ముండ్లమూరు, మే27, ప్రభాతవార్త**

ఫిబ్రవరి నెలలో ఈదర గ్రామంలో జరిగిన గంజాయి కేసులో నలుగురు నిందితులను సీఐ రామారావు, ఎస్సైలు అరెస్టు చేసి వారి వద్ద 5 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని జైలుకు పంపారు. ఆ గంజాయి కేసులో 5వ నిందితుడు నాగులూరి వెంకటేశ్వర్లు కుమారుడు సిద్దు ఉరఫ్ తిరుపతయ్య మంగళవారం ముండ్లమూరు తాళ్లూరు బస్టాండ్‌లోని వే బ్రిడ్జి కాటా వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. గంజాయి కేసులో 5వ నిందితుడైన సిద్దు అప్పటి నుండి దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడని, అరెస్టు చేసిన నలుగురు ముద్దాయిలను బెయిల్‌పై విడుదల చేయగా వారిని కలిసేందుకు వచ్చిన నాగులూరి సిద్దును ఎస్సై కే.కమలాకర్ తమ సిబ్బందితో అరెస్టు చేశారని తెలిపారు. గంజాయి కేసులో నిందితుడైన నాగులూరి సిద్దును అరెస్టు చేసిన సీఐ రామారావును, ఎస్సై కమలాకర్‌ను, పోలీసులు మహేష్, రవి శంకర్‌లను జిల్లా ఎస్పీ దామోదర్, డీఎస్పీ లక్ష్మీనారాయణ అభినందించారు.

## ఒత్తిడికి లోనుకాకుండా యోగాను ఆయుధంగా తీసుకోవాలి

**బేస్తవారిపేట, మే 27, ప్రభాతవార్త**





మనిషి ఒత్తిడికిలోను కాకుండా యోగాను ఆయుధంగా తీసుకోవాలని ఎంపిడిఓ ఏవి రంగనాయకులు అన్నారు. యోగాంధ్ర (మే27వ తేదీ నుండి 31వరకు) శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం బేస్తవారిపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రంగ నాయకులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు యోగాసాధన చేస్తూ ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ జితేంద్ర కుమార్, ఏపిఓ గురువర కుమార్, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,ఉపాధి హామీ టిఏలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన బిసి కార్పోరేషన్ ఈడి

**త్రిపురాంతకం, మే 27, ప్రభాతవార్త**








మండల కేంద్రమైన త్రిపురాంతకంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ముందుగా అక్కడి కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో కుట్టుమిషన్ నేర్చుకొనుచున్న మహిళలతో మాట్లాడారు. వారు నేర్చుకున్న విషయాల గురించిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈడి వెంకటేశ్వర్లు వారితో మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడానికే ప్రభుత్వం అన్ని విధాలుగా కృషిచేస్తుందని అన్నారు. ఒకొక్కరికి రూ.5వేల చొప్పున శిక్షణకు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. కుట్టుమిషన్ శిక్షణ అనంతరం నేర్చుకున్న విషయాలపై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి నూతన కుట్టుమిషన్ అందించడం జరుగుతుందని అన్నారు. దీనితోపాటుగా సర్టిఫికేట్ ప్రభుత్వం ద్వారా వారి కేటగిరిలో లోన్ అందించి ఆర్థికంగా ఎదిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యోగాంధ్రలో భాగంగా అందరు యోగా చేయాలని, తెలియని వారు నేర్చుకోవాలని సూచించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం కుట్టుమిషన్ శిక్షణ అందిస్తున్న నాగమణితో మాట్లాడుతూ తక్కువ శాతం హాజరు నమోదు అవుతుందని హాజరు కాని వారి వివరాలు సంబంధిత అధికారికి తెలపాలని సూచించారు. హాజరు కాని వారు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ రాజ్ కుమార్, విస్తరణ అధికారి రామసుబ్బయ్య, పంచాయితీ కార్యదర్శి నారాయణ రెడ్డి మరియు సచివాలయాల సిబ్బంది ఉన్నారు.

## వీరభద్రాపురంలో నీటి కుంటలోపడి యువకుడు అనుమానాస్పద మృతి

### - మృతి చెందిన యువకుడు ఆదిత్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో టాపర్ విద్యార్థి







**యర్రగొండపాలెం రూరల్, మే 27, ప్రభాతవార్త**

మార్కాపురం రోడ్డు ఎలకచెట్టు సమీపంలోని జాతీయ రహదారి రెస్టురూమ్ ఎదురు ఓ రైతు పొలంలో నిర్మించుకున్న నీటికుంటలో అలేటి అఖిల్ (22) అనుమానాస్పదంగా మృతిచెందాడు. యర్రగొండపాలెం మండలం వీరభద్రాపురం గ్రామానికి చెందిన ఈ యువకుడు ఆధిత్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతూ ఇటీవలే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విడుదలైన ఫలితాలలో 927మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచాడని తెలుస్తుంది. యర్రగొండపాలెం పట్టణంలోని ఎలక చెట్టుదాపులోని జాతీయ రహదారి వారికి చెందిన రెస్టురూమ్ దగ్గర నిర్మిస్తున్న చర్చి నిర్మాణపు పనులు చేస్తూ అక్కడే పొలంలో ఓ రైతు నిర్మించుకున్న నీటి కుంటలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దీంతో చేతికందివచ్చిన కుమారుడు ఇలా అనుమానాస్పదంగా మృతిచెందడంతో మృతుని కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్సై చౌడయ్య తమ సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని నీటి కుంటలో ఉన్న అలేటి అఖిల్ మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తమ కుమారుడు మృతిచెందిన విషయం తెలియడంతో బంధువులు వీరభద్రాపురం నుంచి యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వద్దకు చేరుకున్నారు. చదువుల తండ్రి మా కుమారుడంటూ ఆర్తనాధాలతో రోధించారు. అయితే ఈ మృతిపై తల్లిదండ్రులు, బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఎవరో తమ కుమారుడిని చంపేసి నీటికుంటలో పడేశారని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీరభద్రాపురం గ్రామానికి చెందిన అలేటి అఖిల్ కళాశాల చదువులు చదువుతూ మధ్యమధ్యలో కూలిపనులకు పోతుంటాడని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల సెలవులు కావడంతో ఇలా యర్రగొండపాలెం పట్టణంలో బేల్దారి కూలి పనులు చేస్తూ రోజు వీరభద్రాపురం గ్రామానికి వస్తూ ఉంటాడని చెబుతున్నారు. రోజువారీగానే పనుల నిమిత్తం ఉదయం వీరభద్రాపురం నుంచి యర్రగొండపాలెం చేరాడు. మధ్యాహ్నం ఇలా మృతి చెందడం ఏమిటని తల్లి రోధిస్తూ ప్రశ్నిస్తుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కడపలో మొదలైన టిడిపి మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, మే 27, ప్రభాతవార్త**



కడపలో మొదలైన టిడిపి మహానాడు సంబరాల పండుగలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తన సహచర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్‌లతో కలిసి ఆయన మహానాడు కార్యక్రమంలో హాజరయ్యారు. ఆయన వెంట నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో యోగా, ఏరోబిక్స్‌పై అవగాహన కార్యక్రమం

**చీరాల, మే27, ప్రభాతవార్త**



స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో సీఏటీసీ-4 ఎన్సీసీ క్యాంపులో భాగంగా మంగళవారం ఎన్సీసీ క్యాడెట్స్‌కు యోగా, ఏరోబిక్స్ సాధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా యోగాపై అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ కూడా జూన్ 21న మన రాష్ట్రానికి ముఖ్య అతిధిగా విచ్చేసి యోగా కార్యక్రమంలో పాల్గొనబోతున్న విషయం ప్రాధాన్యతను కలిగించుతుంది. కార్యక్రమంలో పెద్దగంజాం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వైభవాని, డాక్టర్ శ్రీనివాస్, అలాగే సెంటెన్స్ స్కూల్‌కు చెందిన ఎన్సీసీ క్యాడెట్, నేషనల్ యోగా అవార్డు గ్రహీత గొర్ల పార్థసారధి, కళాశాల పీడీ, ఎన్సీసీ అధికారి గొర్ల గోపి ఆధ్వర్యంలో క్యాడెట్స్‌కు శిక్షణ అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమానికి సుబిధార్, మేనేజర్ నజీర్ అహ్మద్, మేజర్ బీఎస్ఆర్‌కే రాజు, బిహెచ్ఎం రమేష్, పి.సురేష్, టి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఫాతిమా, దివ్య తదితరులు హాజరయ్యారు. ఎన్సీసీ క్యాడెట్స్ సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.



28-5Pg5exC.qxd:28-5Pg5exC.qxd 01/01/01 8:54 AM Page 1



# రాష్ట్రపతిపాలన సైతం మణిపూర్‌లో విఫలం



## గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలి

**ఇంపాల్, మే 27:** ప్రభుత్వరంగ సంస్థ ఆధ్వర్యంలోనడుస్తున్న బస్సులపై రాష్ట్రంపేరును తుడిచేస్తే అడిగే దిక్కులేదని, రాష్ట్రపతి పాలన విధించినప్పటికీ మణిపూర్‌లో శాంతియుత వాతావరణం ఏర్పడలేదని,రాష్ట్రం, కేంద్రం రెండూ కూడా విఫలం అయ్యాయని మణిపూర్ పిసిసి చీఫ్ కీషమ్ మేఘచంద్ర ఆరోపించారు. రాష్ట్రంలో శాంతినెలకొల్పడంలో రాష్ట్రపతి పాలన పూర్తిగా విఫలం అయిందన్నారు. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లాను వెంటనే కేంద్రం రీకాల్‌చేయాలని డిమాండ్‌చేసారు. ఫిబ్రవరి 13న కేంద్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించింది. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ రాజీనామాచేయడం, సుదీర్ఘకాలంగా రాష్ట్రంలో హింస అట్టుడికిపోవడంతో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. రాష్ట్ర అసెంబ్లీ కాలపరమితి 2027 వరకూ ఉన్నప్పటికీ సస్పెండ్‌చేసి రాష్ట్రపతి పాలన విధించారు. తన సోషల్‌మీడియా పోస్టులో కీషమ్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్‌ప్రభుత్వం మణిపూర్‌లో ఇప్పటికే రెండేళ్లుగా విఫలం అయిందని, రాష్ట్రపతి పాలనలో కూడా కేంద్రం మణిపూర్‌లో విఫలం అయిందన్నారు. వాంగ్‌ఖెమ్ ఎమ్మెల్యేకూడా అయిన పిసిసి చీఫ్ ప్రధానిమోడీ సైతం మణిపూర్‌పై దృష్టిపెట్టలేదని, ఇప్పటివరకూ పర్యటించలేదని హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామాచేసి మణిపూర్ గవర్నర్‌ను రీకాల్ చేయాలని డిమాండ్‌చేసారు. గడచిన కొన్ని రోజులుగా రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తడంతో పిసిసి చీఫ్ స్పందించారు. గతవారం ఒక ప్రభుత్వ బస్సు ముందుభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తొలగించడంతో హింస మళ్లీ ప్రజ్వరిల్లింది. 20వ తేదీ జరిగిన ఈసంఘటనపై గవర్నర్ క్షమాపణలు చెప్పాలని ఆందోళన కారులు డిమాండ్‌చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది గ్వాల్టాబి చెక్‌పోస్టువద్ద బస్సును నిలిపి వేసారు. డిఐపిఆర్ సిబ్బందిని ఆ బస్సు పైభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తెల్లకాగితంతో మూసేయాలని ఆదేశించారు. ఉఖ్రుల్ జిల్లాలోని షిరూయి లిలీ వేడుకలకు వెళుతున్న జర్నలిస్టుల బస్సుపై సెక్యూరిటీసిబ్బంది నిర్బంధంగా రాష్ట్రం పేరుతొలగించారన్నారు. గవర్నర్ స్వయంగా మణిపూర్ పదం తొలగించాలని సూచించడం వల్లనే ప్రభుత్వ రవాణా బస్సుపై ఈ పేరు తొలగించారని వారు తీవ్రనిరసన తెలిపారు. ఆరుకిలోమీటర్లమేర మానవహారం నిర్మించి తమ నిరసనను తెలిపారు. ఇంపాల్ ఎయిర్‌పోర్టు నుంచి కీసమ్‌పట్‌వరకూ ఈ మానవహారం రిగింది. గవర్నర్ హెలికాప్టర్‌పై రాజ్‌భవన్‌కు వెళ్లడంపైనా పిసిసిచీఫ్‌ఘాటు విమర్శలుచేసారు.




## రక్షణరంగానికి అధునాతన ఐదోతరం యుద్ధవిమానం

### 2030నుంచి తయారీకి ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ రెడీ

**న్యూఢిల్లీ, మే 27:** భారత్ రక్షణరంగంలోకి ప్రతిష్టాత్మకమైన ఐదోతరం యుద్ధవిమానం వస్తోంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వివిధ పారిశ్రామికసంస్థల భాగస్వామ్యంతో ఈ అధునాతన యుద్ధవిమానాన్ని తయారుచేసింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచేలా ఈ అధునాతన మధ్య తరహా యుద్ధ విమానం (ఎఎంసిఎ)ను రూపొందించాలని అనుమతించారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఎడిఎ)ఈరంగ పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ యుద్ధవిమానం రూపొందిస్తున్నట్లు రక్షణరంగ అధికారులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లోకూడా వీటి తయారీకి అనుమతివ్వాలని రక్షణశాఖ భావిస్తోంది. కంపెనీలు స్వతంత్రంగాను, లేదా జాయింట్ వెంచర్లు, లేదా కన్సార్టియమ్‌ల తరహాలో రూపొందించుకోవచ్చని, బిడ్డరు మాత్రం భారతీయ కంపెనీ అయిఉండాలని, భారత చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని రక్షణశాఖ తెలిపింది. ఏరోస్పేస్ రంగంలో ఆత్మనిర్భర్‌భారత్‌ను సాధించే దిశగా ఈ యుద్ధ విమానం తయారీ ఉంటుందని రక్షణరంగం భావిస్తోంది. ఎడిఎ ఇందుకోసం ముందు ఆసక్తి ఉన్న పార్టీల దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ జారీచేస్తుంది. రక్షణమంత్రిత్వశాఖలో ఎడిఎ ఒక స్వతంత్ర ప్రతిపత్తికలిగిన వ్యవస్థ కావడం, యుద్ధవిమానాల తయారీలో నైపుణ్యం ఉండటంతో ఈ సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త 5వ జెన్ యుద్ధవిమానం రూపొందుతోంది. అధునాతన ఆయుధాలను సైతం తీసుకెళ్లే సామర్థ్యంతో ఈ యుద్ధవిమానం ఉంటుంది. భారతీయ వాయుసేన అవసరాలకు తగినట్టుగా నిర్మిస్తారు. 2030 తర్వాతనుంచి ఈ విమానాల తయారీ ప్రారంభిస్తారు. మెరుపుదాడులు, అతిసమీపంనుంచి దాడులు, స్వింగ్‌రోల్ వంటివి ఈ విమానం ప్రత్యేకతలు. అంతేకాకుండా భావితరం క్షిపణులు కూడా ఈ విమానంలో తీసుకెళ్లేవిధంగా ఏర్పాట్లు ఉంటాయి. కేవలం అమెరికా, రష్యా,చైనాలు మాత్రమే ఇప్పటి వరకూ ఐదోతరం యుద్ధవిమానాలు రూపొందించాయి. ఈ విమానం రెండి ఇంజన్ల మధ్యతరహా మల్టీరోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా పనిచేస్తుంది. 25 టన్నుల బరువుతో అధునాతన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతుంది.



## భారత్‌తో శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధమే

### ఇరాన్ పర్యటనలో పాక్‌ప్రధాని షెహబాజ్

**టెహ్రాన్, మే 27:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ మరోసారి శాంతిచర్చలు ప్రస్తావించారు. భారత్‌తో శాంతి చర్చల గురించి ప్రస్తావిస్తూ కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం వంటి దీర్ఘకాలిక సమస్యలపై భారత్‌తో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వెళ్లారు. ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో సమావేశమయ్యారు. ఈ క్రమంలో సంయుక్త విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మా పొరుగు దేశంతో (భారత్) శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నాం. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కూడా ఇండియాతో మాట్లాడటానికి మేము సిద్ధం. పాక్ శాంతిని కోరుకుంటున్నదని శాంతి చర్చల ద్వారా ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తాం. భారత్ నిజంగా శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటున్నట్లైతే శాంతి చర్చల ప్రతిపాదనలకు అంగీకరించాలని షెహజాజ్ షరీఫ్ అన్నారు. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమకు అప్పగిస్తేనే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఇతర సమస్యల కోసం శాంతి చర్చలకు షెహబాజ్ పిలుపునివ్వడం గమనార్హం. భారత్, పాకిస్థాన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణకు ఇరాన్ మద్దతును ప్రకటించిదని ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తెలిపారు.

## పహల్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లా కేబినెట్ సమావేశం



**శ్రీనగర్, మే 27:** పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూకలు జరిపిన దాడి తర్వాత జమ్ముకాశ్మీర్ పర్యాటక రంగానికి విఘాతం కలిగింది. ప్రత్యేకించి పహల్గాంకు యాత్రీకులు పూర్తిగా రావడం మానేసారు. దీనితోపాటు కాశ్మీర్‌లోని దాల్‌లేక్ ఇతర పర్యాటక ప్రాంతాలన్నీ కూడా మూతపడుతున్నాయి. పర్యాటక రంగమే ప్రధాన జీవనాధారంగా కొనసాగే కాశ్మీర్‌లో ఈరంగం పరిపుష్టంచేసేందుకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యేక కసరత్తులు చేపట్టారు. దక్షిణకాశ్మీర్‌లోని పహల్గాంలోనే తన కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. తద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు పూర్తి రక్షణ ఉంటుందని, భద్రత కల్పిస్తారన్న నమ్మకం పెంచేందుకే ఈచర్యలు తీసుకుంటున్నట్లు ఆయన సన్నిహితులు చెపుతున్నారు. పహల్గాంలోని పర్యాటక వ్యాపారంచేసేవారితోకూడా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు కలిసిచర్చలుజరిపారు. ఏప్రిల్ 22 దాడి తర్వాత లోయలో పర్యాటకం ఎలా వృద్ధిచేయాలన్న అంశంపై వారినుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. మంగళవారం కేబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందన్న విశ్వాసం పెంపొందించినట్లవుతుందని ఒమర్ మంత్రివర్గం భావిస్తోంది. ఇప్పటివరకూ శ్రీనగర్, జమ్ముల్లో మాత్రమే జరిగే కేబినెట్ సమావేశాలు మొట్టమొదటిసారి బయటి ప్రాంతం అయిన పహల్గాంలో జరుగుతోంది. పహల్గాంలో దాడి తర్వాత పర్యాటకులందరూ ఎవరిప్రాంతాలకు వారు వెళ్లిపోయారు. శ్రీనగర్ ఇతరప్రధాన ప్రాంతాల్లో హోటళ్లు ఖాళీ అయిపోయాయి. దక్షిణకాశ్మీర్, సోనామార్గ్, గుల్మార్గ్ వంటి ప్రాంతాల్లో ఆతిథ్యరంగం పూర్తిగా అడుగంటిపోయింది. మంగళవారం కేబినెట్ సమావేశం తర్వాత బుధవారం ఉత్తరకాశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో అత్యున్నత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి, కేబినెట్‌మంత్రులు, సిఎం సలహాదారు, ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వశాఖల అధిపతులు, సీనియర్ సివిల్ పోలీస్ అధికారులు ఈసమావేశంలో పాల్గొంటారు. ఇలాంటి సమావేశం వల్ల కొంతమేలు జరుగుతుందని అక్కడి వ్యాపారులు చెపుతున్నారు. సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే తన్వార్ సాదిక్‌మాట్లాడుతూ ప్రజలవద్దకే ప్రభుత్వం అన్న రీతిలో ఈసమావేశాలు నిర్వహిస్తున్నారనిదీనివల్ల ప్రజల్లో మరింతనమ్మకం పెరుగుతుందన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌పై బిఎస్‌ఎఫ్ విడియో

### 2.2 కిలోమీటర్లు దూసుకుపోయి ధ్వంసంచేసాం: బిఎస్‌ఎఫ్ ఐజి శశాంక్ ఆనంద్

**శ్రీనగర్, మే 27:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను త్రివిధదళాలు సమన్వయంతో ధ్వంసం చేశాయి. కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించి ఉగ్రమూకల పనిపట్టాయి. ఇక ఆపరేషన్‌కు సంబంధించిన దృశ్యాలను మన బలగాలు గత కొన్ని రోజులుగా ఎక్స్ వేదికగా షేర్ చేస్తున్నాయి. తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ శత్రుదేశాలకు స్ట్రాంగ్ మెసేజ్ ఇస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ వివరాలను వివరిస్తూ.. తాజాగా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కూడా ఆ తరహా విడియోని పంచుకుంది. అందులో మూడు టెర్రర్ లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసినట్లు చూపించింది. ఈ మేరకు పాక్‌లో 2.2 కిలోమీటర్ల దూరం చొచ్చు కెళ్లి ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు ఖచ్చితమైన దాడులను నిర్వహించారు. పాక్ ఆర్మీ పోస్టులపై కూడా దాడిచేసి ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను జమ్ము ఫ్రాంటియర్ బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ విడుదలచేసారు. మే 9, 10 తేదీల మధ్య రాత్రి సరిహద్దు సమీపంలో లష్కరే తోయిబాకు చెందిన లూని ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ను నాశనం చేశాం. ఆర్ఎస్ పురా సెక్టార్‌కు ఎదురుగా ఉన్న మస్త్‌పూర్ అనే మరో లాంచ్‌ప్యాడ్‌ను కూడా ధ్వంసం చేశాం. భారత దళాల దాడులతో పాక్ రేంజర్లు అక్కడి నుంచి పారిపోయారని జమ్ము ఫ్రాంటియర్‌లోని బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నారు.

## జార్ఖండ్‌లోఎన్‌కౌంటర్.. మావోయిస్టు కీలకనేత హతం

**రాంచి, మే 27:** జార్ఖండ్‌పరిధిలోని పలాము మహుదానంద పంచాయితీపరిధిలో 12 గంటల పాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు టాప్ నాయకుడు తులసి భూయాన్‌ను భద్రతా దళాలు మట్టుపెట్టారు. రాత్రి ఏడుగంటలకు ఆ కాల్పులు ప్రారంభించారు. సోమ, మంగళ వారాల్లోకూడా కొనసాగాయి. మావోయిస్టు నాయకుడి మృత దేహంతోపాటు సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్ కూడా అక్కడ రికవరీచేసుకన్నారు. 15 లక్షల రివార్డు ఉన్న మావోయిస్టునేత నితేష్ యాదవ్‌కు కూడా బుల్లెట్ గాయాలయినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు ఆరుడజన్ల కేడర్లకు నితీష్ యాదవ్ నేతృత్వం వహిస్తు న్నాడు. సంజయ్ గోద్రామ్‌కూడా వీరిలో ఉన్నాడు. ఆతని తలపైనా 10 లక్షల రివార్డుఉంది. ఇపుడు నితేష్ జార్ఖండ్, బీహార్ పోలీసు లకు సవాల్‌గా మారడంతో పోలీసులు నిరంతర గాలింపుచేపట్టారు. గడచిన 15ఏళ్లనుంచి ఆతనికోసం వేట ప్రారం భించారు. నితేష్‌యాదవ్ ఆతని స్క్వాడ్ మహుదానర్‌పికెట్ వద్ద ఉన్నట్లుతేలింది. మేజర్ మావోయిస్టు కార్యాకలాపాలకు శ్రీకారంచుట్టారని తెలియడంతోనే పలాము ఎస్పీ రిష్మారమేషన్‌గాలింపు ముమ్మరం చేసారు. జార్ఖండ్ జాగ్వార్ సిఆర్‌పిఎఫ్‌లతో జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. గాలింపులో బలగాలకుతారసపడిన మావోయిస్టులు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు ప్రారంభించారు. రెండు రోజులపాటుజరిగిన ఈ కాల్పుల్లో తుల్సి భూయాన్ అనే సీనియర్‌నేత హతమయినట్లు ప్రకటించారు. ఎన్‌కౌంటర్ తర్వాతకూడా గాలింపు చేపట్టారు. ఇపుడు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం మావోయిస్టులకు సురక్షిత హబ్‌గా కొనసాగుతోంది. దీనిసమాచారం పూర్తిగా తెలుసుకున్నదళాలు ఆప్రాంతంచుట్టుముట్టాయి. బీహార్, జార్ఖండ్‌లకు సరిహద్దుల్లో ఉన్న ఈప్రాంతంలో నక్కిన మావోయిస్టులు పలాములో ఆపరేషన్ పూర్తిచేసి ఇక్కడే దాక్కునేవారని తేలింది.


## కర్ణాటకలో ఇద్దరుబిజెపి ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు



**బెంగళూరు, మే 27:** ఇద్దరు బిజెని ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ నియమాలను ఉల్లంఘించారనే కారణంతో బిజెపి వారిపై వేటు వేసింది. కర్ణాటకకు చెందిన ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, ఎ శివరామ్ హెబ్బర్ ఆరేసి ఏళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఈ ఏడాది మార్చి 25న ఆఇద్దరు ఎమ్మెల్యేలకు పార్టీ షాకాజ్ నోటీసులు ఇచ్చిందని, ఆ నోటీసులకు వారు సమాధానాలు ఇచ్చారని, వారిచ్చిన సమా ధానాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతనే వారిపై బహిష్కరణ వేటు వేశామని బిజెపి కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని, దానిపై షాకాజ్ నోటీసు ఇచ్చినా వారి నుంచి సరైన సమాధానం రాలేదని, అందుకే ఆ ఇద్దరిపై బహిష్కరణ వేటు వేశామని పేర్కొంది.

## బీహార్ సరిహద్దుల్లో నేపాల్ డ్రోన్లు

### హై అలర్ట్‌ప్రకటించిన ప్రభుత్వం



**పాట్నా, మే 27:** భారత్‌నేపాల్ సరిహద్దు జిల్లాల్లో డ్రోన్లు ప్రవేశించడంతో బీహార్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. సుమారు 15 నుంచి 20 వరకూ డ్రోన్లు నేపాల్ గగనతలం నుంచి బీహార్‌లోకి ప్రవేశించి ముందురోజు రాత్రి చక్కర్లు కొట్టాయి. కమల్లా సరిహద్దు పోస్టుపరిసరాల్లో సుమారు 40 నిమిషాలపాటు ఈ డ్రోన్లు చక్కర్లుకొట్టాయి. మధుబని జిల్లాలో నేపాల్‌సరిహద్దు ఉంది. 15నుంచి 20 డ్రోన్లు కొంత సామగ్రితో వస్తున్నట్లుగా కనిపించాయని, కమ్లా సరిహద్దు చెక్‌పోస్టువద్ద రాత్రి 7.30 నుంచి 8 గంటలప్రాంతంలో తిరుగాడ ి నట్లు ఎస్పెస్పీ వివేక్ ఓఝా చెప్పారు.మళ్లీ తిరిగి నేపాల్‌వైపు వెళ్లిపోయాయయని, బీహార్‌లో తిరిగిన తర్వాత నేపాల్ సరిహద్దుల్లో పశ్చిమ, తూర్పు ప్రాంతాలకు ఇవి వెళ్లినట్లు గుర్తించామన్నారు. దీనితో దర్భంగా ఎయిర్‌ఫోర్స్, ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లకు సమాచారం అందించామని, వెంటనే హై అలర్ట్‌కూడా ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి హైఅలర్ట్ కొనసాగుతున్నదన్నారు. ఈడ్రోన్లు నిత్యంజరిగే విన్యాసాల్లో భాగంగా వచ్చాయా అన్నదానిపై ఆరాతీస్తున్నారు.ఇదే విషయమై సమగ్ర దర్యాప్తు ప్రారంభించామని డిప్యూటి కమాండంట్ ఓఝా తెలిపారు. సరిహద్దుల్లో తీవ్రస్థాయి తనిఖులుచేస్తున్నామని ఎస్‌హెచ్ఒ రాకేష్‌కుమార్ తెలిపారు. పోలీస్ జాగిలాలను కూడా ప్రవేశపెట్టామని, స్కానింగ్‌మెషిన్లుకూడా పనిచేస్తున్నట్లు తెలిపారు.

### పాక్‌వైపునుంచి పేలుడు సామాగ్రిని తీసుకోబోయి

## అనుమానిత బబ్బర్‌ఖల్సా సానుభూతిపరుడు మృతి

**అమృత్‌సర్, మే 27:** పాకిస్తాన్ కేంద్రంగాపని చేస్తున్న బబ్బర్‌ఖల్సాతో లింకులు ఏర్పాటుచేసుకుని డ్రోన్లద్వారా వచ్చే పేలుడు పదార్థాలను స్వాధీనంచేసుకునే యత్నంలో సామగ్రి పేలి ఒక వ్యక్తిచనిపోయాడు. మజీతారోడ్డు బైపాస్‌లోని డీసెంట్ అవెన్యూకాలనీలో ఈసంఘటన జరిగింది. పోలీసులకు ముందుగానేసమాచారం అందడంతో ఆతని ఆచూకీతోపాటు మరికొందరు ఆతని సన్నిహితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు. పాకిస్తాన్ మద్దతు ఉన్న ఉగ్రగ్రూపుతో మృతునికి సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. పోలీస్, ఫోరెన్సిక్ సిబ్బంది ఈ పేలుడు పదార్థం తీవ్రతను మదింపుచేస్తున్నారు. పేలుడు తీవ్రతకు మృతుడి రెండుచేతులు కూడా భుజాల వరకూ కాలిపోయాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఈ ప్రాంతంలో భారీ పేలుడు శబ్దం వినిపించిందని, దీనితో స్థానికులంతా ఆప్రాంతానికి వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సదర్ పోలీస్‌స్టేషన్ నుంచి సిబ్బంది, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు ఆప్రాంతానికి వెళ్లాయి. సిసిటివి ఫుటేజిని కూడా స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించినా ఫలితంలేదు. చనిపోయినట్లుధృవీకరించారు. అమృత్‌సర్ రూరల్ ఎస్ఎస్‌పి మణీందర్‌సింగ్ మాట్లాడుతూ తీవ్ర గాయాలకులోనయి ఈ వ్యక్తి వివరాలను ప్రస్తుతం ఆరాతీస్తున్నట్లు చెప్పారు. డ్రోన్లద్వారా వచ్చిన పేలుడు సామగ్రిని తీసుకునేందుకు వచ్చి ఉంటాడని,ఆ సామగ్రిని తీసుకోవడంలో అజాగ్రత్తవల్లపేలిపోయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నామని, అయితే ఈ కన్‌సైన్‌మెంట్ పాకిస్తాన్‌నుంచే వచ్చిందని కూడా ఆయన సందేహం వ్యక్తంచేసారు. బోర్డర్‌రేంజ్ డిఐజి సతీందర్‌సింగ్‌మాట్లాడుతూ ఐఎస్ఐ మద్దతున్న బబ్బర్‌ఖల్సా ఈ సంఘటన వెనుక ఉన్నట్లు తెలుస్తోందని, ప్రాంతంలో శాంతికి భగ్నం కలిగించే కుట్రలుచేస్తోందని తెలిపారు. ఈ సంఘటనలో గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రవాదుల ప్రమేయం లేదని, ఈ వ్యక్తి తుక్కు వ్యాపార డీలర్‌అని పాత బాంబు మెటల్ వేస్ట్‌ను నిర్వీర్యం చేసే క్రమంలో కూడా ఇలాంటివి జరుగుతాయన్నారు.

## జ్యోతి మొబైల్స్‌నుంచి 12 టెరాబైట్ల డేటా రికవరీ



**న్యూఢిల్లీ, మే 27:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఇక ఈ కేసు దర్యాప్తు ముమ్మురంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఆమె ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో డిలీట్ అయిన సమాచారాన్ని దర్యాప్తు అధికారులు రికవరీ చేస్తున్నారు.సుమారు 12 టెరా బైట్ల డేటాను రికవరీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జ్యోతి మల్హోత్రాకు చెందిన మూడు ఫోన్ల నుంచి 12 టెరా బైట్ల డేటాను స్వాధీనం చేసుకున్నాం. రికవరీ చేసిన డిజిటల్ డేటాను పరిశీలిస్తున్నాము. ఆమె ల్యాప్‌టాప్‌లోని డేటాను ఇంకా పరిశీలించాల్సి ఉందని సీనియర్ పోలీసు అధికారిని ఊటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వచ్చాయి. అదే విధంగా జ్యోతి మల్హోత్రా నాలుగురు పాకిస్థానీ నిఘా ఏజెంట్లతో నేరుగా సంప్రదింపులు జరిపినట్లు కూడా తేలింది. వీరిలో ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌ను సందర్శించినప్పుడు పరిచయమైన డానిష్, అహ్సన్, షాహిద్ ఉన్నారు. దీంతో పాక్ భద్రతా సంస్థలో వీరి పాత్ర గురించి అధికారులు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పాక్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పాకిస్థాన్ పర్యటనలో అక్కడి అధికారులు ఆమెకు రాచమర్యాదులు చేసారు. లాహోర్‌లోని అనార్కలీ బజార్‌ని సందర్శించిన సమయంలో యూట్యూబర్‌కు ఏకంగా ఆరుగురు గన్‌మెన్లు ఏకే 47తో భద్రత కల్పించినట్లుగా తేలింది. స్కాట్లాండ్‌కు చెందిన ఓ యూట్యూబర్ వీడియోతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జ్యోతికికల్పించిన సెక్యూరిటీని చూసి స్కాట్లాండ్ యూట్యూబర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'కాలమ్ అబ్రాడ్' అనే యూట్యూబర్ స్కాటిష్ పౌరుడు కాలమ్ మిల్ గత మార్చి నెలలో పాక్‌లో పర్యటించారు. లాహోర్‌లోని ప్రసిద్ధ అనార్కలీ బజార్‌లో తిరుగుతుండగా.. అక్కడ కొందరు తుపాకులతో కనిపించారు. వారి చొక్కాలపై 'నో ఫియర్' అని రాసి ఉంది. స్కాటిష్ యూట్యూబర్ విడుదల చేసిన తాజా వీడియోలో ఆయన పాకిస్థాన్‌లోని అనార్కలి బజార్‌లో జ్యోతి మల్హోత్రాతో మాట్లాడుతున్నారు. ఇందులో ఆమె 'మొదటిసారి పాకిస్థాన్ వచ్చారా' అంటూ కల్లమ్‌ను ప్రశ్నిస్తున్నది. 'లేదు ఇది ఐదోసారి' అంటూ ఆయన సమాధానమిచ్చారు. తాను ఇండియన్‌ను అంటూ ఆమె పరిచయం చేసుకుంది. అయితే పాకిస్థాన్ ఆతిథ్యం గురించి జ్యోతిని కల్లమ్ ప్రశ్నించగా గొప్పగా ఉందంటూ ఆమె సమాధానమిచ్చింది. అయితే ఆమె వెంట ఆరుగురు సాయుధులైన పోలీసులు ఉండడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన చెప్పుకొచ్చాడు.

## కారులోనే కుటుంబం ఆత్మహత్య!

### కోట్ల రూపాయల్లో అప్పు, వ్యాపారంలో నష్టాలు



**చండీఘర్, మే 27:** కోట్లరూపాయల్లో అప్పులు పేరుకుపోవడం, వ్యాపారంలో నష్టాలు పెరిగిపోయి ఒక కుటుంబం మొత్తం కారులోనే ఆత్మహత్యకు పాల్పడింది.ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌కు చెందిన కుటుంబం హర్యానాలోని పంచకుల వద్ద రాత్రివేళ ఈ ఆత్మహత్యకు పాల్పడింది.

కుటుంబంమొత్తం విషరసాయనాలు సేవించి కారులోనే ఆత్మహత్యచేసుకున్నారు. పంచకుల సెక్టార్ 27వద్ద పార్కుచేసిన కారులో మొత్తం అందరూ విగతజీవులై పడి ఉన్నారు. వెనుక అద్దాలను ఒక టవల్‌తో కవర్‌చేసారు. కారును లోపలినుంచే లాక్‌చేసారు. ఆరోడ్డున పోయే పాదచారులు అనుమానం వచ్చి తొంగిచూస్తే లోపల స్పృహతప్పి పడి ఉన్న వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణ స్పందన వాహనాలు వెంటనే స్పాట్‌కు వచ్చాయి. కారులో ఏడుగురు ఉన్నట్లు గుర్తించి వారంతాకూడా స్పృహలో లేనట్లు గుర్తించారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

పంచకులలో భాగేశ్వర్‌ధామ్ ఏర్పాటుచేసిన హనుమాన్‌కథను వీక్షించేందుకు వారంతా బయలుదేరినట్లు తేలింది. కార్యక్రమం ముగిసాక వారంతా డెహ్రాడూన్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఈ ఆత్మహత్యలకు పాల్పడినట్లు తేలింది.

42 ఏళ్ల ప్రవీణ్ మిట్టల్; తండ్రి దేశ్‌రాజ్ మిట్టల్, ఆయన భార్య, ప్రవీణ్ భార్య,మరో ముగ్గురుచిన్నారులు, ఇద్దరుటీనేజి కుమార్తెలు, ఒక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలింది. ఈ కుటుంబానికి టూర్స్ ట్రావెల్స్ బిజినెస్ ఉంది. ఈవ్యాపారం విపరీత నష్టాల్లో ఉన్నట్లు తేలింది. పోలీసులువచ్చిన తర్వాత కూడా వారిలో మిట్టల్ ఒక్కటే కొన ఊపిరితో ఉన్నాడు. తీరా ఆసుపత్రికి తీసుకెళ్లాక చనిపోయినట్లు తేలింది. చేతిరాతతో రాసిన లేఖను కారునుంచి స్వాధీనంచేసుకున్నారు. పంచకుల డిప్యూటి కమిషనర్ హిమానరది కౌశిక్, లా అండ్ ఆర్డర్ డిసిపి అమిత్ దహియాలు ఆ ప్రాంతానికిచేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఆరుగురిని ఓజాస్ ఆసుపత్రికితీసుకెళ్లారు. అయితే అప్పటికే వారు చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. మరో వ్యక్తిని సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆతడిని కూడా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రాథమికంగా ఇదొక ఆత్మహత్యకేసుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలే ఈ ఆత్మహత్యకు కారణమని గుర్తించారు. పంచకులలో నివసిస్తూ వ్యాపారం నిర్వహించారు.

తొలినాళ్లలో ఆర్థికంగా సజావుగానే సాగిన తర్వాత డెహ్రాడూన్‌కు వెళ్లిన తర్వాతనుంచి వ్యాపారం నష్టాల్లో నడిచింది. దీనితో కోట్లరూపాయలు అప్పు పేరుకుపోయింది. మృతదేహాలను సివిల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

28-05Pg6exHMNWJQE.qxd:28-05Pg6exHMNWJQE.qxd  01/01/01  9:52 AM  Page 1



# మహిళల భద్రతకు 'శక్తి వాట్సప్ నంబర్' 79934 85111 : డిజిపి హరీష్ కుమార్ గుప్తా




"శక్తి వాట్సప్ నంబర్" 79934 85111ను ఆవిష్కరిస్తున్న డీజీపీ హరీష్ కుమార్ గుప్తా,ఐజీపీ రాజకుమారి

**విజయవాడ, మే, 27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు, చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీసుకొచ్చిన"శక్తి" యాప్ అత్యంత ప్రజాదరణ పొందింది. తాజాగా మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' శక్తి వాట్సప్ "నంబర్ ..79934 85111.. అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. మంగళవారం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా "శక్తి వాట్సప్ నంబర్" ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరు కాల్ (వీడియో, నార్మల్ కాల్), మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. 24గంటలు ఈ నంబర్ అందు బాటులో ఉంటుందని తెలిపారు. సాంకేతికత సహాయంతో మహిళలు చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ వాట్సాప్ వినియోగం అత్యంత సులభ మన్నారు."ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' శక్తి వాట్సప్‌ను వినియో గించుకోవాలన్నారు. కచ్చితంగా శక్తి యాప్‌తో పాటు,మహిళలు విధిగా తమ మొబైల్ లో ఈ శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవలసిందిగా ఐజీపీ బి. రాజకుమారి కోరారు.ఆపదలో ఉన్న ఆడపిల్లలకు శక్తియాప్, వాట్సాప్ ద్వారా సమాచారం అందిన క్షణాల్లో సహాయక చర్యలు ప్రారంభమవు తాయ న్నారు. లైంగిక వేధింపులు, ఇతరసంద్భాల్లో నిందితుల ఆట కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీదేవి రావు పాల్గొన్నారు.

# గోదావరి దుర్ఘటనలో ఏడు మృతదేహాలు లభ్యం

## ఒక మృతదేహం కోసం ఇంకా గాలింపు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 27 ప్రభాతవార్త** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని లంక వద్ద గోదావరి నదిలో జరిగిన ప్రమాదం ఒక విషాద గాథగా మారింది. శేరిలంకలో ఒక శుభకార్యానికి వచ్చి సరదాగా గడిపేందుకు గోదావరిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పటివరకు ఏడుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఒక్కొక్కరి మరణం వెనుక ఒక్కో విషాద కథ దాగి ఉంది. ఈ దుర్ఘటన యావత్ రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మండపేటకు చెందిన పులపాక రోహిత్ అనాథ. తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ, తాతయ్యల వద్ద తన చెల్లెలితో కలిసి పెరిగాడు. కుటుంబానికి చేదోడుగా ఉండేందుకు రైస్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోహిత్ మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న అతని చెల్లెలిని ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు. అండగా ఉంటాడనుకున్న అన్నను కోల్పోయిన ఆమె రోదన హృదయాలను పిండేస్తోంది. కాకినాడకు చెందిన పాష్టరు కుమారులు సబ్బితి పాల్ అశోక్ , క్రాంతి కిరణ్ ఈ దుర్ఘటనలో గల్లంతయ్యారు. వీరిలో పాల్ మృతదేహం లభ్యమవగా, క్రాంతి కోసం గోదావరిలో ఇంకా గాలిస్తున్నారు. కళ్లెదుటే ఇద్దరు కుమారులు ప్రమాదంలో చిక్కుకోవడంతో ఆ తండ్రి గుండె వేదన వర్ణనాతీతం. ఒక కుమారుడి మృతదేహం లభ్యం కాగా, మరొక కుమారుడి జాడ కోసం ఎదురుచూపులు ఆయనను క్షణక్షణం కుంగదీస్తున్నాయి. కాకినాడకు చెందిన తాతిపూడి నితీష్ కుమార్ తన చదువు తండ్రికి భారం కాకూడదని భావించాడు. అందుకే గ్రాఫిక్ డిజైన్ కోర్సు నేర్చుకుని, సంపాదించిన డబ్బుతో తన కాలేజీ ఫీజును స్వయంగా చెల్లించుకునేవాడు. కష్టపడి చదివి మంచి భవిష్యత్తును అందుకోవాలనుకున్న నితీష్ ఇక లేడన్న వార్తను అతని తండ్రి జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇద్దరు కుమార్తెలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి, కుమారుడిని మంచి ప్రైవేటు కళాశాలలో చేర్పించానని తమ కుటుంబానికి, తన సోదరీమణులకు అండగా ఉంటాడని ఆశించానని ఆయన రోదిస్తూ తెలిపాడు. ఇక ఐ.పోలవరం మండలం యర్రగరువుకు చెందిన వడ్డి మహేష్, రాజేష్‌లు అన్నాతమ్ముళ్లు. వీరి బంధం మరణంలోనూ వీడలేదు. ఇద్దరి మృతదేహాలు ఒకేచోట లభ్యమవడంతో ఆ కుటుంబ సభ్యుల దుఃఖానికి అంతులేదు. భీమనపల్లిలోని ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ ఎనిమిది, తొమ్మిదవ తరగతులు చదువుతున్న ఈ అన్నదమ్ములు ఇక లేరన్న వార్త ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఒకేసారి ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల వేదనను ఊహించటం కూడా కష్టం.

# ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల ప్రవేశాల ఫీజుల ఖరారు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రైవేటు స్కూల్స్‌లో విద్యా హక్కు చట్టం కింద అనుమతించే 25 శాతం విద్యార్థుల ప్రవేశాల ఫీజు నిర్ణయ కమిటీ ప్రాథమికంగా ఖరారు చేసింది. ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం కింద కల్పించే ప్రవేశాలకు ఫీజులను నిర్ణయించేందుకు ప్రభుత్వం ఇటీవల కొన్ని ప్రైవేటు యాజమాన్యాలతో కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో సమావేశమైంది. దీనికి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సమగ్రశిక్షా అభియాన్ ఎస్పీడీ బి.శ్రీనివాసరావు హాజరయ్యారు. కొన్ని యాజమాన్యాల అభ్యర్థన మేరకు ఫీజుల్లో స్వల్ప మార్పులు చేశారు. స్టార్ రేటింగ్ ప్రకారం చెల్లింపులను నిర్ణయించారు. స్టార్ 1 లో 95 స్టార్ 2లో 3420 స్టార్ 3 లో 5730 స్టార్ 4 లో 708 పాఠశాలలు ఉండగా స్టార్ 5లో ఒక్క పాఠశాలా లేదు. స్టార్ 1 లో ఉన్నవాటికి ఒకటో తరగతికి రూ.7500 ఐదో తరగతికి 10500 స్టార్ 2 ఒకటో తరగతికి రూ.12 వేలు, ఐదో తరగతికి రూ.13900 స్టార్ 4 లో ఒకటో తరగతికి రూ.15 వేలు, ఐదో తరగతికి రూ.17 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఫీజుల డబ్బులను నేరుగా పాఠశాలల బ్యాంకు ఖాతాలకు జమ చేసే అంశాన్ని పరిశీలిస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు హామీ ఇచ్చారు. ప్రభుత్వ బడుల్లో ఒక్కో విద్యార్థిపై చేస్తున్న ఖర్చును గరిష్ట ఫీజుగా నిర్ణయించి ప్రైవేట విద్యా సంస్థలకు చెల్లించాలని కొని యాజమన్యాలు సూచించాయి. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై చేస్తున్న వ్యయం తక్కువగా ఉంటే దాన్ని లేదా ఆయా విద్యాసంస్థల తక్కువ ఫీజును చెల్లించాలని డిమాండ్ చేశాయి. గత ప్రభు త్వంలో విద్యాహక్కు చట్టం కింద ప్రవేశాలు పొందిన విద్యార్థుల ఫీజులను సక్రమంగా చెల్లించడం లేదని గత ప్రభుత్వం ప్రవేశాల ఫీజుల చెల్లింపునకు ఇచ్చిన జిఒలున్నాయన్నారు.

# కడప గడపలో గర్జించిన తెలుగు తమ్ముళ్లు

**కడప, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి** మహానాడు వేదికగా జరిగిన పసుపుపండుగ సందర్భంగా కడప గడపలో తెలుగుతమ్ముళ్లు గర్జించారు. పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరిం చుకుని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రులు, తమదైన శైలిలో రెచ్చిపోయారు. తమ అధినేత పార్టీ కీర్తిస్తేనే ప్రతిపక్ష పార్టీపై నిప్పులు చెరిగారు. పౌరుషాల గడ్డ కడప అడ్డాలో తమ సత్తా చాటేందుకు మహానాడు వేదికను ఎంచుకున్నారు. మాజీ సిఎం జగన్ ఇలాక కడపలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సందడి చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ఆ పార్టీ కేడర్‌తో కడప నిండిపోయింది. నగరం ఎటుచూసినా స్వాగత కటౌట్లు, తోరణాలు, జెండాలతో నిండ ిపోయింది. నగరమంతా పసుపుమయమైంది. 2024 ఎన్నికల్లో సాధించిన మహా విజయాన్ని మహానాడులో స్మరించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల వరకు స్తబ్ధతగా ఉన్న తెలుగుదేశం పార్టీకి నూతనోత్సాహం వచ్చింది.

# మూల్యాంకనం కుంభకోణం కేసులో మరో కీలక సూత్రధారి కోసం పోలీసుల వేట

**విజయవాడ,మే 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో మరో కీలక సూత్రధారి రఘు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హాయ్‌ల్యాండ్‌లో ఏర్పాటు చేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్‌సైన్ సంస్థ తీసుకొచ్చిందని...వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై అధికారులు మధును ప్రశ్నించారు. సమాధానం చెప్పకుండా విషయం దాటవేశారు. ఆ 40 మందిని తమ సంస్థ లోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని మధు తెలిపారు. దీంతో రఘు కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. కాగా గ్రూప్-1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులును రెండో రోజు విచారించారు. అయితే విచారణలో పీఎస్ఆర్ దాటవేత ధోరణి ప్రదర్శించారు. ఒక్క ప్రశ్నకూ ఆయన సూటిగా సమాధానం చెప్పలేదు. ఎక్కడా తప్పు జరగలేదని, నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకే ప్రయత్నించారు. ఈ కేసుల్లో నిందితులుగా పీఎస్ఆర్.మధుసూధన్‌ను కూడ పోలీసులు విచారించారు. సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టినట్లుగా ప్రచారం జరుగుతుంది.అయితే ఆ దిశలో వారి సహకరించలేదని విచారణాధికారులు వ్యాఖ్యానించినట్లు సమాచారం .మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామనిఅనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు...ఎ1,ఎ2 మధ్య సంబంధం,పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరినీ వేర్వేరు గదుల్లో ఉంచి విచారించారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. దీంతో రెండు రోజుల కస్టడీ ముగియడంతో ఇద్దరినీ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి...అక్కడి నుండి విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.కాగా ఎపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో ముగ్గురు కమీషన్ ఉదో ్యగుల పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిని కూడ ఈ కేసులో నిందితులుగా చేర్చేందుకు సిద్ధమవుతున్నారు. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం కేసులో మాజీ ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్సార్ ఆంజనేయులుతో పాటు క్యామ్‌సైన్ సంస్థ ప్రతినిధి మధును పోలీసులు విచారించారు.జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో క్యామ్‌సైన్ సంస్థకు పనులు అప్పగించడంపై పోలీసులు ఆరా తీశారు. గ్రూప్-1 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే సమయంలో కోర్టు వివాదాలు తలెత్తడంతో వాటిని హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం చేశారనే దిశలో పోలీసు విచారణ జరిగిందంటున్నారు. రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు ఈ ఏడాది నవంబర్ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు ఈ ఏడాది నవంబర్ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర సిఐడి మాజీ చీఫ్ సంజయ్ వృత్తిపరమైన అంశాలతో సహా అభియోగాలు ఎదుర్కొంటున్నారు.

# నెలరోజుల్లో కొత్త అక్రెడిటేషన్లు - జర్నలిస్టులకు ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ హామీ

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే నెల రోజుల్లో గా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా చెప్పారు. అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా గారిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్సు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్లను రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందన్నారు.



కొత్త అక్రిడేషన్‌లు ఇవ్వాలంటూ ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందిస్తున్న ఏపీయూడబ్ల్యూజే నేతలు

# అమరావతి నిర్మాణ నేపథ్యంలో చండీగఢ్‌లో సిఆర్‌డిఎ బృందం పర్యటన !

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి వసతుల కల్పనలో భాగంగా సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు నేతృత్వంలోని అధికారుల బృందం చండీగడ్‌లో పర్యటించింది. నిర్మాణ పరంగా మెరుగైన పద్ధతులపై అవగాహన పెంచుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ల బృందంతో కలిపి తొలుత చండీగఢ్‌లోని జ్యుడీషియల్ అకాడమీని అధికారులు సందర్శించారు. అక్కడి ఆదునిక మౌలిక సదుపాయాలు గెస్ట్‌హౌస్ సౌకర్యాలు కార్యాచరణ విధివిధానాలపై అధ్యయనం చేశారు. అమరావతిలో అత్యాధునిక జ్యుడీషియల్ అకాడమీ నిర్మించాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు దాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్‌కు వెళ్లి చండీగఢ్ నగర అభివృద్ధి కార్పొరేషన్ పనితీరు పాలనా విధానాలు , పౌర కేంద్రీకృత సేవల గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖల హెడ్ ఆఫీస్ భవనాలు ప్రఖ్యాత రోజ్ గార్డెన్ వంటి వి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కూనరెడ్డి కన్నబాబు మాట్లాడుతూ ఈ పర్యటనలోతాము పరిశీలించిన అనేక విషయాలు ప్రపంచ స్థాయి పట్టణ ప్రణాళిక పాలనా ప్రమాణాలు అనుగుణంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్‌కెమెరాతో నిఘా

**తిరుపతి,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి పరిసరాలు నేరనియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు చేపడుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సత్ఫలితాలదిశగా ఉంది. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో తిరుపతినరగంలోనేగాక శివారుప్రాంతాలు, కాలనీల్లో రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలనియంత్రణ, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచేందుకు వీలుగా అధునాతన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచుతున్నారు. ప్రతిరోజూ రాత్రివేళ 8గంటల నుండి వేకువజామున 5గంటల వరకు ఈ డ్రోన్‌లు నగరంపైనేగాక శివారుప్రాంతాల్లోపై ప్రత్యేక నిఘా ఉంచి,ఎక్కడైనా వాహనాలు ఆగిపోయినా, మద్యం సేవిస్తున్నా, రోడ్లపై అనుమానితులు తచ్చాడుతున్నా వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్‌కు సమాచారం చేరవేస్తుంది. ఆయా పరిధిలోని బీట్ పోలీసులు క్షణాల్లో అక్కడకు చేరుకుని పట్టుకునే వీలుకలిగింది. ఇలా సోమవారం అర్ధరాత్రి తిరుచానూరు పోలీసుస్టేషన్ పరిధిలో 150 అడుగుల బైపాస్‌పై ఆనుకుని ఉన్న దామినేడు ఇందిరమ్మకాలనీ ఖాళీప్రదేశంలో హిజ్రాలు అటుగా వెళుతున్న వాహనాలను ఆపి ఇబ్బందిపెడుతున్న దృశ్యాలను రాత్రిడ్రోన్‌కెమెరా చిత్రీకరించింది. వెంటనే ఆ ప్రాంతంలో రాత్రిగస్తీలో ఉన్న పోలీసులు అక్కడకు వెళ్ళి వారిని ప్రశ్నించారు. రాత్రివేళ ఇలాంటి ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చ రించి పంపారు. వాహనదారులును ఇటుగా వెళ్ళేవారిని ఇబ్బందిపెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# రాష్ట్రంలో యధేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన

**వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావ్**

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగు తోందని, దళితులపైన దాడులు కామన్‌గా మారాయని, వారిపై పోలీసుల అరాచకాలు కొనసాగుతున్నాయని వైయస్సా ర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడాల్సి న పోలీసులే వాటిని కాలరాస్తున్నారన్న ఆయన, తెనాలిలో దళిత, మైనారిటీ యువకులపై థర్డ్ డిగ్రీ దారుణం అని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన స్పష్టం చేశారు. ంక్షేమానికి అర్థం చెప్పిన వైయస్ జగన్ పాలన:2019-24 మధ్య జగన్, తన పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి నిజమైన నిర్వచనం చెప్పి, దేశానికే ఆద ర్శంగా నిల్చారన్నారు.

# తిరుమల సమాచారం

## కపిలతీర్థంలో పిత్రుదేవతల పిండప్రదానం షెడ్లను ఏర్పాటు చేయండి

### - టిటిడి ఇఒకు రెడ్డీస్ భారత్ అసోసియేషన్ వినతి



**తిరుపతి,మే 27ప్రభాత వార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో అమావాస్య,సంక్రాంతి రోజుల్లో పితృదేవతలకు పిండప్రదానం చేయడానికి బ్రాహ్మణులకు, భక్తులకు శాశ్వత షెడ్లు ఏర్పాటుచేయాలని రెడ్డీస్‌భారత్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు మంగళ వారం టిటిడి ఇఒ జె.శ్యామలరావును కలసి వినతిపత్రం అందజేశారు. పితృదేవతలకు అమావాస్యరోజుల్లో తిరుపతి నగరప్రజలేగాక యాత్రికులు కూడా పిండప్రదాన సమర్పణ బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య జరిపించడం హిందువుల సంప్రదాయం. అత్యంత పవిత్రమైన ఈ కార్యక్రమాన్ని కపిలతీర్థం వద్ద కనీస మౌళిక సదుపాయాలు లేక రోడ్లపై కూర్చుని బ్రాహ్మణులు నిర్వహిస్తుండటం శుభంకాదన్నారు.కపిలతీర్థం వద్ద శాశ్వతషెడ్లు నిర్మించి, నీటిసౌకర్యం ఏర్పాటుచేయాలని రెడ్డీస్‌భారత్ అసోసియేషన్ ప్రతినిదులు నవీన్‌కుమార్‌రెడ్డి, దుగ్గాండ్ల పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మునీశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మబ్బుశ్రీమన్నారాయణ తదితరులు ఇఒను కలసి విజ్ఞప్తి చేశారు. కపిలతీర్థంలోని ఆంజనేయస్వామి ఆలయం ముందుభాగంలోగానీ, అటవీశాఖ అతిధిగృహం ప్రాంగణంలో ,అలాగే తిరుపతి మంచినీళ్ళగుంట వద్ద, గోవిందరాజస్వామి పుష్కరిణి వద్ద ఇలాంటి శాశ్వతషెడ్లు ఏర్పాటుచేసి అసౌకర్యం కలగకుండా చూడాలని ఇఒను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారని నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం



**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటే మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని, అన్నీ మంచి జరుగుతుందని ప్రముఖులు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేకలో సినీనిర్మాత దిల్‌రాజు కుటుంబంతో కలసి, ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అనుచరులు, కర్నాటక మంత్రి శివరాజ్ తుంగడగి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. సినీపరిశ్రమలో వివాదాల వేళ దిల్‌రాజు మంగళవారం ఉదయం మరోసారి దేవదేవుడ్ని దర్శించుకోవడం ప్రత్యేకత.

## ప్రత్యేక అలంకరణలో గంగమ్మ కటాక్షం



**తిరుపతి,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్య గుంట గంగమ్మ మంగళవారం కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. గంగమ్మజాతర ముగిసిన రెండోమంగళవారం మరు జాతరలో భాగంగా వేకువజామున ఆలయ అర్చకులు అమ్మవారికి పాలు, పెరుగు,తేనె, పసుపు,కుంకుమ, చందనం, కొబ్బరినీళ్ళతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బంగారు కిరీటంతో అలంకరించి ఆలయంలోపల పూర్తిగా కరెన్సీనోట్లతో మాలలుగా తయారుచేసి ప్రత్యేకంగా అలంకరించారు. తాతయ్యగుంట గంగమ్మను మంగళవారం ఉదయం దర్శించుకున్న భక్తులకు ఆలయ ఇఒ ఎ.జయకుమార్, అర్చకులు చక్కటి ఏర్పాట్లుచేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏడవమైలు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పటిష్ట భద్రత

### - అలిపిరి మార్గం 'చిరుతరహిత' ప్రాంతంగా బయోఫెన్సింగ్

**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తుల భద్రతకు మరింతగా కఠిన చర్యలు తీసుకునే దిశగా టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు.అలిపిరి కాలినడక మార్గంతోబాటు రెండు ఘాట్‌రోడ్లను "చిరుతరహిత"ప్రాంతాలుగా చేయడానికి బయో ఫెన్సింగ్, కెమెరా ట్రాప్‌లు, నైట్‌గన్స్, హైఫ్లాష్‌టార్చ్‌లు, పెప్పర్‌స్ప్రేలు వినియో గించాలని నిర్ణయించారు.శేషాచలంలో కాలినడక మార్గాల్లో,ఘాట్‌రోడ్లలో మానవ, వన్యప్రాణుల ఘర్షణ నివారణ చర్యలు తీసుకునేందుకు మంగళవారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధ్యక్షతన టిటిడి ఇఒ శ్యామలరావు (వర్చువల్), వన్యప్రాణివిభాగం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌కృష్ణమూర్తి, సిఎఫ్ఒ సెల్వం, డిఎఫ్ఒ వివేక్‌ఆనంద్, టిటిడి డిసిఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఒలు సోమన్నారాయణ, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్,విఎస్ఒ సురేంద్రతో తిరుమలలో గోకులం విశ్రాంతి భవనంలో సమీక్షసమావేశం జరిగింది. అలిపిరి మెట్లమార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయింపు, ఎప్పటికప్పుడు ఆరోగ్యవిభాగం ద్వారా చెత్తతొలగింపు, నడకమార్గంపై నిరంతరం సంయుక్తడ్రైవ్, నిషేధిత ఆహారపదార్థాల అమ్మకంపై దుకాణాదారులకు ఆంక్షలు, అవగాహన కల్పించాలని, అలిపిరి మెట్ల మార్గంలో 2.5కిలోమీటర్లు ఏడవమైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పటిష్టభద్రత, నిఘాపై ప్రత్యేక దృష్టి, దీర్ఘకాలిక చర్యలపై అటవీశాఖ సహకారం వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ప్రతినెలా సమావేశమై పటిష్టమైన చర్యలు తీసుకునేదిశగా చూడాలని తెలిపారు.


## భక్తులరద్దీతో వెంకన్న దర్శనానికి 18గంటలు



**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపుకు చేరుకొంటుండటంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు భారీగా కొనసాగుతున్నారు. గత వారంరోజులుగా తిరుమలలో భక్తులరద్దీ విపరీతంగా ఉంది. టిటిడి అధికారులు కూడా అందుకు తగ్గట్లు ఏర్పాట్లుచేసి వీలైనంత త్వరగా దర్శనం చేయించేందుకు చూస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్ ఆలయంలో తోపులాటలేకుండా క్యూలైన్ల నిర్వహణ చేస్తున్నారు. గత వారంరోజులుగా తిరుమల భక్తజనసంద్రంగానే మారింది. మంగళవారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల రెండు కిలోమీటర్లు క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 18గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 30వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

28-05Pg7exHMNWJQEGVC.qxd:28-05Pg7exHMNWJQEGVC.qxd 01/01/01 9:55 AM Page 1





ప్రజావాణీలో చిన్నారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఇటలీ మహిళ

## మైస్కూల్ నిర్వాహకులపై స్థల యజమాని దౌర్జన్యం

### ప్రజావాణిలో ఇటలీ మహిళ దరఖాస్తు, స్పందించిన చిన్నారెడ్డి,దివ్య

**హైదరాబాద్ (బేగంపేట), మే 27,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25లో స్థలాన్ని లీజుకు తీసుకుని నిర్వహిస్తున్న మై స్కూలు ఇటలీ విద్యా సంస్థ ప్రాంగణంలో స్థల యజమాని రోనక్ యార్ ఖాన్ అతని అనుచరులు దౌర్జన్యం చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటలీకి చెందిన ఎన్నారై డాక్టర్ వల్లూరు అపర్ణ మంగళవారం సీఎం ప్రజావాణీలో ఫిర్యాదు(దరఖాస్తు) చేసారు. ఆమె ఇచ్చిన దరఖాస్తుపై స్పందించిన ప్రజావాణీ ఇంచార్జి డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవ రాజన్‌లు వెంటనే సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి అపర్ణ ఇచ్చిన దరఖాస్తుపై ఎండార్స్‌మెంట్ చేసారు. బాధితురాలికి న్యాయం చేయాలని సైబరాబాద్ సీపీకి సూచించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వల్లూరు అపర్ణ 35సంవత్సరాల కిందట యూకేలో డిగ్రీ,పీజీ ,పీహెచ్‌డీ పూర్తి చేసి ఇటలీకి చెందిన ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ పెప్పోను వివాహం చేసుకుని ఇటలీలో స్థిరపడ్డారు. మాతృదేశంపై మమకారంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో డాక్టర్ అపర్ణ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ హైదరాబాద్‌లో మై స్కూల్ ఇటలీ విద్యాసంస్థను నెలకొల్పాలని రోనక్ యార్‌ఖాన్‌కు చెందిన ఎకరం స్థలాన్ని 2027వరకు లీజు అగ్రిమెంట్ చేసుకుని స్కూలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండగా స్థల యజమాన్ని వెంటనే ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నాడంటూ ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వివాదంపై ఇప్పటికే మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. అయినప్పటికీ దాడులు చేయడం, బెదిరిస్తుండటంతో మంగళవారం ప్రజావాణీలో డా.చిన్నారెడ్డి, దివ్యలకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు వల్లూరు అపర్ణ తెలియజేసారు.

**ప్రజావాణికి 247 దరఖాస్తులు**

మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి మొత్తం 247దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 31దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 55దరఖాస్తులు,మున్సిపల్‌శాఖకు సంబంధించి 16దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 14దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం 57దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 58దరఖాస్తులు,ప్రవాసీప్రజావాణీకి 12దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.

## జూన్ 2ను ఘనంగా నిర్వహించాలి

### బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే27:** జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.

## సైబర్ నేరస్తులకు బ్యాంకు ఖాతాలు అందజేస్తున్న నేరగాళ్ల పట్టివేత

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** విదేశాల్లో వున్న బడా సైబర్ నేరస్తులకు భారత్‌లో పలు చోట్ల బ్యాంకు ఖాతాలను అందజేస్తున్న ఇద్దరు నేరగాళ్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీకి చెందిన విజయ్ మిశ్రా, నోయిడాకు చెందిన రితీష్ సింగ్‌లు కొంతకాలంగా విదేశాల్లో వుంటున్న బడా సైబర్ నేరగాళ్లక భా రత్‌లోని పలు నగరాలలో ఆయా ప్రాంతాల లో నివసించే బీదా బిక్కి జనంతో పరిచయాలు పెంచుకుని, వారి పేరిట బ్యాంకుఖాతాలు తెరిచి పాస్ పుస్తకాలు, ఎటిఎం కార్డులను తీసుకునేవారు. ఈ క్రమంలో అమాయకులకు కొంత నగదు ఇచ్చే వారు. వీరు సమకూర్చిన బ్యాంకు ఖాతాల సహకారంతో విదేశాల్లోని సైబర్ నేరగాళ్లు భారత్‌లోని అమాయకులను మోసం చేస్తున్నారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న సిటీ సైబర్ క్రైం పోలీసులు విజయ్ మిశ్రా, రితీష్ సింగ్‌లను ఢిల్లీ లో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు రిమాండుకు పంపారు. నిందితుల నుంచి పెద్ద ఎత్తున నకిలీ పాన్ కార్డులు, ఆ ధార్ కార్డులు, సిం కార్డులు, డెబిట్ కార్డులను జప్తు చేశారు.

## ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు: ఎసిబి డిజి హెచ్చరిక

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఎసిబి అధికారుల పేరిట ప్రభుత్వ ఉద్యోగులను ఎవరైనా బెదిరించినా. డబ్బులు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ విభాగం డిజి విజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాకు ప్రకటన విడుదల చేస్తూ నకిలీ ఎసిబి అధికారుల భరతం పడతామని వెల్లడించారు. ఎసిబి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులను డబ్బులు డిమాండ్ చేయరని, బెదిరించరని ఆయన తెలిపారు. కొందరు మోసగాళ్లు నకిలీ ఎసిబి అధికారుల పేరిట వసూళ్లకు పాల్పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా టేకులపల్లి పోలీసు స్టేషన్‌లో ఓ నకిలీ ఎసిబి అధికారి పట్టుబడితే అతనిపై కేసునమోదు చేశామని విజయ్‌కుమార్ తెలిపారు. ఎసిబి అధికారుల పేరిట ఎవరుఫోన్ చేసిన వెంటనే 1064కు ఫోన్ చేయాలని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా వుంచుతామని ఎసిబి డిజి తెలిపారు.

## జూన్ 3 నుంచి ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 42,832 మంది దరఖాస్తు, 150 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు: ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 3 నుంచి రాష్ట్రంలో 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లను విడుదల చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు రాష్ట్రంలో 42832 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 26,286మంది, బాలికలు 16,546మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రంలోని 150పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. విద్యార్థులకు సంబంధించిన హాల్‌టిక్కెట్లు, ముద్రిత నామినల్‌రోల్స్ రాష్ట్రంలోని పాఠశాలలకు పంపించారు. విద్యార్థులు తమహాల్‌టిక్కె ట్లను సంబంధితపాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి పొందవచ్చని, అలాగే హాల్‌టిక్కెట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్‌కార్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని కృష్ణారావు తెలిపారు.

## కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

### ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్ మాట అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలని ఫిషర్‌మెన్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో అజ్ఞాని కెటిఆర్ అంటూ మండిపడ్డారు. రాత్రి తీసుకున్న డ్రగ్స్‌తో తెలంగాణ భవన్‌లో కూర్చొని మాటలు మాట్లాడుతున్నాడన్నారు. డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అన్న ఛాలెంజ్‌కి భయపడ్డ కెటిఆర్‌కు రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

తెలంగాణ సమాజాన్ని పది సంవత్సరాలు పీల్చుకొని తిన్నారన్నారు. మీ సోదరి కవిత దయ్యం అనే పదం నీ గురించా, నీ మామ గురించా మీకే తెలియాలన్నారు. వైఎస్సాఆర్‌ని ఆదర్శంగా తీసుకొని రేవంత్ రెడ్డి స్వర్ణయుగం లాగ తెలంగాణను పాలిస్తున్నాడని అన్నారు.

## రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్,మే 27 ,ప్రభాతవార్త:** యువత రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. రూ.లక్షలోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం రోజు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు తెలిపారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే..మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు.

## సామాజిక ఉద్యమంగా 'వనమహోత్సవం': మంత్రి సురేఖ



**హైదరాబాద్,మే 27,ప్రభాతవార్త:** వనమహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని అటవీ పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమాలపై మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విస్తరింప చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతుందన్నారు. గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో..అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటినట్టు మంత్రి గుర్తుచేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100శాతం టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ,మందార,గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు,పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు,కమ్యూనిటీ కేంద్రాలు,వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని,అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆవిధంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ వనమహోత్సవంలో ఈత, తాటి, వేప,చింత,కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్యవంటి మహనీయుల కుటుంబీకులను సన్మానించాలన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్‌సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీకే శ్రీదేవి,ప్రియాంకవర్గీస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిసారీ కేంద్రంపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చారని విమర్శించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన 10వ నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొనడం సానుకూలమైన విషయమే, కానీ ఆ సమావేశ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రంలోని ఎంఎస్ఎంఇల బకాయిలుగా ఉన్న విద్యుత్, ఇన్‌పుట్, ఫైనాన్స్ సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. వికసిత్ రాజ్యం నుంచి వికసిత్ భారత్‌గా ముందడుగు వేసే లక్ష్యంతో జరిగిన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం దేశ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచేలా ఉందన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం వికసిత్ భారత్‌గా మారుతుందని కేంద్ర ప్రభుత్వం నమ్మకం వ్యక్తం చేసింది. ఈ దిశగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించి నీతిఆయోగ్ సమావేశం నిర్వహించింది. అభివృద్ధి, పాలన పరంగా కీలక సలహాలు, సూచనలు చేసింది. ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుందన్నారు. నీతి ఆయోగ్ సమావేశం స్ఫూర్తికి అనుగుణంగా కేంద్ర పథకాలను తెలంగాణలో అమలు చేయాలని బిజెపిస్పష్టంగా డిమాండ్ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో తీసుకునే చర్యలను భారతీయ జనతా పార్టీ నిశితంగా పరిశీలిస్తుందన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి

### జెఎసి నిరాహార దీక్షలో పలువురు ఉద్యమకారుల డిమాండ్



మంగళవారం నిరాహార దీక్షలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ నేతలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 27, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఛైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ దీక్షనుద్దేసించి వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని, అమరవీరుల స్మృతివనంను 100 ఎకరాలలో ఏర్పాటుచేయాలని, రాజకీయరిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శులు బత్తుల సోమయ్య, క్రిష్టఫర్, లావణ్యలు మాట్లాడుతూ ఉద్యమకారుల, అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ నిరాహార దీక్షకు ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, జేఏసీ ఛీఫ్ అడ్వైజర్ బోయపల్లి రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ తుల్జారెడ్డి, అన్వర్ పటేల్, గోకె పద్మ, సుజి, మహిళా అధ్యక్షులు కోలి మాధవి, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, కళాకారులు పెద్ద యాదగిరి బృందంతో పాటు ఉద్యమకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్ల అమలు తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### లేకపోతే ఆమరణ నిరాహారదీక్ష, రాహుల్‌గాంధీ ఇంటిని ముట్టడిస్తాం: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్, అనంతయ్య తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు స్థానిక సంస్థల్లో కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో బిసి సంఘాలకు చెందిన 1000 మంది నాయకులు ఆమరణ నిరాహారదీక్ష చేపడతారని, రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని, ప్రభుత్వాన్ని స్తంభింప జేస్తామని, అవసరమైతే ఢిల్లీలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇంటిని కూడా ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సన్నహాలు చేస్తున్నట్లు తెలుస్తున్నదని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు పెంచే విషయంలో సరైన క్లారిటి ఇవ్వడం లేదని, ఒక్కొక్కసారి ఒకో రకంగా ప్రచారం చేసుకుంటున్నదన్నారు. ఈ సమావేశానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షత వహించగా, నాయకులు అనంతయ్య, పగిళ్ళ సతీష్, రాందేవ్, మణికంఠ, చిక్కుడు బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఎండి విసి సజ్జనార్



**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 27 ప్రభాతవార్త:** టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి టీజీఎస్ ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యులనుంచిసూచనలు, సలహాలను స్వీకరించారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియామకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేద న్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లా డుతున్నా ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, ఖుస్రోషా ఖాన్, సోలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్ఒడీలు, తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడ్డ కార్పొరేటర్‌పై కేసు

**హైదరాబాద్(కుత్బుల్లాపూర్), మే 27, ప్రభాతవార్త:** డబ్బుల వసూల విషయంలో బెదిరింపులకు పాల్పడ్డ సూరారం కార్పొరేటర్‌పై కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారంకు చెందిన అంజన్ గౌడ్ అనే వ్యక్తినుండి డబ్బుల వసూల విషయంలో వివాదం చోటు చేసుకుంది. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తనని చంపటానికి బెదిరించాడని జీడిమెట్ల పోలీసులకు అంజన్ గౌడ్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు లో నిర్లక్ష్యం చేశారనే ఆరోపణతో అంజన్‌గౌడ్ ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇది గుర్తించి పోలీసులు అతనికి నచ్చచెప్పి కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

## ప్రజావాణిని ప్రశంసించిన అమెరికన్లు





ప్రజావాణీని సందర్శించిన అమెరికన్లను సత్కరించిన చిన్నారెడ్డి,దివ్య.

**హైదరాబాద్ (బేగంపేట), మే 27,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ప్రజావాణీతో ప్రజల సమస్యలు సత్వరంగా పరిష్కారమవుతున్నాయని,ప్రజావాణీ పనితీరు ఎంతో బావుందని పలువురు అమెరికన్లు అభిప్రాయం వ్యక్తం చేసారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజావాణీని సందర్శించిన అమెరికన్లు ప్రజావాణీ పనితీరును పరిశీలించారు. అమెరికాకు చెందిన పారిశ్రామిక వేత్తలు రాబర్ట్ హాల్,శ్రీక్స్ సూగోడ్, చరణ్ గుంటీలు సందర్శించారు. ప్రజావాణీలో దరఖాస్తులు స్వీకరించడం, హెల్ప్‌డెస్క్,ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన ప్రవాసీ ప్రజావాణీ డెస్క్‌ను అమెరికన్ల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ ,సీఎం ప్రజావాణీ ఇంచార్జి డా.జి. చిన్నారెడ్డి,స్టేట్‌నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను కలిసారు. ఈ సందర్భంగా అమెరికన్ల బృందాన్ని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారికి సీఎం ప్రజావాణీలో అందిస్తున్న సేవలను గురించి వివరించారు.



## నేను పార్టీ మారడం లేదు

### కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** తాను పార్టీ మారుతున్నాను అంటూ తప్పుడు ప్రచారం చేస్తు న్నారని, అది పూర్తిగా అవాస్తవం అని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నానని, వస్తున్నవన్ని వదంతులన్నీ నమ్మవద్దని అన్నారు. నేను ఏ పార్టీ మారను అధిష్టానం నిర్ణయం ప్రకారం కట్టుబడి ఉంటానని తెలిపారు. అదేవిధంగా తాను అందుకున్న క్రమ శిక్షణ నోటీస్‌పై స్పందించారు. ఏదైతే నోటీస్ వచ్చిందో దానికి జవాబు ఇవ్వడం, ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగిందన్నారు. రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా ఇటీవల ఢిల్లీకి వెళ్లినప్పుడు జాతీయ అధ్యక్షురాలు ఆల్కలాంబను స్వయంగా కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన విషయాలు చాలా బాధాకరం, ఉద్దేశ్య పూర్వకంగా చేసింది కాదన్నారు. తాను చేసినా, తన మహిళా కాంగ్రెస్ నాయకులు ఎవ్వరు చేసిన బాధ్యత తనదే అని పెద్ద మనసు చేసి అందరూ తనను, మహిళ కాంగ్రెస్ నాయకులను క్షమించవల సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను, కాంగ్రెస్ అధిష్టానం ను కోరడం జరిగింది.

**మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు శిక్షణ:** జూన్ 3వ తేది నుంచి ఢిల్లీలోని పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. ప్రతి మంగళవారం రాష్ట్రం నుంచి ఐదుగురు జిల్లా అధ్యక్షులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## మోడీ ప్రభుత్వం పరుగులు తీస్తుంటే

### వరుస ఓటములతో కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త:** దేశం నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో పరుగులు తీస్తుంటే వరుస ఓటములను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలతో విషం చిమ్ముతున్నారని రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ మండిపడ్డారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్.వి.సుభాష్, గంగాపురం వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు తాడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వం 11ఏళ్ల సుపరిపాలన పట్ల అప్రకటిత ఎమర్జెన్సీ అచ్చేదిన్ పీడకలగా మారిపోయిందంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 1975లో మీడియా స్వేచ్ఛను కాలరాసిన వాస్తవిక ఎమర్జెన్సీ కాంగ్రెస్ పాలనలోనే జరిగిందని చురకలు అంటించారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతం అయ్యాయన్నారు. న్యాయభారతీయ జనతా పార్టీకి ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తుందని ఆ తర్వాత దేశాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు.

## డిఎస్‌సి నోటిఫికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలి

### రెవెన్యూ శాఖ మంత్రికి తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీ కోసం డిఎస్‌సి నోటిఫికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణరాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు విద్యాశాఖ అధికారులకు తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం మంగళవారం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే టెట్ నోటిఫికేషన్ జారీచేసి పరీక్షల షెడ్యూల్‌ను కూడా ప్రకటించినందున డిఎస్‌సి నోటిఫికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరీశ్ నాయకులు వీరబాబు, రమణ చారి కోరారు. టీచర్ పోస్టులతోపాటు ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలను కలిపి పూర్తిస్థాయి ఖాళీలు సుమారు 10వేల వరకు ఉంటాయన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీ కోసం వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని దాంతోపాటు మోడల్ స్కూల్ నోటిఫికేషన్ జారీ చేయాలని.. ఇదేఅంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు తెలిపారు. టెట్ పరీక్షల షెడ్యూల్ జిల్లాల వారీగా త్వరగా ఇచ్చి పరీక్ష కేంద్రాలకి సంబంధించి అభ్యర్థులు ఇచ్చిన తొలి, రెండవ ఆప్షన్స్ ప్రకారమే కేటాయింపు చేసేలా చూడాలని వారు విద్యా శాఖ అధికారులను కోరారు.

28-5pg10exBC.qxd:28-5pg10exBC.qxd 01/01/01 8:56 AM Page 1






# టి20 సిరీస్ ఇంగ్లండ్ కైవసం

## 3-0 తేడాతో వెస్టిండీస్ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ మహిళా జట్టు కెప్టెన్ నాట్ స్కైవర్ బ్రంట్ నేతృత్వంలో కొత్త శకాన్ని ప్రారంభించింది, ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌ను టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో 3-0 తేడాతో ఓడించింది. చెల్మ్స్‌ఫోర్డ్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్ మహిళాజట్టు విజయం సాధించింది. దీంతో టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. 145 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఇంగ్లాండ్ హోవ్‌లో జరిగిన సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో వెస్టిండీస్ ఓదార్పుకరమైన విజయాన్ని సాధించే దిశగా సాగింది. అయితే, ఎడమచేతి వాటం స్పిన్నర్ లిన్సే స్మిత్ 17వ ఓవర్‌లో షబికా గజ్నబి మరియు జహ్జారా క్లాక్సన్‌లను వరుస బంతుల్లో అవుట్ చేయడం ద్వారా పతనానికి కారణమయింది, వెస్టిండీస్ 3 వికెట్లకు 109 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 127 పరుగులు చేయ గలిగింది. వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ 54 బంతుల్లో 71 పరుగులు చేయడం మాత్రమే ఆ జట్టు బ్యాట్స్‌మెన్ నుండి వచ్చిన ఏకైక సహకారం. అయితే విజయానికి ఇంకా 32 పరుగులు అవసరమైన 18వ ఓవర్‌లో ఆమె అవుట్ కావడంతో వెస్టిండీస్ ఓటమి చెందాల్సి వచ్చింది. మిగిలిన రియాలియానా గ్రిమ్మండ్ (15), కియానా జోసెఫ్ (0), సైదా జేమ్స్ (7), షబికా గజ్నబి (14), జహ్జారా కాక్సన్ (0), అలియా అల్లీన్ (9), జానిల్లియా గ్లాస్కో (1), అఫీ ఫ్లెచర్ (6), మాండీమంగ్రూ (1) విఫలమయ్యారు. అంతకుముందు, బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ హీథర్ నైట్ అజేయంగా 66 పరుగులు మరియు స్కైవర్ బ్రంట్ 40 బంతుల్లో 37 పరుగులు చేయడంతో స్కోరు బోర్డు వేగంగా కదలింది. మిగిలిన ఇంగ్లాండ్ బ్యాటర్లు డానివ్యాట్‌హాడ్జ్ (0), సోఫియా డంక్లీ (3), అమీజోన్స్ (22), అలిస్‌కాప్సే (4), ఎమిలీ అర్లోట్ (2)పరిమితమయ్యారు. అయితే 5ఓవర్లలో 2వికెట్లకు 21 పరుగులకు తగ్గించబడిన తర్వాత ఐదు వికెట్లకు 144 పరుగులు చేసి వెస్టిండీస్ లక్ష్యాన్ని సునాయాసంగా అధిగమించింది.





# నార్వే చెస్ ఓపెనర్‌లో.. గుకేష్‌పై కార్ల్‌సెన్ విజయం

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ ఓపెనర్‌లో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్‌పై వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్ విజయం సాధించాడు. తన ఎండ్‌గేమ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి, టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న మ్యాచ్‌లో కార్ల్‌సెన్ మూడు కీలకమైన పాయింట్లను సాధించాడు. నార్వేలో మంగళవారం నాలుగు గంటలకు పైగా జరిగిన ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లో, గుకేష్ నార్వేజియన్ ఛాంపియన్‌ను ఒత్తిడిలో ఉంచాడు. కానీ ఒక కీలకమైన తప్పిదం అతని 55 ఎత్తుగడలలో ఓటమికి దారితీసింది. కార్ల్‌సెన్ విజయం అతన్ని అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ మరియు ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాతో సంయుక్తంగా ఆధిక్యంలో ఉంచింది, అతను గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాను ఓడించాడు. ముఖ్యంగా, రెండవ భారతీయ ఆటగాడు ఎరిగైసి అర్జున్ చైనా నంబర్ 1 వీ యిపై ఆర్మగెడాన్ గేమ్‌లో రాణించాడు. ఈ టోర్నమెంట్ ఒక ప్రత్యేకమైన స్కోరింగ్ విధానాన్ని అనుసరిస్తుంది, ఇది క్లాసికల్ విజయానికి మూడు పాయింట్లు ఇస్తుంది. డ్రా అయితే, అదనపు పాయింట్ల కోసం తదుపరి ఆర్మగెడాన్ మ్యాచ్ ఆడతారు. ఈ సంవత్సరం లైనప్‌లో పురుషులు మరియు మహిళల విభాగాలలో అగ్రశ్రేణి ప్రతిభ ఉంది, చెస్‌లో లింగ సమానత్వాన్ని నొక్కి చెబుతుంది.

# ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో స్వైటెక్, అల్కరాస్ శుభారంభం

**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 63, 63తో రెబెకా స్రాంకోవా (స్లొవేకియా)ను ఓడించింది. గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్ 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి





రెబెకా 31 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా 10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రడుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (47), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. కాగా పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్‌లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.




# ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో.. గుల్వీర్‌కు స్వర్ణం

## సెబాస్టియన్‌కు కాంస్య పతకం

**న్యూఢిల్లీ:** 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో గుల్వీర్ సింగ్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని, సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు. రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని గుమిలో మంగళవారం ప్రారంభమైన పురుషుల 10,000 మీటర్ల ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. హరి చంద్ (1975) మరియు జి. లక్ష్మణన్ (2017) తర్వాత తాజాగా గుల్వీర్ సింగ్ నేతృత్వంలో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 10,000 మీటర్ల పరుగులో భారతదేశం సాధించిన మూడవ స్వర్ణం ఇది కావడం విశేషం. జాతీయ రికార్డు హోల్డర్ (27:00.22) స్థిరంగా ప్రారంభించిన గుల్వీర్ రేసులో ఎక్కువ భాగం ఐదుగురు వ్యక్తులపై ఆధిక్యాన్ని కొనసాగాడు. చివరి ల్యాప్‌లో అతను బహ్రెయిన్‌కు చెందిన ఆల్బర్ట్ కిబిచి రాప్‌ను అధిగమించి ముందుకు దూసుకెళ్లాడు. కిబిచి రాప్‌పై 28:38.63 సమయంలో గమ్యాన్ని చేరుకుని ఆధిక్యంతో ముగించాడు. అగ్రస్థానంలో ఉన్న భారతదేశానికి చెందిన సావన్ బర్వాల్ 28:50.53 సమయంతో నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇది గుల్వీర్ సింగ్‌కు రెండవ ఆసియా ఛాంపియన్‌షిప్ పతకం కావడం గమనార్హం. అంతకు ముందు 2023 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో అతనికి 5000 మీటర్లకు సంబంధించిన పోటీలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు.



పురుషుల 20 కిలోమీటర్ల రేస్ వాక్ ఈవెంట్‌లో సెబాస్టియన్ ఈ పతకాన్ని దక్కించుకున్నాడు. చైనా మరియు జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి అథ్లెట్లతో పోటీ పడిన సెబాస్టియన్ వ్యక్తిగత అత్యుత్తమ సమయాన్ని నమోదు చేశాడు. ఈ అనుభవజ్ఞుడైన అథ్లెట్ 1:21:13.60 సమయంలో రేసును పూర్తి చేసి, చైనాకు చెందిన వాంగ్ జావోజావో మరియు జపాన్‌కు చెందిన కెంటో యోషికావా కంటే వెనుకబడి ఉన్నాడు. ఈ ఘనత సెబాస్టియన్ వ్యక్తిగత బెస్ట్ 1:21:23 కి దగ్గరగా ఉంది, ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ జాతీయ క్రీడలలో అతను స్వర్ణం సాధించినప్పుడు అతను ఈ రికార్డును నెలకొల్పాడు. ఇక తోటి భారత అథ్లెట్ అమిత్ 1:22:14.30 సమయంలో రేసును ముగించి గౌరవప్రదమైన ఐదవ స్థానాన్ని పొందాడు.





# సింగపూర్ ఓపెన్‌లో.. భారత్‌కు మిశ్రమ ఫలితాలు

## రెండో రౌండ్‌లో సింధు, ప్రణయ్.. ఓడిన అన్మోల్, మాళవిక ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్ తొలిరౌండ్ పోరులో పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్ విజ యం సాధించారు. టోర్నీలో భాగంగామంగళవారం జరిగిన ఓపెనర్‌లో వెన్ యు జాంగ్‌ను ఓడించి సింగపూర్ ఓపెన్ 2025 లో పివి సింధు రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత తన కెనడా ప్రత్యర్థిని సింగపూర్ ఇండోర్ స్టేడియంలో కేవలం 31 నిమిషాల్లో 21-14, 21-9 తేడాతో ఓడించింది. అలాగే పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ డెన్మార్క్‌కు చెందిన రాస్మస్ గెమ్కేపై 19-21, 21-16, 21-14 తేడాతో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16 లోకి ప్రవేశించాడు. టోక్యో ఒలింపిక్ బంగారు పతక విజేత చెన్ యు ఫీతో జరిగిన తొలి రౌండ్‌లో అన్మోల్ ఖర్బ్ కఠినమైన డ్రాను ఎదుర్కొంది. ఆమె రెండవ గేమ్‌లో తీవ్రంగా పోరాడింది కానీ 11-21, 22-24 తేడాతో ఓడిపోయింది. ఇక మాళవిక బన్సోద్ మొదటి గేమ్‌ను సుపానిడ కటేథాం గ్‌తో తలపడింది, కానీ నిలదొక్కుకోలేకపోయింది, చివరికి 21-14, 18-21, 11-21 తేడాతో ఓడి పోయింది. మరో భారత్ అథ్లెట్ రక్షిత రామ్‌రాజ్‌ను 30 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కోడై నరోకా 14-21, 8-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట తొలి రౌండ్‌లోనే చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి చేతిలో 18-21, 13-21 తేడాతో ఓడిపోయారు. మరో భారత మిక్స్‌డ్ డబుల్స్ జట్టు ఆశిత్ సూర్య-అమృత ప్రముత్తేష్ జోడీ 11-21, 17-21తో జపాన్‌కు చెందిన యుచి షిమోగామి-సయాకా హోబారా చేతిలో ఓడిపోయింది. ప్రియాంషు రాజావత్ మరియు కిరణ్ జార్జ్ కూడా రెండో రౌండ్‌కు చేరుకోలేకపోయారు. కిరణ్ 19-21, 17-21 తేడాతో వెంగ్ హాంగ్ యాంగ్ చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయాడు. ప్రియాంషు జపాన్‌కు చెందిన కొడై నరోకాపై మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు, కానీ నరోకా 14-21, 21-10, 21-14 తేడాతో విజయం సాధించాడు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 27:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించింది. ముఖ్యంగా ఆటో, ఐటీ, ఎఫ్‌ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీల రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ మళ్లీ 24,850 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,038.20 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై కాసేపటికే భారీ నష్టాల్లోకి జారు కుంది. కొద్దిసేపటికి లాభాల్లోకి వచ్చిన సూచీ 82,410.52 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మదుపర్లు ఆనందపడే లోపే మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 81,121 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 624 పాయింట్ల నష్టంతో 81,551.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174.95 పాయింట్ల నష్టంతో 24,826.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 పైసలు క్షీణించి 85.37గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3294 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# 3వేల ఉద్యోగులకు వోల్వో ఉద్వాసన

**ముంబై, మే 27:** స్వీడన్‌కు చెందిన వోల్వో కార్స్ ఖర్చు ఆదా ప్రణాళికలో భాగంగా సుమారు 3వేల ఆఫీస్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. కంపెనీ పెరుగుతున్న ఖర్చులు, ఎలక్ట్రిక్ వాహనాల బలహీనమైన డిమాండ్, వాణిజ్య అనిశ్చితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్‌కు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కంపెనీ మాజీ సిఇఒ హకన్ శామ్యూల్సన్ తిరిగి వోల్వోకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన కొన్ని వారాల్లోనే ఈ మేరకు నిర్ణం తీసుకోవడం విశేషం. కంపెనీ చేసే దాదాపు 18 బిలియన్ స్వీడిష్ క్రౌన్లు అంటే దాదాపు 1.9 బిలియన్ డాలర్లు తగ్గించే ప్రణాళికలను సిఇఒ ఏప్రిల్‌లో ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ప్రస్తుతం లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు కూడా తెలిపింది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 40శాతం వాటా కలిగిన వైట్ కాలర్ ఉద్యోగులకు లేఆఫ్స్ ఇవ్వడం ద్వారా ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ యోచిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థకు యూరప్‌లో 29వేల మంది,



ఆసియాలో 10వేల మంది, అమెరికాలో 3వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా ప్రకటించిన లేఆఫ్స్ రీసెర్చ్ హ్యూమన్ రిసోర్సెస్, కమ్యూనికేషన్ వంటి వివిధ విభాగాల్లో ఉంటాయని శామ్యూల్సన్ తెలిపారు. వోల్వో కార్ కొత్త ఫైనాన్స్ చీఫ్ ఫ్రెడ్రిక్ హాన్సన్ మాట్లాడు తూ, ఈ లేఆఫ్స్ వల్ల వ్యాపారం తాత్కాలికంగా ప్రభావితం చెందినా భవిష్యత్తులో మెరుగ్గా ఉంటుందని చెప్పారు. ఉద్యోగ తొలగింపులు ఎక్కువగా స్వీడన్‌లోని గోథెన్ బర్గ్‌లో ఉంటాయని చెప్పారు.

# ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్ల పతనం..

**ముంబై, మే 27:** విద్యుత్తు బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో వీటి విలువ ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కంపెనీకి వచ్చిన ఆర్డరు రద్దైన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. మార్కెట్ ప్రారంభంలో పెద్ద ఎత్తున నష్టపోయిన ఈషేర్లు ప్రస్తుతం కాస్త కోలు కున్నాయి. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు 6.42 శాతం నష్టంతో రూ.1,259 వద్ద ట్రేడయ్యాయి. కంపెనీకి ఇచ్చిన ఆర్డర్ల ను రద్దుచేసుకుంటున్నట్లు మహారాష్ట్ర రవాణామంత్రి ప్రతాప్ సర్నాయక్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. మే 22 నాటికి కంపెనీ 1000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉండగా, ఒక్కటి కూడా అందించలేదన్నారు. అయితే ఆయన తన పోస్ట్‌లో కంపెనీ పేరు ప్రస్తావించ లేదు. అధికారుల సూచన మేరకు 5,150 ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతంలో ఇచ్చిన టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొ న్నారు.


### నష్టాల్లో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు

ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో 3.4శాతం వాటాను ప్రమోటర్ రాకేశ్ గంగ్వాల్, అతని కుటుంబ ట్రస్ట్ రూ.6,831 కోట్లకు విక్రయించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాని షేర్లు క్షీణిస్తున్నాయి. 2 శాతం నష్టంతో రూ.5,310 వద్ద ట్రేడయ్యాయి. అయితే, వాటా విక్రయాలకు సంబంధించి సంస్థ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. బోరానా వేవ్స్ ఎంట్రీ గుజరాత్‌లోని ప్రముఖ టెక్స్‌టైల్ తయారీ సంస్థ బోరానా వీవ్స్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. 12.5 శాతం ప్రీమియంతో మార్కెట్లోకి అరంగేట్రం చేశాయి. ఇష్యూ ధర రూ.216తో పోలిస్తే ఎన్ఎస్ఈలో రూ.243 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. లిస్టింగ్ తర్వాత షేర్లు రాణిస్తున్నాయి.




# జియో ఫైనాన్షియల్ మ్యూచువల్ ఫండ్‌కు సెబి గ్రీన్‌సిగ్నల్

**ముంబై, మే 27:** దేశంలో మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలు నిర్వహించేందుకు తమ అనుబంధ సంస్థకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి లభించిందని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మంగళవారం వెల్లడించింది. జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ పేరిట సేవలందించేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు సర్టిఫికేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్‌ను జారీ చేస్తున్నట్లు జియో బ్లాక్ రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ కంపెనీకి మే 26 సెబి లేఖ రాసినట్లు జేఎస్ఎఫ్ఎల్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ఫైనాన్షియల్, అమెరికాకు చెందిన బ్లాక్‌రాక్ కలిసి జియో బ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. తలో 50 శాతం వాటాతో ఈ జేవీని ఏర్పాటు చేశాయి. ఇరు సంస్థలు కలిసి మ్యూచువల్ ఫండ్ కంపెనీలో రూ.117 కోట్లు పెట్టుబడిగా పెడుతున్నట్లు జియో ఫైనాన్స్ ఈఏడాది జనవరిలో వెల్లడించింది. 2023 అక్టోబర్‌లోనే మ్యూచువల్ ఫండ్స్ బిజినెస్ నిర్వహణకు అనుమతికోరుతూ జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కంపెనీ దరఖాస్తు చేశాయి. తాజాగా అనుమతులు లభించడంతో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి మార్గం సుగమయింది.




# వాణిజ్యం


# స్విగ్గీ ఇకపై ఓన్లీ ఇన్‌స్టామార్ట్

**న్యూఢిల్లీ, మే 27:** స్విగ్గీ ఇన్‌స్టా మార్ట్ పేరు మారింది. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీకి చెందిన ఈ క్విక్ కామర్స్ సంస్థ తనకంటూ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు పొందే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తన మాతృ సంస్థ స్విగ్గీ పేరును తొలగించింది. మరో ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇప్పటికే ఎటర్నల్‌గా పేరు మార్చుకున్న సంగతి తెలిసిందే. బ్లింకిట్ పేరిట క్విక్ కామర్స్‌ను, జొమాటో పేరుతో ఫుడ్ డెలివరీ సేవలను అందిస్తోంది. ఈ నేపథ్యంలో స్విగ్గీ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. తమ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని ఇన్‌స్టా మార్ట్ ఎప్పటికైనా అధిగమి స్తుందని స్విగ్గీ గ్రూప్ సీఈఓ శ్రీహర్ష మజేటి పలు సందర్భా ల్లో పేర్కొన్నారు. ఈ క్రమం లోనే ఇన్‌స్టామార్ట్‌కంటూ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు తీసుకురావాలని ఆ కంపెనీ భావిస్తోంది. తొలుత తమ యాప్‌లోనే ఇన్‌స్టామార్ట్ బటన్‌ను ప్రత్యేకంగా అందించిన స్విగ్గీ.. తర్వాత ఇన్‌స్టామార్ట్ కోసం ప్రత్యేకంగా స్టాండలోన్ యాప్‌ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తాజా మార్పులో భాగంగా ఇన్‌స్టామార్ట్ కొత్త లోగోను ఆవిష్కరించింది. పేరులో స్విగ్గీని తొలగించినప్పటికీ.. స్విగ్గీ ఎస్‌పిన్ ఐకాన్‌ను మాత్రం కొనసాగించింది. విజువల్‌గానే ఈ మార్పు అని, తర్వాత స్విగ్గీ నమ్మకం అలానే కొనసాగుతుందని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. యాప్‌లో లోగోను మార్చిన ఆ కంపెనీ.. ప్యాకింగ్, డెలివరీ బ్యాగ్, కమ్యూనికేషన్, క్యాంపెయిన్ వంటి విషయాల్లో త్వరలో ఈ మార్పు కనిపిస్తుందని చెప్పింది.




# ఫ్లిప్‌కార్ట్‌లో 5వేల కొలువులు

**వాషింగ్టన్, మే 27:** వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టనుంది. ఈ ఏడాది 5,000 మందిని నియమించుకొనేందుకు సిద్ధమవుతోంది. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. మినిట్స్ పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. దీని ద్వారా వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పేమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియా మకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఈ చర్య కంపెనీ అభివృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ సంస్థ భారత మార్కెట్లో తన స్థానాన్ని బలోపేతం చేసుకొనేందుకు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ఫ్యాషన్ రంగంలోనూ తన సత్తా చాటుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ దూకుడుగా పెట్టుబడుల్ని పెడుతోంది. ఈ ఏడాదిలో ఎఐపై పెట్టుబడులు ఆరు రెట్లు పెరిగాయి. మరోవైపు పబ్లిక్ ఇష్యూ కోసం సిద్ధమవుతున్న ఫ్లిప్‌కార్ట్ తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించాలని భావిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps